సినిమారంజని
చందా వివరములు
విడి ప్రతి వెల – రెండు రూపాయలు
ఏజంటు – పోస్టు
3 నెలలు — రూ.26-00–రూ. 29–25
6 నెలలు — రూ.52-00–రూ. 58–50
సంవత్సరం – రూ.104-00 – రూ. 117-00

ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231
ఉదయం
+

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

హైదరాబాదు మంగళవారం 3-11-87 సంపుటం : 74 సంచిక : 212 పుటలు : 8 వెల : 90 పైసలు

ముఖ్యమంత్రిపైన అంతర్జాతీయ విమానాశ్రయం కేటాయింపు ఉత్తర్వులు రద్దు

ఎన్టీఆర్ కుధర్మాసనం అభినందన

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 2:

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుకు వ్యతిరేకంగా శ్రీ ప్రోణం రాజు సత్యనారాయణ పెట్టుకున్న నాలుగు రిట్ పిటిషన్లలో రెండింటని హైకోర్టు పూర్తి ధర్మాసనం కొట్టివేసింది. మరో రెండింటని రోసిపుచ్చింది.

ఈ సందర్భంగా హైకోర్టు ముఖ్యమంత్రిపై తీవ్ర అభియోగపూర్వకమైన వ్యాఖ్యలు చేసింది. శ్రీ ప్రోణం రాజు పెట్టుకున్న రిట్ పిటిషన్లలో కోవాలెంట్ రిట్ పిటిషన్లు, రాష్ట్రం రాష్ట్ర పరిధిలోని విషయంపై కేంద్రాన్ని అదేశించాలని పెట్టుకున్న పిటిషన్లు, ప్రధాన న్యాయమూర్తి శ్రీ దాస్కరన్, న్యాయమూర్తులు శ్రీ వై. వి. ఆంజనేయులు శ్రీ ఉయ్యూరి రాజేంతో కూడిన పూర్తి ధర్మాసనం అనుమతి నిరాకరించింది.

1983 నుంచి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు చేసిన అనేక అక్రమాలైన, అవినీతి దుర్వినియోగమైన విధాన చేసేందుకు విచారణల కమిషనర్ చట్టం కింద ఉన్న న్యాయాధికారం పరిధిలో హైకోర్టు న్యాయకమీషన్‌ను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని అదేశించాలని కోరుతూ పెట్టుకున్న పెండింగ్ రిట్‌ను పెరా, ఇన్‌కంటాక్స్, ఆస్తిపన్ను, అవినీతి చట్టాలను ఉల్లంఘించినందుకు ముఖ్యమంత్రిపై ప్రాసిక్యూషన్‌లో సహా ఇతర చర్యలు తీసుకోవాలని పెట్టుకున్న పిటిషన్ హైకోర్టు విచారణకు స్వీకరించింది.

అనుమతించిన రెండు పిటిషన్లపై డిసెంబర్ 15వ తేదీన విచారణ ప్రారంభమవుతుంది. రెండు రిట్ పిటిషన్లకు రిట్ పిటిషన్లను పరిష్కరించే రోపున ముఖ్యమంత్రిని ప్రాసిక్యూట్ చేసే చర్యలు ప్రారంభించాలని, సంబంధించిన అనుమతించిన రాష్ట్రపతి కేంద్రాన్ని అదేశించాలని కోరుతున్న పిటిషన్‌కు అనుమతి నిరాకరించినప్పుడు రెండు పిటిషన్లలో పేర్కొన్న అంశాలను రాజ్యాంగ పరంగా పరిశీలించి పాత విధించేందుకు అనుమతి నిరాకరిస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడం అభిప్రాయపడింది.

కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసిన ముఖ్యమంత్రిపై చేసిన పేర్కు అరోపణలు నిర్వచించవలసిన అవసరం ఉన్నందున వాటిని ప్రింట్ కోర్టుకు అప్పీలు చేసుకునేందుకు అనుమతించాలని శ్రీ రామచంద్రరావు పెట్టుకున్న దరఖాస్తులు విచారణకు హైకోర్టు రెండు వారాల గడువు నిర్ణయించింది.

కోవారెంటో రిట్ పిటిషన్‌కు, కొన్న కోవారెంటో రిట్ పిటిషన్‌కు అనుమతి నిరాకరిస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడం అభిప్రాయపడింది.

కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసిన ముఖ్యమంత్రిపై చేసిన పేర్కు అరోపణలు ఎలాంటివైనా అయినను తొలగించే హక్కు గవర్నర్‌కు మాత్రమే ఉన్నందు వల్ల కోవారెంటో దారి చేసే అధికారం కోర్టుకు లేదని న్యాయమూర్తులు పేర్కొన్నారు.

శ్రీనీలంసంజీవరెడ్డిరాజీనామాకు దారి తీసిన సుప్రీంకోర్టు తీర్పులో చేసిన వ్యాఖ్యలు విశ్వాసాన్ని కోల్పోయినప్పుడు రాజీనామా చేయడమనేది ప్రజాస్వామ్య సదాచారమనే విషయం అంగీకరించిన అయన నైతికంగా పతనమైనాడని హైకోర్టు అభిప్రాయ పడింది.

ముఖ్యమంత్రి పై వచ్చిన అరోపణలు ఎలాంటివైనా అయినను తొలగించే హక్కు గవర్నర్‌కు మాత్రమే ఉన్నందు వల్ల కోవారెంటో దారి చేసే అధికారం కోర్టుకు లేదని న్యాయమూర్తులు పేర్కొన్నారు.

పన్నులు ఎగవేత దారుగా తనను తాను ప్రకటించుకున్న ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో పన్నులు చట్టాలను అమలుజరపే బైధ్యంనైతికంగా ఉంటుందా లేక పన్నులు ఎగవేసినవారి మీద దర్యాప్తు జరుపుతారా అని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టు వారిని అడుగుతున్నారు.

అయితే అయన ఈ ప్రశ్న మమ్మల్నిగాక ముఖ్యమంత్రినే అడుగుతున్నట్లుగా మేం భావిస్తున్నాం. ముఖ్యమంత్రి జనవరిలోని మె డా రి టి సభ్యుల విశ్వాసాన్ని కోల్పోయినప్పుడు రాజీనామా చేయడమనేది ప్రజాస్వామ్య సదాచారమనే విషయం అంగీకరించిన అయన నైతికంగా పతనమైనాడని అయన తనకు తనకు చయడం గూడా ప్రజాస్వామ్య సదాచారానికి అనుగుణంగానే ఉంటుంది. అయితే ఈ నిర్ణయం అయనలో నుంచే రావాలిగాని బయటవారి ఒత్తిడి వల్ల కాదు.

ప్రజాప్రతినిధులు అక్రమ పాలనకు పూనుకోకుండా చూడవలసిన బాధ్యత ముఖ్యమంత్రికి అయన ఓటర్లకు సంజాయిషీ ఇచ్చుకోవలసి ఉంది. నైతిక ప్రమాణాలు అన్నవి వ్యక్తిని బట్టి మారుతూ ఉండవచ్చు. ఒకరి అత్మను కోలిపివేసేటంతటి విషయం మరొకరి మనస్సునుకదిలించలేకపోవచ్చు.

తనపై వచ్చిన ప్రస్తుత అరోపణల దృష్ట్యా తాను ఎలాంటి మార్గాన్ని అనుసరించుకోవాలో నిర్ణయించుకోవలసింది ముఖ్యమంత్రే. ఈ విషయంలో కోర్టు వాడు అయనకు సంహాగాని నిర్దిష్టమైన మార్గాన్నిగాని సూచించవలసిన అవసరం లేదు.

ఈ కింది తీవ్ర అరోపణలు తమ దృష్టికి తీసుకొని రాజీనట్లు పిటిషన్‌కు అనుమతి నిరాకరిస్తూ ప్రకటించిన 18 పేజీల తీర్పు పారంలో న్యాయమూర్తులు పేర్కొన్నారు.

(ఎ) ప్రభుత్వ అదుపుకింద పని చేస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం పట్టణంలోని నందనవనం పాలించుకుండా రీజర్వ్‌బ్యాంక్ మంజూరు చేయకుండా విదేశాల్లోని దేవాలయాలకు 60 లక్షల రూపాయలను మంజూరుచేసి డిమాండ్ డ్రాఫ్టుల ద్వారా పంపడానికి కారణమై ముఖ్యమంత్రి విదేశీమారకం రెగ్యులేషన్ చట్టాన్ని ఉల్లంఘించారు.

(బి) గడ్డిఅన్నారంలో 22ఎ కరాల భూమిని కొనుగోలు చేయడంలో అవినీతి ఉంది, మార్కెట్ రేటు 3నుంచి 4లక్షల రూపాయలు ఉండగా హుడా కోసం ఈ భూమిని 15 లక్షలకు ఎకరా చొప్పున కొన్నారు.

(సి) తన బంధువు సత్యం పేరిట హైదరాబాద్ నగరంలో 35కోట్ల రూపాయల విలువగల లక్ష 75వేల చదరపు గజాల భూమికి పట్టణ భూగరిష్ట పరిమితి చట్టంకింద మినహాయింపులు లభించేలా ముఖ్యమంత్రి చూశారు.

ప్రభుత్వం నుంచి అయన పొందిన 1800చదరపుగజాల భూమికి 1976లో విస్తరించినట్లుగా చదరపు గజానికి 40రూపాయల ధరను అయన చెల్లించలేదు. అయితే తాను ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ చదరపు గజానికి 20రూపాయలకు తగ్గించేందుకు మేనేజ్ చేసుకున్నారు.

(డి) అయన ఎత్తుగడల కారణంగా అయనకు, అయనకుటుంబ సభ్యులకు చెందిన సినిమా థియేటర్లకు పెద్దమొత్తంలో వినోదంపన్ను చెల్లింపు నుంచి మినహాయింపు సౌకర్యంకల్పించారు.

(ఇ) తన బంధువుల ప్రయోజనాల కోసం రామకృష్ణ స్టూడియో స్థల వినియోగ విషయంలో పట్టణ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను పలుపాట్లు అయన సవరింపజేశారు.

(ఎఫ్) నిర్మల్‌లో భూసేకరణ పరిహారం చెల్లింపునకు సంబంధించి ముఖ్యమంత్రి అల్లుడు తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శియైన శ్రీచంద్రబాబు నాయుడుకు మూడున్నరలక్షల లంచం ఇచ్చినట్లుగా తెలుగుదేశం ఎం.ఎల్.ఎ డాక్టర్ వేణుగోపాలాచారి సర్పంచ్‌కు రాసిన లేఖవల్ల స్పష్టమైంది, సర్పంచ్ ఈ లంచాన్ని ఎం.ఎల్.ఎకు చెల్లించగా అయన దానిని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శికి అందజేశారు.

(జి) పర్యటనను విజయవంతం ఉల్లంఘించి కార్డిలస్ హెలికాప్టర్ తయారీ పరిశ్రమ లెటర్‌అఫ్ ఇంటెంట్‌ను కోయంబత్తూర్‌కు చెందిన సంస్థకు అయన ఇచ్చారు.

(ఎచ్) జపాన్‌కు చెందిన కొటారీ సంస్థ అయనకు 40 కోట్ల రూపాయల లంచం ఇవ్వజూపింది.

అయితే ఈ అరోపణలో పాటు పిటిషన్‌లో పేర్కొన్న ఇతర అరోపణలోకి తాము వెళ్ళవలసిరాలేదని వారు తెలిపారు.

అరోపణల్లో మెరిట్స్ ఎలా ఉన్నా ఇప్పటికిగాని ఎప్పటికిగాని నిర్ణయించి ముఖ్యమంత్రిని తొలగించే అధికారం రాజ్యాంగంలోని 164ఆర్టికిల్ కింద పూర్తిగా గవర్నర్‌కే ఉందని, అందువల్ల రిట్ పిటిషన్‌ను అనుమతిస్తున్నట్లు పేర్కొన్నారు.

శీనయ్యనుశిక్షించేఅధికారంకోర్టుకులేదు:సచార్‌వాదం

(స్టేగర్ కరస్పాండెంట్)

హైదరాబాద్, నవంబర్ 2:

రాష్ట్ర రెవెన్యూమంత్రి శ్రీ శ్రీనివాసులురెడ్డిపై దాఖలైన రిట్ పిటిషన్లపై నేడు న్యాయమూర్తులు శ్రీ రెడ్డి తరపు న్యాయవాది శ్రీ రాజేంద్ర సచార్‌కు, మధ్య ఆసక్తికరమైన సంభాషణ సాగింది.

తన క్లయింట్ అడ్వకేట్ జనరల్‌ను సంప్రదించిన తరువాతనే అసెంబ్లీలో వ్యాఖ్యలు చేశారని శ్రీసచార్ తన వాదనలో పేర్కొన్నారు.

అయితే "ఐలాటి వ్యాఖ్యలు మూడరి పరిధిపై మాత్రం ఎలాచేస్తాడు" అని ప్రధాన న్యాయమూర్తి శ్రీ దాస్కరన్ ప్రశ్నించారు. "అసెంబ్లీ హక్కులను కోర్టు అపహరించింది వ్యాఖ్యలించిన వ్యక్తికి కోర్టుపై ఏం గౌరవం వుంటుంది" అని అయన వ్యాఖ్యానించారు. తన క్లయింట్‌కు కోర్టుపట్ల గౌరవం వుందని శ్రీ సచార్ అన్నారు. ఇదేవాదుంటే "బ్రూటస్ కూడా గౌరవనీయుడుఅని ఒప్పుకోవాలి."

అన్నట్లుందని ప్రధాన న్యాయమూర్తి శ్రీ దాస్కరన్, న్యాయమూర్తి శ్రీ అంజనేయులు కలిసి అన్నారు.

ఈ పరిస్థితి తీవ్రతను వ్యక్తంచిన తర్వాత ఐలాటి వ్యాఖ్యలుచేసిన వ్యక్తి క్షమాపణ చెప్పవలసి వుంటుందనే దానిపై కలుగులోందని శ్రీ దాస్కరన్ వ్యాఖ్యానించారు. రెవెన్యూ మంత్రి వ్యాఖ్యలు రాజ్యాంగం ఏర్పరిచిన పరిధులను పుల్లంపుంచాయాలే దా అన్నది పరిశీలనాంశమని, సందర్భశీతిత్రత అలోచనీయమని న్యాయమూర్తులు అన్నారు.

అయితే అ వ్యాఖ్యలు చేసిన సందర్భాన్ని, పన్నిచేశాన్ని కూడా పరిగణించాలని శ్రీ సచార్ అంటూ అసెంబ్లీ తీర్మానాన్ని చదివారు దానిలో "ఎంక్వయిరీ" ప్రస్తావన రాగానే దాన్ని వెనుకకు ఉద్దేశ్యం ఏమిటని అని శ్రీ దాస్కరన్ ప్రశ్నించారు. రాకేశవన్‌పై చేసిన వ్యాఖ్యలకు సంబంధించి అది వార్తా పత్రికలు ప్రచురించిన వార్తను తాము విశ్వసిస్తున్నామని వాటి న్యాయబద్ధత గురించి ఖండించగలిగితే ఖండించవచ్చునని న్యాయమూర్తులు అన్నారు.

దానిపై శ్రీ సచార్ వార్తా పత్రికలపై ఆధారపడరాదని మూడు పత్రికలు యీ వార్తలను ప్రచురించ లేదని శ్రీ సచార్ అన్నారు. అందుకు సమాధానంగా యిటువంటి "ప్రచురణార్థంకాని చెత్త"ను ప్రచురించడం యిష్టంలేకనే ప్రచురించి వుండకపోవచ్చునని న్యాయమూర్తులు అన్నారు.

అధికారంలోవున్న పక్షానికి వత్తాసు యిస్తున్న ఒక పత్రిక ప్రచురించిన వార్తను తాము ఆధారంగా తీసుకున్నామని వాదు అన్నారు.

రాకేశవన్‌పై శ్రీ శ్రీనివాసులురెడ్డి చేసిన వ్యాఖ్యలను అదేవార్తా పత్రికలు ప్రచురించాయనీ అందులో ప్రచురితమైన విషయాలు వాస్తవమని తాము విశ్వసిస్తున్నామని న్యాయమూర్తి శ్రీవై. వి. ఆంజనేయులు అన్నారు.

ఈ వ్యాఖ్యానం మూడు వార్తా పత్రికలు ప్రచురించలేదని శ్రీ సచార్ అనగా న్యాయమూర్తి ఆ పత్రికలు ఈ వ్యాఖ్యానంముద్రించదగని పరమ చెత్తగా పరిగణించి వుంటాయనీ, వాటిని తాము అభినందిస్తున్నాయనీ అన్నారు.

అధికారంలో వున్న పార్టీని సమర్థించే ఒక పత్రిక మైతం శ్రీ శ్రీనివాసులు రెడ్డి వ్యాఖ్యలను ప్రచురించిందని, అయన రాకేశవన్‌పై అనుచిత వ్యాఖ్యలను చేశారని నమ్మవలసి వస్తున్నదనీ న్యా॥శ్రీఆంజనేయులు అన్నారు.

మండల్ బిల్లుకు ఆమోదం తెలియచేయటంలో జాప్యం చేసినందుద తాను గవర్నర్‌ను అసెంబ్లీలో విమర్శించినట్లు శ్రీశ్రీనివాసులురెడ్డి అ తరువాత తమకు కలిసిన లేఖలలో అన్న విషయాన్ని పిటిషనర్ శ్రీ పుడుపాత్తుల రెడ్డి తరపు న్యాయవాది శ్రీ పి. బాలకృష్ణమూర్తి కోర్టు వారి దృష్టికి తెచ్చారు.

శ్రీసచార్ తమవాదం కొనసాగిస్తూ తమక్లయింటు గవర్నర్ క్రింద పని చేస్తున్న వ్యక్తి అనీ. అయనపై చర్య తీసుకోవటానికి తగినన్ని అధికారాలు గవర్నర్‌కు వున్నాయనీ, గవర్నర్ మిన్నకుండగా ఈ వ్యవహారాన్ని కోర్టుకు తీసుకొనివచ్చి న్యాయమూర్తుల పరిధికి గురి చేయటం ఏ మి న్యాయమనీ ప్రశ్నించారు.

ఇది రాజకీయాలను కోర్టుకు శుద్ధవడం తప్ప మరేమీ కాదని శ్రీ సచార్ అన్నారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించే బాధ్యత గల గవర్నర్ ఈ విషయాన్ని లీడ్ ఎన్నికల కమిషన్‌కు నివేదించవచ్చని, అలా అపని చేయనప్పుడు మనమెవరమని అయన అన్నారు.

మంత్రిని తొలగించే అధికారం గవర్నర్‌కు వుంటుంది, అది కోర్టు చేయవలసిన పని కాదనీ కేరళ హైకోర్టు గతంలో యిచ్చిన తీర్పును శ్రీ సచార్ కోర్టు వారి దృష్టికి తెచ్చారు. ఒక మంత్రి తాను చేసిన ప్రమాణ స్వీకారాన్ని ఉల్లంఘించారా లేదా అన్న విషయాన్ని నిర్ణయించవలసింది గవర్నర్ లేక ముఖ్యమంత్రి అనీ, మంత్రిని తొలగించే అధికారం కోర్టుకు లేదనీ కేరళ హైకోర్టు యిచ్చిన తాజాతీర్పును కూడా అయన ప్రస్తావించారు.

శ్రీ శ్రీనివాసులు రెడ్డిని గవర్నర్ పిలిపించారా, ముఖ్యమంత్రి యిచ్చిన సలహా ఏమిటి మున్నగు విషయాలను గవర్నర్‌ను ముఖ్యమంత్రిని పిలిపించి వ్యవహారం యావత్తునూ సమగ్రంగా దర్యాప్తు చేసి ఆ తదనంతరనే రిట్‌ను దాఖలు చేసుకోవాలా అక్కరలేదా అన్న విషయాన్ని నిర్ణయించాలని శ్రీ సచార్ కోర్టు వారిని కోరారు. తనక్లయింటు దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్‌లో, తన పేరిట వెలువడిన వ్యాఖ్యలు అనుచితమైనవేనని, అయితే అవి అలా అనలేదనీ స్పష్టం చేసిన విషయాన్ని సచార్ కోర్టు దృష్టికి తెచ్చారు.

ఒకవేళ తనక్లయింటు అమాటలన్నా, పిటిషనర్‌కు వచ్చిన నష్టంఏమి లేదని, అందువల్ల పిటిషనర్ కోరిన కోవారంటోను జారీ చేయవలసిన అగత్యం లేదని శ్రీ సచార్ అన్నారు.

శాసనసభలో జరిగిన కార్యవిధానాన్ని కోర్టుల్లో ప్రశ్నించేందుకు వీలులేకుండా రాజ్యాంగంలోని 194(2) అధికరణ రక్షణ కల్పిస్తున్నదనీ అయితే తన క్లయింటు 211వ అధికరణను ఉల్లంఘించే మాటలు ఏ వీ అనలేదున రాజ్యాంగం కల్పించిన రక్షణను అక్రమించవలసిన పనిలేదనీ శ్రీ సచార్ అన్నారు.

మంగళవారంనాడు వాదోపవాదాలు కొనసాగుతాయి. ఈ కేసులో కోర్టు వారికి రోస్టర్ నేందుకు వచ్చిన అటార్నీ జనరల్ శ్రీ కె. పరాశరన్ రేపు తమ అభిప్రాయాలను కోర్టుకు తెలియ చేయగలరు.

మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవం మిలాద్-ఉన్‌నబి సందర్భంగా ఈనెల 5నకేంద్రప్రభుత్వోద్యోగులకు సెలవుదినంగా ప్రకటించాలని అఖిల భారతముస్లిమ్ అర్యసమాజ్ అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ సుల్తాన్‌సలావుద్దీన్ ఓవైసీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీకి తంతి ద్వారావత్తిడి చేశారు.

చచ్చినా రాజీనామా చేయను, చేయను.....

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 2:

"నేను ఎందుకు మంత్రి పదవి నుండి పోవాలి! నేను చచ్చినా రాజీనామా చేయను" అని రెవెన్యూమంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి స్పష్టం చేశాడు.

సచివాలయంలో సోమవారం పత్రికా విలేఖరులు రెవెన్యూ మంత్రిని కలుసుకొన్నప్పుడు ఒక విలేఖరి కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ జె.సి. దివాకరరెడ్డి మిమ్మల్ని మంత్రి పదవికి రాజీనామా చేయమని డిమాండ్ చేశారని అనగా, "పాపిరెడ్డిగాడు నన్ను మంత్రి వర్గం నుండి గెంటి చేయమని అడుగుతున్నాడు, దివాకరరెడ్డి గాడు నన్ను రాజీనామా చేయమంటున్నాడు. ఎందుకు నేను పోవాలి? నేను చచ్చినా రాజీనామా చెయ్యను. నాకు అంత రాదు; కోరం అనలేరాదు; ఇతరులు చెప్పగొట్టినా చెప్పిపోను. పంపిస్తే పోతాను. కాని నాకుగా నేను రాజీనామా చెయ్యను" అని శ్రీ శ్రీనివాసులురెడ్డి స్పష్టంగా ప్రకటించాడు.

మరి మీ "దాస్" రాజీనామా చెయ్యమనిన అడిగినా చెయ్యరా? అని మరో విలేఖరి అడగ్గా "లోయగా పోయినన్ను ఇచ్చింది పెట్టకండి" అని శ్రీరెడ్డి విడువువ్వుతో సమాధానమిచ్చాడు.

అక్టోబర్ 18న జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశం తర్వాత ముఖ్యమంత్రి శ్రీఎన్.టి.రామారావు, రెవెన్యూమంత్రి శ్రీ శ్రీనివాసులురెడ్డి ఈ రోజు కరువు సహాయ కార్యక్రమాల సమీక్ష సమావేశ సందర్భంగా ముఖాముఖి కలుసుకున్నారు.

ఈ సమావేశంలో ప్రైవేటుగా ఏమీ ముఖ్యమంత్రిలో మాట్లాడలేదనీ, సంబంధిత మంత్రి గనుక సమావేశంలో అయన ప్రశ్నకు సమాధానమిచ్చానని శ్రీ రెడ్డి మరో ప్రశ్నకు జవాబుగా అన్నాడు.

ముఖ్యమంత్రిలో ప్రైవేటుగా ఎప్పుడు మాట్లాడలేదని ప్రశ్నించగా, అయన ఎప్పుడు రమ్మంటే అప్పుడే వెడతానని" అని రెవెన్యూమంత్రి జవాబిచ్చారు.

శ్రీ వెంకటాద పాపిరెడ్డి తన కన్న గురువుల్యులనీ, అయన నన్ను గానీ, అయన కుటుంబ సభ్యులకుగానీ తాను ఏనాడు చెడ్డ చేయలేదు; ద్రోహంతలపెట్టలేదనీ, అటువంటి వ్యక్తి తనను మంత్రివర్గం నుండి గెంటి వెయ్యమని ముఖ్యమంత్రిని కోరటం తనపై ఎందుకు కక్ష కట్టారో తెలియదని శ్రీరెడ్డి అన్నాడు.

కరువు కార్యక్రమాల సమీక్ష సమావేశ సందర్భంగా సోమవారం సెక్రటేరియట్‌లో అన్నదమ్ములు ముచ్చట్లాడుకుంటున్నప్పటి (వి) చిత్రం.

అదంతామాలాయర్‌గారే చూసుకుంటారు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 2:

తమపై అరోపణలు గురించి విచారణకు హైకోర్టు రిట్ పిటిషన్‌ల స్వీకరించిన విషయం గురించి, తమ తరపు న్యాయవాది శ్రీ ఫాల్కీ వాలా అన్ని విషయాలు చూచుకుంటారని, ముఖ్యమంత్రి శ్రీఎన్.టి. రామారావు చెప్పారు.

తమకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లు విచారణకు హైకోర్టు స్వీకరించడంపై గురించి వ్యాఖ్యానించవలసిందని సచివాలయంలో విలేఖరుల గోష్ఠిలో ముఖ్యమంత్రిని ప్రశ్నించగా, "తీర్పు వివరాలు నాకు తెలియదు. ఫాల్కీ వాలా వున్నారు కదా, అయన చూస్తారు, మాకు ఏమి తెలియదు" అని జవాబిచ్చారు.

"ఈ విషయం యావత్తు శ్రీ ఫాల్కీవాలాకు అప్పగించాను. వారే అన్నీ చూసుకుంటారు. ఆ పద్ధతులను నేను నిర్ణయించలేను" అని శ్రీ రామారావు పేర్కొన్నారు.

రాజీనామా ఎవరడిగారు బ్రదర్?

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 2:

రెవిన్యూ మంత్రి శ్రీఎన్. శ్రీనివాసులు రెడ్డిని మంత్రి పదవికి రాజీనామా చేయవలసిందిగా తాను కోరలేదని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు సోమవారం ఉదయం సచివాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు.

శ్రీ శ్రీనివాసులు రెడ్డిని మంత్రి పదవికి రాజీనామా చేయవలసిందిగా మీరు కోరినట్లు వార్తలు వస్తున్నాయని, ఒక విలేఖరి ప్రశ్నించగా "లేదని" ముఖ్యమంత్రి చెప్పారు.

శీనయ్యఅన్నకు తె.దే. తలుపులు తిరిగి తెరిచార్లు

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 2:

పార్టీ నుండి బహిష్కరింపబడిన రెవెన్యూమంత్రి సోదరుడు శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డిని, మరో లయిదుగురికి తిరిగి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఇవ్వాలని పార్టీ రాష్ట్ర ఎన్నికలసంఘం నిర్ణయించింది.

అదే విధంగా గుంటూరు జిల్లాకు చెందిన శ్రీ దుగ్గిరెడ్డి రామయ్యను పార్టీలో కొత్తగాచేర్చుకున్నట్లు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్.టి. రామారావు వెల్లడించాడు.

కృష్ణాజిల్లాకు చెందిన శ్రీ గొట్రెపాటి గోవిందర్, శ్రీ జాతీనేనిపూర్ణచంద్రరావు ప్రకాశం జిల్లాకు చెందిన శ్రీ. బలగాని శ్రీనివాసరావు; నెల్లూరు చెందిన శ్రీ ఎన్. చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీ గొట్టపాటి బుచ్చారాయుడు, అనంతపురం జిల్లాకు చెందిన శ్రీ వి. రామలింగారెడ్డిలకు తిరిగి పార్టీ సభ్యత్వము ఇచ్చినట్లు అయన చెప్పాడు.

తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం పార్టీ అధ్యక్షుడు శ్రీ రామారావు అధ్యక్షతన సమావేశమైంది. ఆ సమావేశం చేసిన తీర్మానాలను శ్రీ రామారావు పత్రికలకు విడుదల చేశారు.

మహబూబ్‌నగర్ జిల్లా షాద్‌నగర్ మండల మాజీ తెలుగువిద్యార్థి శ్రీ మహమ్మద్ బురాన్, మెదక్ జిల్లా రామచంద్రాపురం మండల మాజీ పట్టణ ఉపాధ్యక్షుడు శ్రీ జి.వి. రమణ, అదే మండల ఎన్నికల కమిటీ కన్వీనర్ శ్రీ జె. రాజుయిను పార్టీ నుండి బహిష్కరించినట్లు శ్రీ రామారావు తెలిపాడు.

శ్రీయుతులు వాలంశ్మీ మనోహర్ రావు (అదిలాబాదుజిల్లా), కొండా శంకరయ్య పేదుంసెట్టిరావు (కరీంనగర్ జిల్లా) గారలను పార్టీలో చేర్చుకునే విషయాన్ని ఎన్నికల సంఘం పార్టీ అధ్యక్షునికి నిర్ణయాధికారం ఇచ్చింది.

నెల్లూరు జిల్లాకు చెందిన శ్రీ గంగాధరంను పార్టీలో చేర్చుకోవడం లేదని ఒక ప్రశ్నకు ముఖ్యమంత్రి బదులు చెప్పాడు. పార్టీలో చేర్చుకోవలసిందిగా అయన నుండి వరభాస్తు రాలేదని

(మిగతా 8 వ పేజీలో)

18 జిల్లాలకు 35 కోట్లు

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 2:

18 జిల్లాల్లోని దుర్భిక్ష ప్రాంతాల్లో ఉపాధి కల్పనకు రు 35కోట్లు నిధులు చేయాలని నిర్ణయించినట్లుముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు సోమవారం మధ్యాహ్నం సచివాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు.

దుర్భిక్ష పరిస్థితిగురించి ఏర్పాటైన సమావేశంలో ముఖ్యమంత్రి, రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ బ్రావర్‌మహర్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

దుర్భిక్ష పరిస్థితి మరింత చేసి, నహాయ కార్యక్రమాలు అమలు జరుగుతున్న తీరు గురించి తాము 14 జిల్లాలో పర్యటించి పరిశీలించామనీ, అప్పుడు తాము చేసిన వాగ్దానాలు అమలు గురించి సమీక్షలు అడిగామని ముఖ్యమంత్రి అన్నాడు.

రూ 35 కోట్లు బట్టు కాగం ఉపాధి కల్పన పథకాలు ఈ నెలలో డిసెంబర్ 1 నాటికి ప్రారంభం కావాలని ఈ సమావేశం నిర్ణయించిందని శ్రీ రామారావు చెప్పారు. పనులు అమలుపరు కంట్రాక్టర్లను, దళారీలను నియమించే ప్రశ్నలేదని అయన స్పష్టం చేశారు.

కాల పరిమితి నిర్ణయించి పనులు పూర్తిచేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి చెప్పాడు.

ఈ నెల 13, 14, 15 తేదీల్లో కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని దుర్భిక్ష ప్రాంతాల్లోను, నెలాఖరు వారంలో కర్నూలు, బళ్ళారి జిల్లాల్లోని దుర్భిక్ష ప్రాంతాల్లోను తాను పర్యటించినట్లు శ్రీరామారావు చెప్పారు.

దుర్భిక్ష నివారణకు ఏ ఏ పనులు చేపట్టాలనే విషయం నిర్ధారణ చేయబడిందనీ, కరువు పనులకు ఉద్దేశించిన నిధులు ఇంకా నిల్లాల్లో వున్నాయని శ్రీరామారావు చెప్పాడు.

ప్రభుత్వ అదిపతి శ్రీ డి.సి.గోయల్, సహాయ, పునరావాస కమీషనర్ కార్య ప్రణాళిక పర్యవేక్షిస్తారని ముఖ్యమంత్రి వివరించాడు.

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సరఫరా గురించి యివాళ జరిగిన సమావేశంలో సమీక్ష చేసినట్లు ముఖ్యమంత్రిచెప్పాడు. జలాశయాల్లో నీటిమట్టం తగ్గడం వల్ల, లభ్యమయ్యే విద్యుత్‌కు ఎవరికీయివ్వాలి కలుగకుండా ఏవిధంగా వాడుకోవాలనే విషయాన్ని పరిశీలించినట్లు చెప్పాడు.

ఇదివరకే నిర్ణయించిన ప్రకారం ఈ నెల 7వ తేదీ నుండి పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని అధ్యక్షుడు శ్రీ నాన్ల తాతారావు ఎ. పి. ఐ. డి. సి. అధ్యక్షుడు శ్రీదాసప్రసాద్, ఐ.ఎ.ఎస్. అధికారి శ్రీ వి.సి. రాజారావుతో ఒక సంఘాన్ని నియమించినట్లు ముఖ్యమంత్రి తెల్పాడు.

ఈనెల 10వ తేదీ జ్యోతి సమావేశానికి ఒక సంఘం తమ నివేదికను సమర్పించగలదని ముఖ్యమంత్రి చెప్పాడు. విద్యుత్ ఉత్పాదన, విద్యుత్ కోతలో సహా అన్ని విషయాలను ఈ సంఘం పరిశీలించి నివేదిక యివ్వగలదని అయన అన్నాడు.

వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న గ్రూప్ బీమా పథకంలో, కార్మికులు ప్రీమియం కట్టవలసిరావలసి లేదనీ, ప్రభుత్వమే కట్టగలదని

(మిగతా 8 వ పేజీలో)

బందరులో పెల్లుబికినగ్యాస్

బందరు, నవంబరు 2 : ఇక్కడ పట్టణ శివారు శివగంగనుండి కోనపేట రోడ్‌లోని గుమ్మడిరామకోటేశ్వరరావును తమ దాపల చెరువు గట్టుమీద థోడు నిమిత్తం త్రవ్వి అడుగుంగుల వేడల్పుగల గొట్టం 20 అడుగుల లోతు దానిమీద మరో 30 అడుగుల గొట్టం అమర్చగా అందు ప్రమ్మంతంగా జలధారవచ్చి ఆ వెంటనే నీటితోపాటు ఒకవిధమైన ధ్వనితో గ్యాస్ పెల్లుబికింది.

పమీపంలోని వ్యక్తి అగ్గిపుల్లగీయగా మండుట 50 అడుగుల ఎత్తున లేచాయి.

ఈ వార్త తెలిసి సి. ఐ. రామారావు, ఎస్.ఐ.వెంకటేశ్వరరావు వారి బృందం జనాల రద్దీని అదుపు చేశారు.

ఇక్కడ ఓ.ఎన్.జి.సి. వారు లేనందున వారు వచ్చేగాని ఈ గ్యాసు ఎంతవరకూ ఉపయోగపడుతుందో తెలియదు. /పి

సింగిల్ విండో సొసైటీల ద్వారా ఎరువుల సరఫరా

మహబూబ్‌నగర్, నవంబరు 2 : ఈ జిల్లాలోని అనావృష్టి ప్రాంతాలలో రైతులకు సహాయపడే ఉద్దేశంతో సింగిల్‌విండో సొసైటీల ద్వారా పట్టణీ ప్రాంతవాసికై వ్యవసాయానికి అవసరమైన ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు వంటివాటిని సరఫరా చేసే దారి పరకాన్ని విన్నాటి నుంచి ప్రారంభిస్తున్నట్లు జిల్లా సహకార శాఖ అధికారి శ్రీ రామదాస్ భద్రిరాజు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుంటూ తమ జీవన పరిస్థితులను మెరుగు పరచుకోవాలని ఆయన ఉద్బోధించారు.

ఈ పథకం వివరాలు తెలుపుతూ, 1987రాబీ తరుణంలోని సన్నకారు రైతులకు త్వరలనివ్వ విత్తనాలు ఎరువులు, క్రిమి సంహారక మందులమీద పట్టీడి చెల్లింపునకు ఈ జిల్లాకు 50లక్షల కేటాయింపట్లు శ్రీ రామదాస్ భద్రిరాజు తెలిపారు. హెక్టారుకు గరిష్ట పట్టీడి రు625లుగా ఆయన పేర్కొన్నారు. వీటిలో సగం బస్సును రైతు భరించవలసి ఉంటుంది. వ్యవసాయానికి అవసరమైన నీరు ఎరువులు విత్తనాలు వగైరాలను సరఫరా చేయడానికి సింగిల్‌విండో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఒక మార్గంగా గుర్తింపబడ్డాయి.

ఈ జిల్లాలోని 62 అనావృష్టి మండలాలకు పీ.టి. ద్వారా వాటిని సరఫరా చేస్తారు. విలేకి అసిస్టెంట్ విలేజ్ అగ్రికల్చరల్ విస్తరణాధికారి, ప్రాథమిక వ్యవసాయ బీరాలు తీసుకుంటున్న సహకార సంఘం కార్యదర్శులు, సహాయం పొందవలసిన వారిని గుర్తిస్తారు. వారి నుంచి దరఖాస్తులు తీసుకుంటారు. ఈ సహకార సంఘాలు ఎరువులు వగైరాలు సరఫరా చేస్తే, రైతుసేవా సహకార సంఘాలతోగాని ఈ సంఘాలన్నీ కూడా ఎరువులతో వ్యాపారం చేయడానికి రైతులకు సంపాదిస్తుంది. జిల్లా సహకార కేంద్రబ్యాంకు రాయితీలాలు సమకూరుస్తుంది.

యునెస్కో ఆధ్వర్యంలో జవహర్లాల్ శతజయంతి

పారిస్, నవంబరు 2 : జవహర్లాల్‌నెహ్రూ శతజయంతి సందర్భంగా యునెస్కో, వివిధ కార్యక్రమాలను చేపట్టాలనే భారత ప్రతిపాదనను యునెస్కో ఏకగ్రీవంగా ఆమోదించింది. దీని ప్లీనరీసమావేశంలోలాంతన ప్రాయంగా ఆమోదించవలసివుంది.

"జవహర్లాల్ శతజయంతిని జరపడం ద్వారా యునెస్కోలక్ష్యాలు మరింతగా నెరవేరాయి. అంతేకాక 20వశతాబ్దపు ప్రముఖవ్యక్తి సంస్మరణకు తగిన "పని అని భారత్ ప్రతినిధి శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

నెహ్రూ భారతీయ సంస్కృతి జాతనుచే అయినా ప్రపంచ మానవుడని, ఆయనవంటి వ్యక్తులు లక్షలాది మందిని కార్యోన్ముఖులను చేస్తారని శ్రీ సింగ్ అన్నారు.

జవహర్లాల్ శతజయంతి సందర్భంగా ఆయన అత్యుత్కృష్ట, "గ్లింప్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ", "డిస్కవరీ ఆఫ్ ఇండియా" వంటి రచనలు యునెస్కో దావలోనికి అనువదించాలని శ్రీ సింగ్ సూచించారు. జవహర్లాల్ జీవితం ఆధారంగా చిత్ర పట ప్రదర్శన, భారతీయ కళలతో నృత్య కార్యక్రమాలు యునెస్కో ప్రధాన కార్యాలయంలో, పక్క దేశాలలో ప్రదర్శించాలనికూడా ఆయన చెప్పారు.

"జవహర్లాల్–వర్తమాన దేశాలలో విముక్తి పోరాటాలు" అంశంపై సదస్సు నిర్వహించాలని ఆయన ప్రతిపాదించారు.

ఈ తీర్మానాన్ని భారతోపాటు ఆస్ట్రేలియా, బ్రెజిల్, కామెరూన్, ఇండోనేషియా, జపాన్, నేపాల్ తదితర దేశాలు ప్రతిపాదించాయి.

మంకల్ సహకార సంఘ ఎన్నికలు

మహబూబ్‌నగర్, నవంబరు 2 : మహబూబ్‌నగర్ జిల్లా ధన్‌వాడ మండలంలోని మంకల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మేనేజింగ్ కమిటీకి ఎన్నికలు తిరిగిన 13వ జరగనున్నట్లు జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. నవంబరులో నామినేషన్లు దాఖలుచేస్తారు. నవంబరు 29వ స్క్రూటినీ ఉపసంహరణలు పోటీదార్ల తుదిజాబితా ప్రకటన నవంబరు 30వ జరుగుతుంది.

ఎన్నికలు,పరిశీలన ప్రకటన తిరిగి డిసెంబరు 13వ జరుగుతుంది.

సి. పి. డబ్ల్యు. డి. హైదరాబాద్ టెండరు నోటీసు

ఈ క్రింద తూచిన పనిని చేయుటకై సెంట్రల్ పి. డబ్ల్యు. డివిజను చెందిన అర్హతగల కాంట్రాక్టర్ల నుండి మరియు ఎం.ఇ.ఎస్ రాష్ట్ర పిడబ్ల్యుడి మరియు రైల్వేలకు చెందిన పరిధిలోగాని అంగీకరించబడిన మరియు అర్హతగల కాంట్రాక్టర్ల నుండి భారత రాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, హైదరాబాద్ సెంట్రల్ డివిజన్ నం. 1 సెంట్రల్ పిడబ్ల్యుడి, 4–5–364, సుల్తాన్‌బజార్, హైదరాబాద్–500001 వారిచే అయిదవ రేటు చెందడ్లు 21–11–87 వ. 3 గం. వరకు వరకు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పనిపేరు	టెండరు ఫారం అరీదు రూ	అందనా అరీదు రూ	ధరావత్తు సొమ్ము అరీదు రూ	కాల పరిమితి
1)	హైదరాబాద్‌లోని CISF ట్రయినింగ్ కాలేజీనకు 33 నెంబర్ల రెసిడెన్షియల్ క్వార్టర్ల నిర్మాణం. నట్-హెడ్ : 100, సింగిల్ మరియు 300 మంది నివసించుటకు సివర్‌లైన్లు మరియు పబ్లిక్ ట్యాంకు నిర్మాణం.	105	150251	3756	120 రోజులు

టెండర్లు ఆదేరోజు మ. 3–30 గం.లకు తెరువబడును. ధరావత్తు సొమ్మును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు డిపాజిట్ చేసి ఆ మీదట పొందిన చలానను టెండరులోపాటు పంపవలెను. లేదా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైదరాబాద్ సెంట్రల్ డివిజన్–I సెంట్రల్ పిడబ్ల్యుడి, హైదరాబాద్ వారి పేర్న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యందు యస్ టాల్ రసీదు రూపంలో డిపాజిట్ చేయవచ్చును. ఆ పరపడు మరియు టెండర్ ఫారములను ఇటీవలి ఇన్‌కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికేటును దాఖలుపర్చి అభ్యర్థనం పన్నుతో చేరి రూ. 105 (నూట ఐదు రూపాయలు మాత్రం) చెల్లించి (తిరిగి యివ్వబడదు)లకు క్రింది సంతకందారుని నుండి 19–11–87 వరకు పొందవచ్చును.

సరియైన మరియు నాన్–పి.పి.డబ్ల్యు.డి కాంట్రాక్టర్లు గత 5 ఏండ్ల కాలంలో 1 లక్ష (ఒక లక్ష రూపాయలు) రూపాయలకు తక్కువకాని విలువగల యిటువంటి పని మరియు విలువగల్గిన కనీసం రెండు పనులు చేసివున్నట్లు తగిన అధికారుల నుండి ధృవీకరించిన పత్రాలను దాఖలు పర్చిన మాత్రమే పాల్గొనుట జరుగును. దాఖలు పర్చిన పత్రములు జారీ చేయబడును. పైనచెప్పిన పత్రములు ధరావత్తు సొమ్ము చెల్లించని కాంట్రాక్టర్ల టెండర్లు వెంటనే తిరస్కరించబడుతుంది.

యూజమాన్యంపై చిన్న పరిశ్రమలవారికి శిక్షణ తరగతులు

హైదరాబాద్, నవంబరు 2 : చిన్న తరహా పరిశ్రమల యజమానులు, వారి మేనేజర్లకు ప్రత్యేకమైన శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వ పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో చిన్న పరిశ్రమల సర్వీస్ ఇన్‌స్టిట్యూట్ చేపట్టింది. ఈ కార్యాలయం బాలానగర్ నర్సాపూర్ క్రాస్ రోడ్ల వద్ద ఉంది.

నవంబరు 9 నుండి 20 వరకు మైనాగ్రిషియల్ మేనేజ్‌మెంటు సెక్రటరీల్ మేనేజ్‌మెంటు నవంబరు 23 నుండి డిసెంబరు 4 వరకు వ్యవధి మూడు గంటలు మధ్యాహ్నం 3నుండి 6 వరకు శిక్షణలో చేరదలుచుకొన్న అభ్యర్థులు ఎస్.టి. ఎస్.ఐ. హైదరాబాద్ నాంపల్లి రు. 100 డి.డి. బాలానగర్ ఎస్.ఐ.ఐ. పేరు మీదుగా ఇవ్వాలి. దానితో తెల్ల కాగితంపై బయోడాటా పేర్కొనకుండా పైన చేసుకొని పంపారి, తరగతులు ప్రారంభించే పదిరోజుల ముందుగా దరఖాస్తులు పంపారి. ఎస్.సి. ఎస్.టి. లకు రక్షణశాఖవారికి, వికలాంగులకు మహిళలకు ఫీజు మాఫీ.

టైగర్లపై దాడికి నిరసనగా ప్రదర్శన

మద్రాస్, నవంబరు 2 : : శ్రీలంకలోని తమిళ టైగర్లపై భారత శాంతిదళం జరుపుతున్న దాడులు అపాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 2వ తేదీన ఇక్కడ నిరసన ప్రదర్శన నిర్వహించనున్నారు.

దాదాపు 15వేలమంది మీనంబాకం విమానాశ్రయం నుండి ప్యారిస్‌కార్నర్ వరకు పక్కపక్కనే ఒకరి చేతులు ఒకరు పట్టుకొని 'కంచెగా' ఏర్పడి తమ నిరసన తెలపాలని నిర్ణయించారు.

ఈలం తమిళం హక్కుల పరిరక్షణ సమాఖ్య ఈ నిరసనను నిర్వహిస్తున్నట్లు సమాఖ్య కన్వీనర్ శ్రీ ఎస్. వీరపాండ్యన్ ఇక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

డి. ఎం. కె, అన్నా డి ఎం. కె. నాయకులు కూడా ఇందులో పాల్గొంటారని ఆయన తెలిపారు.

ఎం.సి.పి.ఐ.పై దాడులు: ఓంకార్ ఆరోపణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 2 : వరంగల్ జిల్లాలో నక్సలైట్లు పేరిట కొన్ని అవాంఛనీయ శక్తులు కాంగ్రెస్ (ఐ) మరికొన్ని పార్టీలవారు ఒకవైపు పోలీసులు మరోవైపు తమపార్టీ కార్యకర్తలపై క్రూరమైనదాడులు జరుపుతూ భయోత్పాతాలకు పాల్పడుతున్నారని మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ అఫ్ ఇండియా ఉద్యమాన్ని నేతలను అంతమొందించడానికి ఈదాడులు విర్రవీగింపజేస్తున్నట్లు కనిపిస్తున్నదని ఎం.సి.పి.ఐ పార్టీ బ్యూరో సభ్యుడు ఎమ్మెల్యే శ్రీఎం.ఓంకార్ ఆరోపించారు.

శనివారంనాడు ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తమ పార్టీ కార్యకర్తలను పోలీసులు వేధించడమే కాకుండా తప్పుడు కేసులను బనాయిస్తున్నారని తమ కార్యకర్తలపై ఎవరైనా దాడి చేస్తే వారిని పోలీసులు అరెస్టు చేయడంలేదని తమ పార్టీ కార్యకర్తలపై ఎవరైనా దౌర్జన్యం చేస్తే వెంటనే ఎంసిపిఐ కార్యకర్తలను అరెస్టు చేస్తున్నారని శ్రీ ఓంకార్ తెలిపారు.

పరకాల పోలీసు స్టేషన్ పరిధిలోగల రంగా పూర గ్రామంలో అక్టోబర్ 2వ తేదీ దసరా పండుగ సందర్భంగా తమ పార్టీకి చెందిన 200 మంది హరిజనుల కుటుంబాల వాడు కోలాటం జరపకుండా చేస్తూ వెళుతుంటే దిజెపి అర్. ఎస్. ఎస్‌కు చెందిన 40 వెలమకులానికి చెందిన వాడు దాడి జరిపారని దారిపై పోలీసులు చర్యలు తీసుకోలేదని ఆయన అన్నారు.

ఇటువంటి కేసులను పరిష్కరించడానికి ఒక ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేయాలని శ్రీ ఓంకార్ డిమాండ్ చేశారు.

బాటసింగారం బడిని ఉద్ధరించండి

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 2 : హయత్‌నగర్ మండలంలోని బాటసింగారం గ్రామంలోని జిల్లాపరిషత్ హైస్కూల్‌లో టీచర్లను ఈ పాఠశాలలో మూత్రశాలలు, రాత్రిళ్లు నిర్మించటం. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టరును నిర్మించకపోతే దిజెపి, దిజెపి ఎం. కార్యకర్తలు విద్యార్థులు ఆందోళనకు ఉపక్రమిస్తారని మంకపేట దిజెపి కార్పొరేటర్ శ్రీ సుధాకర్ చందర్జీ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ గ్రామ సమస్యల గురించి దిజెపి ఎమ్మెల్యే శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి అధికారులతోను మంత్రులతోను ఎన్నిసార్లు చెప్పినాడిసప్పటికి ఏ విధమైన చర్యలేకపోవటమే నిస్థానికఎమ్మెల్యే పేద విద్యార్థుల హాస్టల్‌కు 6లక్షల రూపాయలు మంజూరు చేయిస్తే నిర్మాణ పని సత్వర సరకన జరుగుతున్నదని దీనిని త్వరితగతిని పూర్తి చేయాలని అయన ఈ ప్రకటనలో కోరారు.

భిక్షపతి

హృదయాలు స్పందించిన ఫోటో ప్రదర్శన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, నవంబరు 2 : ఫోటోగ్రాఫింగ్ కేవలం వ్యాపారాన్ని చిత్రంలో మూసివడంకాదు. సామాజికమైన స్పందనను ప్రతిబింబించేదే నిజమయిన ఫోటోగ్రాఫీ. సమాజసమస్యలో నిండివుందేనవరసాన్ని ఫోటోద్వారా అందించగలిగినవాడే నిజమయిన ఫోటోగ్రాఫర్, ఈ లక్ష్యంతో ఫోటోగ్రాఫినీ చేపట్టి, ముందుకి సాగుతున్నవ్యక్తి శ్రీ డి. ఎస్. అంబారావు. ఫోటోగ్రాఫీవ్యాపారానికిఅంకితం చేయకుండా, ఫోటోగ్రాఫీ సామాజిక స్పృహకల్గించి, ప్రతి ఫోటో ఒక ప్రయోజనాన్ని కల్పించిన కళాకారుడు శ్రీ అంబారావు. ఫోటోగ్రాఫీకి ఉన్నత లక్ష్యం, విస్తృత లక్ష్యం వుందని నమ్మే మిత్రులు,అయన స్టుడియోకివస్తే, వివిధ లక్ష్యంతో తానుతీసిన ఫోటోల్ని వారికి చూపి వారిని ఆనందింపచేసి, తాను ఆనందింపచేసి శ్రీ అంబారావు కి ఆలవాటు.

విశాఖ రోటరీక్లబ్(వైజాగ్‌సిటీటౌన్) వారు స్థానిక దసపల్లా హోటల్‌లో శ్రీ అంబారావు ఫోటో ప్రదర్శన ఏర్పాటుచేశారు. ఈ ఫోటో ప్రదర్శనని విశాఖమేయర్ శ్రీ డి. వి. సుబ్బారావు ఆవిష్కరిస్తూ, ఫోటోగ్రాఫీ వ్యాపారానికి పరిమితం చేయకుండా, సామాజిక స్పందనకి వినియోగపడేందుకు కృషి చేస్తున్న శ్రీ అంబారావుని అభినందించారు. సామాజిక విలువ చేకూరుతుంది. ఫోటోగ్రాఫర్ సామాజిక బాధ్యతగల వారికి మాదిరిగా ఒక ఫోటోగ్రాఫర్‌కే వుంది. ఫోటోగ్రాఫీకివున్న ఈ మహత్తర శక్తిని అవగతంచేసుకున్నవ్యక్తి శ్రీ అంబారావు" అని శ్రీ సుబ్బారావు ప్రశంసించారు.

ఫోటో ప్రదర్శన పట్టణంలో పలువుర్ని ఆకర్షించింది. ప్రతి ఫోటో కి చక్కని శీర్షికలు పెట్టిచూచే వారిలో ఆసక్తిని కలిగించారు. ముఖ్యంగా దృశ్యదార్ఢ్యతతో కూడిన ఫోటోలు, హాస్యాన్ని చిలికించే ఫోటోలు ప్రేక్షకుల్ని ఎక్కువగా ఆకర్షించాయి. వాటిలో 1. అడుగుబాడు (1 సమాజంలో అడుగునవున్నవాడు, 2. అందరికీ దివ్యం అడుగు వాడు) 2. "ఒంటిచెట్టు" (1.20 ఇంచులవున్న చెట్టు 2. ఒంటిగా వున్న చెట్టు) 3. "మేడ్‌పర్ ఈజ్ అదర్" (హాస్యరస చిత్రం).

"ఒంటెను పోలిన చెట్టు"

గొలజాంలో 136 ఇండ్లు దగ్ధం: బాలిక ఆహుతి

కృష్ణాజిల్లా గన్నవరపుకోట, నవంబరు 2 : గొలజాం గ్రామంలో 136 జాటాకులు, మిద్దె ఇండ్లు అగ్నిప్రమాదానికి గురయి భస్మీపటలమయినాయి.

ఈ సంఘటనలో కూచ్చు శ్రీరాములు కుమార్తె రెండుసంవత్సరాలవయస్సుగల దాలిక కృష్ణవేణి మంటలలో చిక్కుకుని సజీవదహనమైంది. 80 సంవత్సరాల వృద్ధురాలికి మంటంవల్లగాయాలయ్యాయి.

అగ్నిదాధిరుడు వ్యవసాయ కూలీలు, వారు పొలం పనులకు వెళ్ళడంతో గృహోపకరణాలు పూర్తిగాదగ్ధమైనాయి. ఇన్‌చార్జి మండల రెవిన్యూ అధికారి శ్రీ కృష్ణమూర్తి తెల్పారు.

కృష్ణంగవరపుకోట అగ్నిమాపక కేంద్రం వాడ మంటలను అదుపులోకి తెచ్చారు. (కె)

విజయనగరం రెవిన్యూ డివిజనల్ అధికారి ప్రమాదస్థలం సందర్శించారు. తగుసహాయం చేయవలసిందిగా మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ కూర్వాటి కృష్ణస్వామినాయుడు విజ్ఞప్తిచేశారు.

స్థానిక భాజపా సభ్యుడు శ్రీ కోళ్ళ అప్పనాయుడు అగ్నిదాధితులను పరామర్శించారు.

దాధితులకు యింటికి రు. 250 చొప్పున అర్థికసహాయం అందజేస్తామని ఇన్‌చార్జి మండల రెవిన్యూ అధికారి శ్రీ కృష్ణమూర్తి తెల్పారు.

యునిసెఫ్ పథకం కింద పౌలిక సేవాకార్యక్రమాలు

మిర్యాలగూడ, నవంబరు 2 : మిర్యాలగూడ మునిసిపాలిటీ ప్రాంతంలో జిల్లా సంక్షేమ కార్యక్రమాలకు యూనిసెఫ్ పథకం క్రింద పట్టణ పౌలిక సేవాకార్యక్రమాలు చేపట్టగలమని కమిషనర్ శ్రీ కె. రాజేశ్వరప్రసాద్ తెలిపారు. ఈ నెల 26న పౌరక మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొనుతూ ఈ పథకం క్రింద యునిసెఫ్ వారు 23,000 రూపాయలు కేంద్ర ప్రభుత్వం వారు 25,000 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం వారు 10,000 రూపాయలు రాగా స్థానిక మునిసిపాలిటి 10,000 రూపాయలుగా పథకం రూపొందించామని అయన తెలిపారు. పౌలిక సేవాకార్యక్రమం క్రింద పట్టణంలో బలహీన వర్గాలవారి పిల్లలకు టార్చింగు సౌకర్యంతో హాస్టల్ నిర్వహిస్తామని అయన తెలిపారు. పట్టణంలోని పద్దెర గూడలో 12 పబ్లిక్ నల్లాలు ఏర్పాటు చేస్తున్నామని సమావేశంలో తెలిపారు. రోడ్డు నిర్మాణం పనులకు పెండర్లు చేసిన కాంట్రాక్టర్ల మొత్తం నుండిగాక మరికి కాల్వల ఎత్తు పెంచేందుకు ప్రత్యేకంగా నిధులు కేటాయించే పనులు చేపట్టాలని సభ్యులు సూచించారు. బంగారుగడ్డలో వివాహితులకు సత్రం కలిగించే విధంగా వాగు పక్కన కట్టింగ్ హాలు నిర్మాణానికి కౌన్సిల్ గతంలో అనుమతి నివ్వడం పట్ల సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే నిర్మాణాన్ని అపుచేయించాలని సభ్యులు కోరారు. షాద్‌నగర్‌లో గుడిసె వాసులు ప్రయోజనం కాదని భూస్వామి కోసం రోడ్డుగా నిర్మించటం పట్ల పలువురు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశానికి అధ్యక్షుడు డి. మంగ్యా నాయక్ అధ్యక్షత వహించారు.

నీటిపారుదల డివిజన్ కార్యాలయం తరలింపు పట్ల అభ్యంతరం

మిర్యాలగూడ, నవంబరు 2 : : మిర్యాలగూడలోని రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ డివిజన్ కార్యాలయాన్ని నల్లగొండకు తరలించవద్దని సాగర్ ఎడమకాల్వల ఎత్తిపోతల పథకం సహకార సంఘ అధ్యక్షుడు శ్రీ ఎస్. కె, షఫియుద్దీన్ ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 12వ జరిగిన నల్లగొండ జిల్లా ప్రజాస్వామిక సమావేశంలో డివిజన్ కార్యాలయాన్ని నల్లగొండకు తరలించాలని తీర్మానించాలని తీర్మానించడం విపరీతరకమని అయన అన్నారు. సాగర్ ఎడమకాల్వ కింద దాదాపు 18 ఎత్తిపోతల పథకాల సంఘాలు, సంస్థ వారికి పథకాల నిర్వహణకై 1982లో ప్రాజెక్టునిడులలో ప్రత్యేకంగా సంస్థ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేశారు. డివిజన్ పర్యవేక్షణలో అయా ఎత్తిపోతల పథకం ద్వారా దాదాపు 30 వేల ఎకరాలు సేద్యమవుతున్నాయని అయన అన్నారు. అయకట్టేతర ప్రాంతాలలో గొట్టపు బావుల ద్వారా కేవలం 4వేల ఎకరాల సేద్యానికి గాను ఇక్కడ నుండి డివిజన్ కార్యాలయాన్ని తరలించడం అసమంజసమని అయన అన్నారు.

ఈ తరలింపువల్ల సన్నకారు రైతులు, జిల్లాకేంద్రానికి నష్టపోవుతుందనీ, సాగర్ అయకట్టులోని అన్ని ఎత్తిపోతల పథకాలకు కేంద్రంగా ఉన్న మిర్యాలగూడలోని డివిజన్‌ను తరలించడంవల్ల రైతులు సమస్యలు త్వరితంగా పరిష్కారం కావని అయన అన్నారు.

ఎత్తిపోతల పథకాలను సక్రమంగా నిర్వహించి, అయకట్టును పెంచవలసిన తరుణంలో ఇక్కడి నుండి డివిజన్ కార్యాలయాన్ని తరలించే ఆలోచనకి స్వస్తి చెప్పాలని అయన ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

నర్సంపేట సారా కాంట్రాక్టర్లతో అధికారుల కుమ్మక్కు

హైదరాబాద్, నవంబరు 2 : వరంగల్లుజిల్లా నర్సంపేట సారా కంట్రాక్టర్లు ఎక్సయిజు శాఖాధికారులతో కుమ్మక్కయి ప్రభుత్వం ఇస్తున్న సారాను కంట్రాక్టర్లు అక్రమంగా సంచులలో నింపి ఇస్తున్న వార్త అవినీతి నిరోధకశాఖ చెవుల్లో పడగానే వారు వరంగల్లు డిపోపై అకస్మిక దాడిచేశారు.

ఈ దాడివల్ల వరంగల్లు నర్సంపేట ఎక్సయిజ్ అధికారులు ఈ అక్రమ చర్యకు ప్రోత్సాహమిచ్చినట్లు బయటపడింది. డిపోలోనే సంచులలో తెంపే మెషీన్‌ను అసుమలిలేనిదే పెట్టి ఈ పనిచేస్తున్నట్లుకూడా తెలిసింది.

ఈ సారా సంచులను, రికార్డులను ఎసిబి వారు స్వాధీన పరచుకుని ప్రభుత్వానికి నిందితులపై సముచితమైన చర్య తీసుకోవలసిందిగా ఎసిబి సిఫార్సు చేసింది.

ఇకచాలు మామూళ్లు ఇంటికెళ్లు

వంగారెడ్డి చెక్‌పోస్టులో ఇంతకు ముందు పనిచేసిన ఎసిస్టెంటు కమర్షియల్ టాక్స్ ఆఫీసరు శ్రీ కె. బ్రహ్మయ్యను ప్రభుత్వం సర్వీసునుండి తీసివేసింది.

వంగారెడ్డి చెక్‌పోస్టుద్వారా వెళ్ళే లారీ యజమానులనుండి, లారీ కంపెనీలనుండి శ్రీ బ్రహ్మయ్య మామూలు వసూళ్లు చేసినట్లు ఎసిబి దాడులవల్ల తెలిసింది. ఈ శాఖ సిపార్సు అధారంగా ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది.

భవనాల ఉద్యోగికి భవనాలేం తక్కువ

వరంగల్లు రోడ్లు భవనాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు అందరకూ తెలిసే అదాయంకంటే అక్రమంగా అష్ట ఐశ్వర్యాలతో తూలతూగుతున్నట్లు తెలిసి ఎసిబి వారు అయన ఇంటివి, బంధువుల ఇళ్లను సోదా చేశారు. హైదరాబాద్‌లో రెండిళ్లు, 5 ఇళ్ల జాగాలు, రు 4లక్షలు డిపాజిట్లు తన కొడుకు పేర నడుస్తున్న కోళ్లఫారం, కారు మోటారుసైకిలు; స్కూటరు, ఇంటి నిండా ఆధునిక వస్తువులు, బంగారు నగలు, విద్యుచ్ఛక్తితో నడిచే ఆధునిక పనిముట్లు–అంతా లెక్కపెడితే లక్షలు దాటుతుంది. ఎసిబి ఈయనపై కేసు పెట్టింది.

మహబూబ్‌నగర్ జిల్లాలో దృశ్య శ్రవణ విద్యా విధానం

షాద్‌నగర్, నవంబరు 2 : మహబూబ్‌నగర్ జిల్లాలో వచ్చే డిసెంబరు నుండి దృశ్యశ్రవణ విద్యా విధానం ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీఇంద్రారెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి 50లక్షల వ్యయంతో జిల్లాలోని 64 మండల కేంద్రాల్లో వున్న ప్రాథమిక పాఠశాలలకు దృశ్య శ్రవణ యంత్రాలు సమకూరుస్తామని అయన చెప్పారు. షాద్‌నగర్ నియోజక వర్గంలోని కేసంపేట మండల కేంద్రంలో లక్ష64వేల రూపాయల వ్యయంతో నిర్మించే పాఠశాల భవనానికి మంత్రి శ్రీ పి.ఇంద్రారెడ్డిశంకుస్థాపనచేశారు. ఈసందర్భంగా ఏర్పాటైన సమావేశంలో అయన ప్రసంగిస్తూ, రాష్ట్రం మొత్తం మీద అక్షరాస్యత 29శాతం వుండగా మహబూబ్‌నగర్ జిల్లాలో కేవలం 18శాతం మాత్రమే అక్షరాస్యులు వుండడం శోచనీయమని అన్నారు.

పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం స్థానే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడానికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు తీవ్రంగా ఆలోచిస్తున్నారని అయన అన్నారు. విద్యార్థులలో దేశం పట్ల ప్రజల పట్ల మానవతా విలువల పట్ల ఆసక్తి కలిగించే విధంగా ఒకటో తరగతి నుంచి అయిదో తరగతి వరకు సిలబస్‌ను మార్చుతున్నట్లు అయన తెలిపారు. జిల్లాలో 333 పాఠశాలలను అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు ఈ జిల్లాకు 550మంది అధ్యాపకులను కూడా కేటాయించినట్లు చెట్ల పెంపకంను ప్రోత్సహించడానికి అవార్డులు ప్రవేశపెట్టబోతున్నట్లు అయన తెలిపారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన షాద్‌నగర్ శాసన సభ్యురాలు శ్రీమతి యం. ఇందిర మాట్లాడుతూ దాదాపాలకం వసతి గృహాలు తక్కువగా వున్నందున విద్యార్థులు చదువుకునే అవకాశాన్ని కోల్పోతున్నారని అందువల్ల జనాభా ప్రాతిపదిక మీద వసతి గృహాలు నిర్మించాలని కోరారు. జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీజెల్లా వెంకటయ్య. సహకార బ్యాంకు అధ్యక్షుడు శ్రీచంద్రశేఖర్ జిల్లా విద్యాధికారి శ్రీ ఇస్కా నవంతకుమార్ కేసంపేట మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ అంజయ్య జిల్లా అర్. డి. ఓ. శ్రీ గోవిందరెడ్డి తదితరులు ఈ సమావేశానికి హాజరైనారు.

నౌకాయానానికి బకింగ్‌హాంకెనాల్

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 2 : ఆంధ్రప్రదేశ్ నదుల ద్వారా నౌకాయాన అభివృద్ధికిగాను బకింగ్‌హామ్ కెనాల్‌ను చేపట్టవలసిందిగా కె.డి.లోక్‌సభ సభ్యులు శ్రీ జెజవాడ పాపిరెడ్డి కేంద్ర రవాణా శాఖ సహాయ మంత్రి శ్రీ రాజేష్ పైలట్‌కు రాసిన లేఖలో కోరారు.

కృష్ణా గోదావరి డెల్టా నదీ పారీ వాహక ప్రాంతాలను ఏడవ ప్రణాళిక కాలంలో అభివృద్ధి చేయాలని దేశీయ నదీ రవాణా అభివృద్ధికి ఏర్పాటుచేసిన సంఘం సిఫార్సు చేసిందని ఆ య న ఈ లేఖలో కేంద్ర మంత్రికి వివరించారు.

బకింగ్‌హామ్ కెనాల్ అభివృద్ధిద్వారా కాకినాడ మద్రాసుల మధ్య నౌకాయాన సౌకర్యాలు మెరుగుపడతాయని, రోడ్లు, రైల్వేలతో పోలిస్తే నౌకాయాన రవాణా అభివృద్ధి చెందవలసి ఉన్నదని శ్రీపాపిరెడ్డి ఈ లేఖలో పేర్కొన్నారు.

యు.ఎస్.ఓ.డి

హైదరాబాద్, నవంబరు 2 : : గోల్కొండ కేంద్రీయ విద్యాలయం వాడు అక్టోబరు 24వ ఐక్యరాజ్య సమితి దినోత్సవాన్ని నిర్వహించారు.

విద్యాలయవారి యునెస్కో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ ఈ ఉత్సవంలో విద్యార్థులు "మారిరి నెక్యూరిటి కౌన్సిల్"గా ఏర్పడి ఇరాన్-ఇరాక్ వివాదాన్ని పరిష్కరించడానికి గల అవకాశాలను చర్చించారు. మాజీ మంత్రి శ్రీ కె. కేశవరావు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ ఉత్సవంలో యునెస్కోక్లబ్ వాడు ఒక ప్రదర్శనను కూడా ఏర్పాటుచేశారు.

రూప్‌కన్వర్ ఆత్మ ఘోషిస్తోంది

చరిత్రలో సంచలనం సృష్టించిన మహిళ గురించి వదునగా వ్రాద్దామని నేను ప్రారంభించిన మరునాటే రూప్‌కన్వర్ మరణ జరిగింది. పుడుపు సృష్టించిన సమాజంలో స్త్రీజాతిని లేకుండా చేసే వ్యక్తిని అది తెలియ చెప్పుతుంది. యుగయుగాలుగా మహిళ దాస్య విమోచనా కథని తెలియ చెబుతుంది. మహిళ చట్టూ నిర్వర్ సంబంధమైన మెడుపులు అల్లి ఉన్నప్పటికీ రోపిడి, వివక్షత అనబడే మహా యంత్రాలలో ఇంకా నలుపబడుతున్నదనీ, పుడుపారి పథకంలో ప్రమ్గుడుతున్నదన్న గట్టి నిజాన్ని ఈ మరణ వెల్లడిస్తుంది. ఇరవై శతాబ్దాలో పోర్చి నప్పుడు మహిళకు ఇస్లాం సంబంధమైన ఆజ్ఞమ కూడా ఈ మరణ వెలికి తీస్తున్నదని తమారి కాసర్‌ఖాన్ "పాకిస్తాన్ టైమ్స్"లో వార పత్రికలో తన వ్యాసంలో పేర్కొన్నాడు.

భారతదేశంలోని రాజస్థాన్ రాష్ట్రంలో 18 సంవత్సరాల రూప్‌కన్వర్‌కు జరిగిన దారుణమే కాదా ఉదాహరణ. ఆమెకి అనుబంధ మరణమైన కర్మకాండ నిర్వహించబడటం "సతి" అనబడే

దేవీలాల్ నాలుగు నెలల పరిపాలన

అక్టోబరు 17వ తేదీకి దేవీలాల్ హర్యానా ముఖ్యమంత్రిగా అధికారం స్వీకరించి నాలుగునెలలు పూర్తి అవుతాయి. ఉత్తర భారతదేశంలో కాంగ్రెసుపార్టీ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలుగా భావించబడిన ఎన్నికలలో, దేవీలాల్ కాంగ్రెసును మట్టి కరిపించాడు. ఢిల్లీ కాంగ్రెసు నాయకుల గుండెల్లో వైద్యు పరిగెత్తించాడు. భారతీయ జనతాపార్టీతో ఎన్నికల పొత్తు పెట్టుకొన్నా, యన్. టి. రామారావు వంటివాడు హర్యానా ఎన్నికల సందర్భంగా కాంగ్రెసుకు వ్యతిరేకంగా ప్రచారం చేసినా, ఇవన్నీ కేవలం దేవీలాల్ వ్యక్తిగత విజయమే. హర్యానా కాంగ్రెసు నాయకులు భజన్‌లాల్, బన్సీలాల్‌వర్గ ప్రజలలో వున్న వైముఖ్యం, రాజీవ్‌గాంధి పండాల్‌ను బుజ్జగించే విషయంలో తమకు అన్యాయం చేస్తున్నదని హర్యానా ప్రజలు భావించటం, దేవీలాల్ విజయంలోని ప్రధాన కారణాలు. కాంగ్రెస్ పట్ల హర్యానా ప్రజల వైముఖ్యాన్ని అంది పుచ్చుకుని, తన అద్భుతమైన ప్రచార సరళిలో దేవీలాల్ ఈ విజయాన్ని పొందిందాడు. అధికారం స్వీకరించిన తర్వాత దేవీలాల్ కొన్ని చారిత్రాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నాడు. వీటిలో రైతుల ఋణాల మాఫీ, వృద్ధాప్యపు పెన్షన్ల మంజూరు, గత దాదాపుగా నాలుగు వేలమంది ప్రముఖులకు కాంగ్రెసు ప్రభుత్వం తన యిష్టం వచ్చినట్లు కేటాయించిన ఇళ్ళస్థలాల రద్దు మొదలైనవి ప్రముఖమైనవి. ఈ లోక్‌దళ్, భారతీయ జనతాపార్టీల కూటమితోకూడిన దేవీలాల్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ ఇదే పరిస్థితి కొనసాగుతుందని ఇచ్చితంగా చెప్పలేము. దీనికి ప్రధాన కారణం దేవీలాల్ వ్యక్తిత్వమే.

చౌదరి దేవీలాల్ గత అరవై సంవత్సరాలుగా పంజాబ్ - హర్యానా రాజకీయాలలో ఒక భాగంగా వుంటున్నాడు. అరవై సంవత్సరాల సుదీర్ఘమైన రాజకీయ జీవితంలో దేవీలాల్ ఎన్నో ఆందోళనలను, ఉద్యమాలను నిర్వహించాడు. ఎన్నో పార్టీలు మారాడు. అయితే పార్టీలు మార్చిడి విషయం వచ్చినప్పుడు దేవీలాల్ సమాధానం ఒక్కటే-" దేవీలాల్ అధికారంకోసం ఎన్నడూ పార్టీలు మార్చలేదు. అధికారాన్ని వ్యతిరేకించడానికే పార్టీలు మార్చాడు.

అన్యాయాన్ని, అసమానతలను ఎక్కడ అంతరించడానికి ఆ పోరాటాన్ని దేవీలాల్ మానలేదు. రాజకీయంగా అదే ఆయన బలహీనత. అదే ఆయన బలం కూడా. అధికారం దేవీలాల్ లక్ష్యం కాదు. అందుకే ముఖ్యమంత్రిగా పదవి స్వీకరించిన మూడు నెలలకే "సూరజ్‌కుండ్‌లో ప్రతిపక్ష నాయకుల సమావేశం నిర్వహించి కేంద్రంపై యుద్ధం ప్రకటించాడు. ఎవరైనా అధికారంకోసం ఉద్యమాలు నిర్వహిస్తాడు. ఆందోళనలు చేస్తాడు. మీరేమిటి ముఖ్యమంత్రిఅయిన తర్వాత ఉద్యమాలు మొదలు పెట్టారన్న ప్రశ్నకు దేవీలాల్ చాలా సూటిగా సమాధానమిచ్చాడు.

అధికారం తనలక్ష్యం కానప్పుడు, ప్రజలకు సేవ చెయ్యటానికి అధికారం ఒక సాధనంగా మాత్రమే తాను భావిస్తానని, తాను ముఖ్యమంత్రిగా వున్న కారణంగానే వృద్ధాప్యపు పెన్షన్ల మంజూరు, ఋణాల మాఫీ, నిరుద్యోగ యువకులకు ఉచిత ఏమ్ప్లాయ్‌మెంట్ సౌకర్యం కలిగించగలిగానని. అధికారం లేకుంటే ఇవన్నీ చేయలేకపోయే వాణ్ణి కదా అని దేవీలాల్ సమాధానం. అధికారం ఇవ్వాళ వుండవచ్చు, రేపు పోవచ్చు. అయితే పోరాటపటిమ ఆఖరి శ్వాస వరకు వుంటుందని దేవీలాల్ భావన. దేవీలాల్ విద్యార్థి దశ నుండి పోరాట ప్రియుడు. ప్రజాఉద్యమాలు నిర్వహించడంలో దిట్ట. ఎవరికీ లొంగటం అయనకు ఇష్టంవుండదు. 1977లో జనతా ప్రభుత్వహయాంలో జరిగిన ఒక సంఘటన దేవీలాల్ వ్యక్తిత్వానికి మచ్చుతునక. అప్పుడు మొరార్జీదేశాయి ప్రధానమంత్రి. దేవీలాల్ హర్యానా ముఖ్యమంత్రి. చౌదరి చరణ్‌సింగ్ జన్మదినపందర్భంగా "కిసాన్ ర్యాలీ" ఏర్పాటు చెయ్యబడింది. దేవీలాల్‌ను ప్రధానమంత్రి మొరార్జీ ఢిల్లీ పిలిపించారు. "కిసాన్ ర్యాలీలో" పాల్గొనరాదని వారించారు. ప్రధానమంత్రిగాని, ముఖ్యమంత్రిగాని కావటం కేవలం యాదృచ్ఛికమని, తాను తొలుత రైతునని శర్మాతే ఈ పదవులన్నీనూ అని, రైతులతో తన సంబంధాలను దేనికి పణంగా పెట్టనని. దేనిని లెక్కచెయ్యనని నిర్మొహమాటంగా మొరార్జికి సమాధానమిచ్చినవీరోచితుడు దేవీలాల్. దానికి ఫలితంగా ముఖ్యమంత్రి పదవి ఆనాడు ఆయన కోల్పోయాడు. అయితే అందుకు ఆయన చింతించలేదు.

దేవీలాల్ రాజకీయంగా రాజీవ్ గాంధీకి, కాంగ్రెసుకు ప్రత్యర్థి. ఆ కారణంగా రాజీవ్‌గాంధీ, దేవీలాల్ ప్రభుత్వాన్నిపడగొట్టడానికి ప్రయత్నం చెయ్యటం సర్వసహజం. అందులో భజన్‌లాల్ ఉండనేవున్నాడు. ప్రజలు కావాలంటే దేవీలాల్ ప్రభుత్వాన్ని తాను మూడునెలలో గద్దెదించగలనని భజన్‌లాల్ ప్రకటనలు చేస్తూనేవున్నాడు. దేవీలాల్ అనుయాయులైన కొనసపట్యులను పార్టీ మార్పించే ప్రకటన తన ప్రభుత్వంలోని మంత్రి భజన్‌లాల్ చేస్తున్న, పార్టీ మార్పిడి బిల్లుపెట్టిన ప్రధానమంత్రిరాజీవ్‌గాంధీ కిష్టపడటం లేదు. ఈ నేపథ్యంలో దేవీలాల్ ప్రతిపక్ష నాయకుల పదవ్ను నిర్వహించి రాజీవ్‌గాంధీతో తలపడటం కొరివితో తలగోక్కోవటమే కాని సంఘర్షణప్రియ మనస్తత్వం కలిగిన దేవీలాల్‌కు ఇది శిక్షకాదు.

దేవీలాల్ నాలుగు నెలల పాలనలో ప్రకారణతో పాటు విమర్శలకు, ఆరోపణలకు కూడా గురయ్యాడు. దేవీలాల్ తన తర్వాత ముఖ్యమంత్రి పదవిని తన పెద్ద కుమారుడు ఓమ్‌ప్రకాశ్ చౌటాలాకు కట్టపెట్టే ప్రయత్నం చేస్తున్నాడని ఒక ఆరోపణ. అయితే ఓమ్ ప్రకాశ్ దేవీలాల్ కుమారుడుగా మాత్రమే ప్రసిద్ధి చెందలేదు. గత పంజాబ్ పంచవర్షాలుగా అతను రాజకీయాలలో వున్నాడు. తండ్రికి ఎన్నో పాడ్డ ఉద్యమాలలో, రాజకీయతంత్రంలో చేదోడువాదోడుగా వున్నాడు. తన కుమారుడుగా కాకుండా, రాజకీయ సామర్థ్యం కారణంగానే ఐహంగుణ తన కుమారుడని హర్యానా లోక్‌దళ్ అధ్యక్షుడ్డి చేస్తారని దేవీలాల్ వాదన. ఓమ్‌ప్రకాశ్ విషయమై కాంగ్రెసు నాయకులు దేవీలాల్‌పై చేసే ఆరోపణలను ప్రజలు విశ్వసించటంలేదు. ఓమ్ ప్రకాశ్ రాజ్యసభ సభ్యుడుగా, రాష్ట్ర లోక్‌దళ్ పార్టీ అధ్యక్షుడిగా, రాజకీయ వ్యవహారాలలో దేవీలాల్ కంటే రెండడుగులు ముందే వున్నాడు. రెండవ కుమారుడు రంజిత్‌సింగ్ మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెసుమంత్రి జగదీశ్ నెహ్రూపై పోటీ విమోచక వర్గం నుండి ఓడించాడు. దేవీలాల్ ఒక్కరోజు కూడా తన కుమారునికి ప్రచారం చెయ్యటానికి రాలేదు.

దేవీలాల్ మూడో కుమారుడు ప్రతాప్‌సింగ్, గత పదేళ్ళుగా కాంగ్రెసులో పలు అనేక పార్టీలలో వున్నాడు. తండ్రిని ఎన్నో సార్లు విమర్శించాడు. అయితే అతనిని దేవీలాల్ ద్రవ్యరాశి ఒక కార్పొరేషన్ అధ్యక్షుడ్డి చేసాడు. ఈ కారణంగా దేవీలాల్ చాలా మంది విమర్శలకు గురయ్యాడు.

ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకుంటే దేవీలాల్ చాలా జాగ్రత్తగా వ్యవహరించవలసి వుంది. కుచి తుచి అడుగు వేయవలసి వుంది. ఆయన జాతీయ రాజకీయాలపై దృష్టిసారిస్తే రాష్ట్రంలో అధికారం చేజారే ప్రమాదమున్నది, ఈ విషయంలో దేవీలాల్, యన్. టి. రామారావు, రామకృష్ణ హెగ్డేల నుండి కొన్ని పాఠాలు నేర్చుకోవలసివుంది. లేకుంటే దేవీలాల్‌అనుకున్న లక్ష్యాలను సాధించలేడు.

డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

శ్రీ రీగన్ విధానాల ప్రభావం

ఈ మధ్యనే పాశ్చాత్యదేశాలలో షేర్ బజారులు లేదా స్టాక్ ఎక్స్ఛేంజిలు బాగా దెబ్బతిన్నాయి. అంటే, కంపెనీల షేరులు లేదా వాటాల ధరలు విపరీతంగా పడ్డాయన్నమాట. ప్రస్తుతం వ్యాపారంలో పారిశ్రామికోత్పత్తిలో అగ్రస్థానాన్ని ఆక్రమిస్తున్న జపాన్‌లో కూడా ఈ పరిణామం యొక్క ప్రభావాలు బయటపడ్డాయి. అంతర్జాతీయ వాణిజ్య కేంద్రాలుగా వెలుగుతున్న హాంకాంగ్, సింగపూర్‌లలోనూ చెడు పరిణామాలు స్పష్టంగా తల ఎత్తుతున్నాయని వార్తలు తెలుపుతున్నాయి. ఏ విధంగా చూసినా ప్రపంచంలోని దేశాలకి అన్నిటికీ అమెరికా సంయుక్త రాష్ట్రాలే నమూనాగా ఉంటోంది. [మాటలలో ఈ వాస్తవాన్ని అంగీకరించనివారు సయితం చేతలలో అదే చేస్తూ ఉంటారు.] అక్కడ కొన్ని దశాబ్దాలకింద పెద్ద ఎత్తున ఆర్థిక మాంద్యం ఏర్పడింది. ఆ సందర్భంలో ఫ్రాంక్‌లిన్‌డెలానో రూజ్‌వెల్ట్ అనుసరించిన విధానాలే అ. సం. రా. ని మళ్ళీ అత్యున్నత స్థాయికి తీసుకు వెళ్ళగలిగాయని ఆర్థికవేత్తలు చెబుతూ ఉంటారు. కొన్ని సంవత్సరాలుగా ఆదేశంలో (శ్రీ రోనాల్డ్‌రీగన్ అధ్యక్షుడు అయినప్పటినుంచీ) రూస్‌వెల్ట్ రకం ఉదారమయిన విధానాలు పోయి సంకుచిత దృష్టితో రూపొందించుకున్న విధానాలు అమలులోకి వస్తున్నట్లు ఎక్కువమంది వ్యాఖ్యాతలు అంటూ ఉంటారు.

శ్రీ రీగన్ ప్రజల సంక్షేమం కోసం ఉద్దేశించబడిన వ్యయాలు మితిమీరిపోతున్నాయని వాటిని తగ్గించివేశారు. అయితే,ఆయన రక్షణమీద అత్యధికంగా కర్చుచేయిస్తున్నారు. మొత్తంమీద అ. సం. రా. లో బడ్జెట్ లోటులు ఆకాశాన్ని అంటుతున్నాయి. శ్రీ రీగన్‌ని సమర్థించేవారు ఈ పరిణామం విషయమయి ఆందోళన అనవసరం అని వాదిస్తూ వచ్చారు. [చీనాలో, రష్యాలో ఇంకా ఇతర దేశాలు కొన్నిటిలో కూడా వాణిజ్యంలో పెత్తనం అంతా ప్రభుత్వానిదే ఉండనక్కర లేదన్న మాటలు వినపడటంతో శ్రీ రీగన్, శ్రీమతి థాచర్ వంటి వారి పలుకుబడి పెరిగినదనవచ్చు.] మొన్నటి మార్పులలో ధోరణులు హఠాత్తుగా మారుతున్నాయి. అ. సం. రా. ద్రవ్యం అయిన డాలరుకి శ్రీ రీగన్ విధానాలు దెబ్బతీస్తున్నాయనీ, దాని మారకం రేటు పడిపోతోందనీ, దాని ఫలితంగా వచ్చే కొన్ని పరిణామాలలో షేరుల వెలలు పడటం ఒకటి. అని నిపుణులు అంటున్నారు. షేరుల ధరలు పడితే పారిశ్రామిక వ్యవస్థమీద అపనమ్మకం కలిగినట్లే, అని ఇటువంటివారి వాదం. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ బాగా పెంపొందిన సమాజంలో మార్పులకి తట్టుకునే శక్తి వాటిలోనే ఇమిడి ఉంటుంది. నియంతృత్వాలకి ఇటువంటి బలం ఉండకపోవచ్చు. శ్రీ రీగన్ పరిపాలన అ. సం. రా. చరిత్రలో ఒక ముఖ్యమయిన ఘట్టంగా నిలవకపోయినప్పటికీ వ్యక్తి స్వాతంత్ర్యం యొక్క ప్రాధాన్యం బాగా తెలియటానికి మరొక అవకాశం కలుగుతోంది.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకుటకి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాది
సంపాదకుడు: 1938-1972

ఎర్షాద్‌కి ఎసరు

బంగ్లాదేశ్‌లో ఎర్షాద్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాల ఆందోళన చినికి చినికి గాలివానగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. శ్రీ ఎర్షాద్‌ని గద్దెదించే ఏకైక లక్ష్యంతో రెండు ప్రధాన ప్రతిపక్ష కూటములు సన్నిహితమవుతున్నాయి. నవంబరు 10వ తేదీన "ఢాకా ముట్టడి"కి అవి సమాయత్తం అవుతున్నాయి. ఈ పరిణామాలు జనరల్ ఎర్షాద్‌ను చికాకు పరచటం సహజం. ప్రతిపక్షాల ఉద్యమాన్ని ఆయన ఇంతవరకు మొత్తంమీద అదుపులోనే ఉంచగలిగినా ఇకమీదట అది మరింత తీవ్ర రూపం ధరించవచ్చునని శ్రీ ఎర్షాద్ కూడా భావిస్తున్నట్లు తోస్తుంది. అందువల్లనే కావచ్చు దేశ వ్యాప్తంగా వెయ్యి మందికి పైగా రాజకీయ నాయకులను అప్పుడే అరెస్టు చేయించి నిర్బంధంలో ఉంచారు.

జనరల్ ఎర్షాద్ అధికారాన్ని కైవసం చేసుకున్న తరువాత పార్లమెంటుకు ఎన్నికలు జరిపిస్తామని చేసిన వాగ్దానం చేశారుగాని, ఆ వాగ్దానం అమలును ఏదో మిషతో చాలాకాలం వాయిదా వేస్తూ వచ్చారు. చివరకు సైనిక శాసనాన్ని ఎత్తి వేయకుండానే ఎన్నికలు జరుపుతున్నట్లు ప్రకటించారు. శ్రీమతి హసీనా వజెద్ నాయకత్వంలోని ప్రతిపక్ష కూటమిని మాయమాటలతో బుట్టలో వేసుకుని ఎన్నికలు జరిపించారు. ఎన్నికలలో పెద్దపెట్టున అక్రమాలు చేయించి తమ పార్టీకి మెజారిటీ వచ్చేట్లు చూచుకున్నారు. శ్రీమతి వజెద్ జరిగిన మోసాన్ని గ్రహించి, ఎర్షాద్ పదవీచ్యుతికై మళ్లీ ఉద్యమం ప్రారంభించారు. శ్రీమతి ఖలీదా జియా నాయకత్వంలోని ప్రతిపక్ష కూటమి ఎన్నికలలో పాల్గొనలేదు సరికదా ఎర్షాద్ ప్రభుత్వ వ్యతిరేకోద్యమాన్ని కొనసాగిస్తూ వచ్చింది. రెండు ప్రతిపక్ష కూటముల మధ్య సయోధ్య ఇదివరలో లోపించినా, ఇప్పుడు పెంపొందుతున్నట్లు వార్తలు సూచిస్తున్నాయి. శ్రీమతి హసీనా వజెద్, శ్రీమతి ఖలీదా జియా ఇటీవల రెండు మూడుసార్లు సమావేశమయి చర్చలుజరిపినట్లు వార్తలు వెలువడ్డాయి. వీరి సమావేశం ఒకటి ఢాకాలోని భారతహైకమీషనర్ ఇంట్లో జరిగిందట. ఇది కాకతాళీయంగా జరిగిన సమావేశమేననీ, ఇందులో భారత హైకమీషనర్ ప్రమేయం లేదని ఆశించాలి.

క్రీడాస్ఫూర్తి ఉన్నవాడు
క్రికెట్ భాస్కరుడు
మన గవాస్కరుడు
మరచిపోలేని ఆటగాడు

ఒకరోజు పాటలో
ఒక్కశతకం కూడా లేదన్నారు
ఓడిదుడుకులకు తట్టుకోని ఆ
ఒక్కటీ కొట్టి ఒడ్డుకు వచ్చారు!

రికార్డులన్నీ ఈయనవే
రిటీలకు రిటర్డ్‌లకు గురువీయనే
నిత్యక్రీడా ప్రపూర్ణుడు
నిరతం మార్గదర్శకుడు!

— శ్రీరమేశ

(గత సంచిక తరువాయి)

ప్రేమవాదిరం

మెర్పూడి రాజ్యలక్ష్మీదేవి

87 "మీడు... మీడు. అంతగా ఆత్మావలోకనంలో మునిగిపోతే... పక్కనే వున్న యీ అభాగ్యుడు ఏమైపోతాడు...?" పూపిరి దిగబట్టాడు వాసు.

"మీ మాటలు నాకర్థంకావడంలేదు"

"అర్థం కాకపోవడానికి నేనేమి సంస్కృతం మాట్లాడటంలేదే...!

"అంతకన్నా స్పష్టంగా చెప్పలేవా... అర్థమయ్యేలా...!"

"ఎలా...! ఎలా...?" తం నవరించుకున్నాడు వాసు. గుటకలు మింగాడు. కాలర్ సవరించుకున్నాడు.

వాసు అవస్థచూసి తనలో తానే నవ్వుకుంది సరిత.

"మీడు... నన్ను..." అనేవరికి గుండె గొంతులోకి ఎగిరివచ్చినట్లయింది. "మనమిద్దరం..." అంటూ ఆగిపోయాడు వాసు. అతడి మొహంనిండా చమటలు పట్టేసాయి. రుమాలు తీసి మొహం రుదుచుకున్నాడు.

మరి నవ్వు ఆగక పక్కున పైకే నవ్వేసింది సరిత.

"మధ్యలో ఆగిపోయారేం...! మీడు. నన్ను దాస్ ఏమిటి? మనమిద్దరం దాస్ ఏమిటి...? వూహించుకోవడానికి నాకంత తెలివితేటలు లేవు దాటూ...! ఆ చెప్పేదేదో కాస్త స్పష్టంగా తెలిసేలా చెప్పండి..."

సరిత నవ్వేవరికి వున్న కాస్త ధైర్యం దిగజారిపోయింది వాసుకి.

"అబ్బే- ఏంలేదు... మరోసారి చెపుతాను." అన్నాడు మరోమాడు మొహం రుమాలుతో రుదుచుకుంటూ.

సరిత ఇంటిముందు ఆటో ఆగింది.

సరిత దిగి, "మీడూ దిగండి. లోపలికి వచ్చి కాఫీ తీసుకుని వెడుదురుగాని" అంది.

"అబ్బే... ఎందుకండీ...! ఆటోని వంపించేస్తే మరి దొరకదు. వెళ్ళిపోతాను" అన్నాడు వాసు.

"వుండమనండి అయిదునిముషాలు. ప్లాస్క్‌లో రెడీగా వుంది. తాగి వెడుదుడుగాని."

సరిత మాట మరి కాదనలేకపోయాడు వాసు.

"ఒక్క అయిదు నిముషాలు వుండవోయ్... ఇప్పుడే వస్తాను" అంటూ సరితని అనుసరించాడు వాసు.

"వేగం వచ్చేయండి" వెనుకనుంచి కేకేసాడు ఆటో డ్రైవరు.

"అలాగే...!" అంటూ ముందుకు నడిచాడు వాసు.

గది తాళంతీసి లోపలికి వెళ్ళింది సరిత.

లైటు, ఫాను వేసి, "కూర్చోండి, ఇప్పుడే కాఫీ తెస్తాను" అంటూ వంటింట్లోకి వెళ్ళింది సరిత.

వాసు సోఫాలో కూర్చుని టీపాయ్‌మీద వున్న సన్‌డే మాసపత్రిక తీసి పేజీలు తిరగవేయసాగాడు.

రెండు కప్పుల్లో కాఫీతెచ్చి ఒక కప్పు వాసుకి యిచ్చి మరొకటి తను తీసుకుని వాసుకి ఎదుటగా వున్న సోఫాలో కూర్చుని కాఫీ తాగసాగింది సరిత.

సన్‌డే టీపాయ్‌మీద పడేసాడు వాసు.

"కాఫీ చాలా బాగుంది" ఒక గుక్క తాగి అన్నాడు వాసు.

"ఎప్పుడూ చేసినట్లే చేసాను." చిలిపిగా నవ్వుతూ అతడి కళ్ళలోకి చూసింది సరిత.

వాసు తడబడ్డాడు.

"నాకు... ఎప్పటికన్నా బాగుంది" చూపు మరల్చుకుని కాఫీ కప్పుపేపే చూస్తూ అన్నాడు.

మనస్సులో మాట చెప్పలేకపోతున్న అతడిని చూస్తుంటే సరితకి జాలివేసింది.

"మీది పనివాడి మనస్తత్వం."

"అంటే...!" దిగ్భ్రమపోయి చూసాడు వాసు. "నేను మీకంటికి పనివాడిలా కనిపిస్తున్నానా...?"

"మీడు కాదు... మీ మనస్సు" అంటూ నవ్వింది సరిత.

సరిత అలా అన్నందుకు సిగ్గుపడ్డ వాసు తం వంచుకుని మౌనంగా కాఫీ తాగసాగాడు.

అమాయకంగా లేతగా వున్న వాసుని చూస్తూ కాఫీ తాగింది సరిత.

ఖాళీ కప్పు టీపాయ్‌మీద పెట్టి లేచాడు వాసు.

"ఇంక వెడతాను- ఆలస్యం అయితే ఆటో ఎదురుచూస్తోంది. ఆలస్యమైతే గొడవ చేస్తాడు డ్రైవరు"

తన కప్పు కూడా టీపాయ్‌మీదపెట్టి లేచింది సరిత.

వాసుకి దగ్గరగా వెళ్ళింది.

అతడి కళ్ళలోకి లోతుగా చూస్తూ... "ఐ లవ్ యూ... వాసూ...!" అంది నెమ్మదిగా.

"ఐ- టూ...!" అంటూ గొణిగాడు వాసు,

"మీ అమ్మగారితో చెప్పండి."

"రేపే- చెపుతాను."

"థ్యాంక్యూ...!"

"నేనే చెప్పాలి మీకు థాంక్స్"- ఇందాకటినుంచీ తను చెప్పలేకపోతున్న విషయాన్ని సరిత చెప్పేసినందుకు అతడికెంతో ఆనందంగా వుంది.

"రేపు బ్రూడ్డుకే వస్తాను. మిమ్మల్ని మాయింటికి తీసుకువెళ్ళడానికి రెడీగా వుంటాడుగా...!" అన్నాడు వాసు.

"ఊ..."

"సుప్రభాతం వందగ భోజనం. సాయంత్రం పిక్చర్ ప్రోగ్రాం. ఆ తరువాత నేను మిమ్మల్ని దిగవెడతాను!"

"ఓ-కె" అంది సరిత.

"గుడ్-నైట్- స్వీట్ డ్రీమ్స్..." అంటూ విష్ చేసి వెళ్ళిపోయాడు వాసు.

(ఇంకా వుంది)

బార్యాబర్తల రాజకీయం

రాజస్థాన్ గవర్నర్‌గా ఉండిన శ్రీ వసంతదాదా పాటిల్ కర్ణాటక మహారాష్ట్రలపైనే ఉన్నట్లు రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. మహారాష్ట్రముఖ్యమంత్రి శ్రీ ఎస్.బి. శరద్‌పవార్ గద్దెదించడం కోసం శ్రీ దాదా విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లుఎన్నో పత్రికలు రాస్తున్నాయి.

తమాషా ఏమిటంటే శ్రీ దాదా అర్ధాంగి శ్రీమతి శాలిని పాటిల్ తమ భర్తను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. "అయనకు రిటైరయ్యే వయస్సు వచ్చింది.నడవలేరు. చూపు సరిగా లేదు. పైగా వినిపించదుకూడా, ఈ వర్షిష్ఠరుల్లో రాజకీయం గొడవ అయన కెందుకు?"అని శ్రీమతి శాలిని బహిరంగంగానే తిడుతున్నారు.

పోతే మహారాష్ట్రలో జరియా మారగా అభివర్ణించబడుతున్న శ్రీమతి శాలిని వయస్సు అడ్డుపడుటకు చేరువలోనే ఉంది. మరి ఆవిడ చెప్పిన మాటలు ఆవిడకు వర్తించవా అని కొందరు అడుగుతున్నారు...

— మనోరమ

లేఖలు

ప్రజలే దేవుళ్ళట!

అయ్యా, ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారు ప్రజా వ్యతిరేకమైన పనులు చేస్తూ, ఒకసారి తనకంటే గొప్ప లెఫ్టిస్ట్ ఎవరూ లేరనడం, మరొకసారి ప్రజలే నా దేవతలు, వారి సంక్షేమమే నా ధ్యేయం అని అనడం హాస్యాస్పదంగా వుంది. చాలా సంవత్సరాలు కాంగ్రెస్ పరిపాలన పేద ప్రజలకు ఏమీ ఒరగబెట్టింది లేక విసిగిన ప్రజలు తెలుగుదేశం ప్రభుత్వంపై ఆశలు పెంచుకున్నారు. కాని వారిని అణగద్రొక్కుచున్నది. గళ్ళుంపై జరుగుతున్న దౌర్జన్యాలు దీనికి ఒక ఉదాహరణ. రామారావుగారు ప్రజలకు వాగ్దానాలుమాత్రమేచేస్తున్నారు గాని స్వచ్ఛమైనపరిపాలన అందించడం లేదు.

బి. సుదర్శన్, 2-6-5, శివరావు పేట, కీమవరం-534202.

తేదీ మార్చాలి

అయ్యా, నిరుద్యోగ సమస్య పెరుగుతున్నదని ప్రతి ధారావీయ పార్టుడికి తెలుసు కాని సమస్యను తీర్చివిడ్డ వలయునని ఏడక్కడ వారైన తోచ్చరుట లేదు. ఎందువలన అనగా బ్యాంకింగ్ వారు ప్రచురించిన స్టేట్‌బ్యాంక్‌యొక్క ఆఫీసర్ పరీక్ష 21-2-1988న వ్రాత పరీక్ష రోజు స్టేప్ సెంక్షన్ కమిషన్ అదేరోజున యు. డి. సి వ్రాత పరీక్ష రోజుగా ప్రకటించినది. ఇది ప్రతీ నిరుద్యోగికి పరీక్షకు హాజరు కావలయునని ఆర్తత, కావున ఉద్యోగము లేకపోయిన పరీక్షకు హాజరయి సంతోషపడును. కావున ఎస్. ఎస్. సి. వారు తేదీని మార్చుకొని వెంటనే సరికం ద్వారా తెలియపరచవలెను.

టి. రవి, టి. సుబ్బారావు కుమారుడు మెయిన్‌రోడ్, వీకటిపెంట-761010

వెలగటంలేదు

అయ్యా, మా మైలవరం పట్టణంలో రామాంజనేయస్వామి వారి దీపాలు వెలగటంలేదు. దీని వలన ఎన్నో యాక్సిడెంట్స్ జరుగుచున్నవి. ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు.

కె.ఎస్.కె.శేఖర్‌బాబు, 8-9రామాలయంవీధి, మైలవరం.

ఉత్తరకాండ

సర్గ 59

పూడు శ్చకార శత్రాజ్యం
ధర్మేణ మహతా వృతః
ప్రతిష్ఠానే పురవరే
కారాజ్యే మహాయశాః 19

తండ్రి అవధానికి పాత్రుడై పూడుసు కాశీరాజ్య రాజధానియయిన ప్రతిష్ఠాన పురపందుండి ధర్మ పద్ధతిని రాజ్యం చేసి ధర్మస్థాపనపరుగా గొప్ప పేరు పొందాడు.

యదుస్తు జనయామాస
యాదవానాన్ సహస్రశః
పురే క్రౌంచవనే దుర్గే
రాజవంశ బహిష్కృతః 20

యదువు క్రౌంచవన నగరంలో అంటూ రాజ వంశానికి దూరమై లెక్కకు మిక్కిలిగా కొడుకులను కన్నాడు. అందరూ రాక్షస ప్రకృతులే!

పితరూ శనసా ముక్తః
కాపోర్వర్గో యయాతినా
ధారితః క్షత్రధర్మేణ
యం నిమిశ్య క్షమేన చ 21

ఇలా తండ్రినివల్ల వచ్చిన శాపమును యయాతి క్షత్రియ ధర్మాన్ని అనుసరించి భరించాడు. అలా ఋషిశాపమును విను సహించలేకపోయాడు.

ఏతత్తే సర్వ మాఖ్యాతం
దర్శనం సర్వకారిణాం
అనువర్తా మహే సౌమ్య!
దోషో నస్యాద్వ్యథా స్యనే 22

కర్తవ్యమును పరిపాలన ధర్మానికి కట్టుబడి ఉన్న వ్యక్తి అతరించాలి. ఆ అనుశాసనమును మనం అనుసరించాలి. అలా చెయ్యక నన్నుపు ద్రాహ్మణ శాపానికి గురి అయారు. మనం అలాటి దోషానికి లక్ష్యం కాకూడదు.

ఇతి కథయతి రామే
చంద్రయుగ్యాననేద
ప్రవిరళ తరధారం
వ్యోమ జజ్ఞే తదానీం
అదుణకిరణ రక్తా
దిగ్వధూ వైవ పూర్వా
కనుమరస విముక్తం
వస్త్ర మా గుంఠితేవ 23

చంద్రముఖుడైన రామచంద్రుడు ఇలా చెప్తూ ఉండగా గగనతలంనా చుక్కలు వల్పగా కనిపించాయి. తూర్పు దిక్కు కుంకుమరసం తడిసి ఆరవేసిన దీర కప్పుపన్నట్టు తొలిసంధ్య కెంపాయరో దర్శనీయ అయింది.

— : ఇది 59-సర్గ :—

(సశేషం)

అబ్బబ్బ! ఇంత చిక్కయితే ఎలాగమ్మా? (ఫొటో: ఎం.వి. మోహనరావు)

విశ్వనాథవారి భ్రమరవాసిని

(ఒక పరిశీలనము)

రచన : శ్రీపతి కాశీనాథుని సుబర్చలాదేవి

ప్రచురణ : 1. రచయిత్రి సెర- 72/2 ఆర్. టి. మునిసిపల్ కాలనీ, మలక్‌పేట-హైదరాబాద్-36

2. రేడియన్ హౌస్-నారాయణగూడ-హైదరాబాద్.

3. విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, విజ్ఞానభవన్, 4-1-435- బ్యాంక్ స్ట్రీట్ - హైదరాబాద్ - 1.

వెల : రు. 40/-

"వేయి పడగలు" నవలారచనలో అరుదైన నవలాయుగమున నిష్టస్థానం గడించుకున్న శ్రీ విశ్వనాథ సత్యనారాయణ నవల "భ్రమరవాసిని" కాశ్మీర రాజు చరిత్రమునందంపించినది.

సాప్లాద్భ్రామరీదేవి-అని ఒకప్పుడు నారాయణదాసుగారు నాకు వివరించిన శ్రీదేవిఅంతర్మథరత్వానికి ఈ నవల వ్యాఖ్యఅనినాకు తోచింది. భ్రమరానాదరూపిణి "హ్రీం" కాత శబ్దమూర్తిఅయె శ్రీదేవి సంపదకూ సౌందర్యానికీ దేవీరూపం. దేవీప్రియమునందు పరాశక్తి శ్రీదేవి. లక్ష్మీమూర్తి ఆ దేవి అనుగ్రహానికి మార్గదర్శి "హ్రీం" వంటాక్షరి యీ "హ్రీంచేర్చి ప్రణవపూర్వకంగా జపిస్తే శాక్తేయాను గ్రహం సంపూర్ణంగా సిద్ధిస్తుంది. రణాదిత్యుని కొలిజన్మ అట్టిది. దాని ఫలం రణాదిత్య జన్మలో అనుభూతం. స్వాత్మిక విషయం భావపరిణామానికి మూలబీజం. అది శ్రీ రామకృష్ణ పరమహంస జీవితాన్ని విమర్శిస్తే అవగతమవుతుంది. ఈ విషయాన్ని మననుచందుంచుకుని విశ్వనాథుడు ఈ నవలను సంతరించునట్లు చెప్పవచ్చు. దీనికి శ్రీమల్ల సుబర్చల పరిశీలనం సమగ్ర వ్యాఖ్యాకర్తలో ఒకరైన (జనస్వామిగారన్నట్లు) సామాన్యస్థానాన్నివాటిస్థాయికెక్కిన అదుగు స్థానదారికి స్థాయిగానైన విశ్వనాథ హృదయాన్ని చూపుతుందని అనుకున్నాను.

శ్రీపతిసుబర్చలాక్తేయతత్వపరిశీలనకి ప్రదర్శించిన శ్రీవిద్యారహస్యదర్శ అమె మను హృదయ పరినాత శక్తికి సుజ్ఞి దర్శనముగా మెదుగులు చూపిందని భావించాను.

ఏ గ్రంథమైనా ఇలా పరిశీలించారి అన్నట్టు సుబర్చల తన పరిశీలనలో భావి పరిశీలకులకు మార్గదర్శిని అయిందనీ ఇలాగే నేటి తాత్విక గ్రంథాలను పరిశీలించి ఆంధ్ర వాఙ్మయానికి ఉదాత్తాంశకారాలను సంతరించాలని అభినందిస్తూ ఆశిస్తున్నాను.

త్యాగరాజ గీతావళి

రచన : డా॥ చిట్టిబొట్ల భరద్వాజ శర్మ, బి. కోడూరు- నంద్యాల తాలూకా కర్నూలు జిల్లా

వెల : రూ. 1-50

58 గీతాలలో త్యాగయ్యగారిని స్తుతించడం త్యాగరాజ గీతావళి హృదయం. రచయిత ఉద్దేశం సాధుభక్తితో ప్రతిగీతంలోనూ ప్రస్ఫుటమౌతూంది మెచ్చవచ్చు. త్యాగయ్యగారి జన్మనిజిని చెప్పిన గీతములో నెల ఏదో చెప్పలేదు. రాగాలు ఎక్కువ సంఖ్యలో ప్రసిద్ధములే. గీతాలలోఉన్న పదాలు మాత్రం కొన్ని ఊతపదాలుగానే ఉన్నాయిగాని నిండుగా అర్థం ఇచ్చేవిగా లేవు.

త్యాగయ్యగారిని రాజా! అని పలు గీతాల్లో సంబోధించడం కనిపిస్తూన్నది. దీనికి అర్థంఏమిటో నాకు తట్టలేదు.

గంధసమీక్ష

వరిగమపద్ధ నీరాజనం- అని ఒక గీతం ఆరంభం- అర్థం ఏమిటో? ఈ గీతానికి రాగం "షణ్ముఖప్రియ- గీతంలోని వదకల్పన నీరసంగా ఉందని అనవలసి వస్తూంది,

పంతువరాళి? పంతువరాళి? ఇలాటి ముద్రారాక్షసాలు విజంగా రాక్షసుల్లాగే ఈ "గీతావళి"లో దర్శనం ఇస్తూ గ్రంథగౌరవాన్ని మింగివేశాయి.

"రఘువరసదనం నీ హృదయం? అంటే అర్థమేమిటి?

వరవ్యతిరాగ గీతంలో "చెంగిన వద్దుణడీ! రాజమహేశా?- అంటే, భక్తిపేడు- కవితాశక్తిపేడు. తగినవారిచే దిద్దించుకుని ముద్రించవలసింది.

"విజయాశీస్సులు" పలికిన "కవి" గారి సీసపద్యాలూ విరూపంగానే ఉన్నాయి.

"నాదశమున నిలువుమురా"

"మానవ రాగములో" రాగధరా అనురాగధరా ఇలా ఉన్న గీతాలు అనదానికీ, వినడానికీన్నీ సముచితంగా ఉన్నాయి.

సద్గురు స్తుతి

రచయిత : శ్రీ భట్టిప్రోలు వెంకట రమణరావు. హౌస్ నెం : నీ 5 "మెహర్. నిలయమ్", స్టేట్ బ్యాంక్ కాలనీ -2. విజయవాడ - 10

వెల : భగవంతునియందు ఎట్టి కోరికలు లేని పరిశుద్ధ ప్రేమమాత్రమే.

ఈ గ్రంథం మెహర్ బాబాగారి దివ్యపాదపద్మములకు అంకితం.

రచయిత చిన్నాన్నగారైన బాలాత్రిపురసుందరరావుగారిసంగ్రహ జీవిత చరిత్ర.

ఈ సుందరరావుగారు "బాబా" గారి కొలువులో తయారైన పరిపూర్ణ పంచ సద్గురువులలో ఒకరు, ప్రస్తుతం కీర్తిశేషులు.

"అత్యుత్కృష్టైః పుణ్య పాపైః
ఇహైవ ఫలముద్యతే"

మితిమీరిన పుణ్యపాప కర్మల ఫలం ఇక్కడే అనుభవించవలసి ఉంటుంది.

"నాభుక్తం క్షీయతే కర్మకల్ప
(జన్మ) కోటి శతైరపి"-

ఎన్ని వందల జన్మనెత్తినా అనుభవించని కర్మ నాశం కాదు"

ఋషులు, ఋషుల వంటి వారు అనిన మాటలివి. "మీరు అన్నియు అనుభవించ వచ్చును. కాని దేనికిని దానిన కారాదు." "నీవు ఆ దుర్దశపడకు. సంతోషముగా నుండుము. అన్నియు దైవేచ్ఛ ప్రకారము జరుగుగను. భగవంతుడు తనను నమ్మిన వారిని విడిచి పెట్టడు. కర్మచేయు ఉద్దేశమును బట్టి దాని ఫలితముండును. మెహర్బాబా (సూక్తులు కొన్ని)

భగవంతుడే ప్రతి జీవునికి గమ్యస్థానమైన పరమాత్మను చేర్చుటకే ఈ సృష్టిని సడుపుచు అన్ని యు చేయుచున్నాడు. కనుక ఎవరును ఏదియు తప్పించలేరురా! (సద్గురు సుందరరావు హెచ్చరిక.)

రచయిత మున్ముందుషిర్డీ సాయిబాబా భక్తుడు. తదుపరి మెహర్బాబా భక్తుడు. ఈయన చిన్నన్న సుందరరావు అతి లోక వ్యక్తిగా ఈ గ్రంథమందు దర్శనమిస్తాడు. ఆయన అనుభవించిన కష్టాలు రచయితకు జ్ఞానసూత్రాలయాయని ఈ గ్రంథంవల్ల గ్రహించవచ్చు.

"నీకు దగ్గరగా నున్న భగవంతుని కొరకు ఆ దుర్దా ఏం దు కూ ఎప్పుడో ఒకప్పుడు ఆయనే బయట పడతాడుగా! ఈ మాట చిన్నన్న చెప్పిన జ్ఞానసూత్రం. దీనితో రచయితకి శాంతి, తృప్తి కలిగినవి.

జిల్లెళ్ళమూడి మాతృశ్రీని గూర్చి రచయిత తెలిపిన విషయంకూడాపంతిరదగినదే. మెహర్బాబా ఆ మూర్తిలో ఉన్నారని చిన్నన్న ఉపదేశం.

ఒక దివ్య సాధకుని జీవిత విశేషాలు అందరూ ఓపికగా చదివి తెలుసుకొనడమురోదోషంలేదు కదా!

ఆళవందారు స్తోత్రము

మూల రచయిత : శ్రీ యామునాచార్యులు

వ్యాఖ్యాత : శ్రీ కందాళ వేంకటరామ నరసింహాచార్యులు.

ప్రకాశకులు :శ్రీ గోదాగ్రంథమాల మునుసూరు 521207 - కృష్ణాజిల్లా

వెల : రూ. 15/-

ఆళవం దార్నామముతో ప్రసిద్ధ విశిష్టాద్వైతి శ్రీ యామునాచార్యులు రచించిన విష్ణు స్తోత్రం ఇది. దీనికి "రత్న ప్రభ" అనే వ్యాఖ్యాశ్రీకందాళ వారు రచించారు.

విశిష్టాద్వైత మత ప్రవర్తకుగా పేరు పొందిన శ్రీ రామానుజులు ఈయామునాచార్యుల వారికి ఏకలవ్య శిష్యుడట!

సమస్త కళ్యాణ గుణాకరుడైన శ్రీమన్నారాయణుని శరణుగోరి వివిధ రీతుల వర్ణించే స్తోత్రం "ఆళవందారు స్తోత్రం".

మూలం 65 శ్లోకాలు. కందాళ వారి వ్యాఖ్య ప్రబంధపద్ధతిని పాటించి సార్థకనామమయింది.

"నిరాసకస్యాపి నతాప దుస్సహే
మహేశ! హేయం తవ పాదపంకజం
దుషా నిరస్తోపి శిశు స్తనంధయో
వజాయ మాతుశ్చరణే విహాపతి

సర్వేశ్వరుడవైన ఓ స్వామీ! నిరుపాధిక స్వామివై నిరవధిక స్వతంత్రుడవై ధయానముద్రుడివైన నీవు ఎవ్వరైనను నీయొక్క స్వాతంత్ర్యమును లేదా నా దోషములను కోపమును పురస్కరించుకొని నన్ను వదలదలచినను నేనుమాత్రము నీ పాదపద్మములను వదలను. పాలు త్రాగుచున్న పిల్లవాడు తన స్తనమును కొరికినపుడు తల్లి కోపముతో అతనిని విదలించినను అతడు తల్లి పాదములను వదలడుకదా!

అది కందాళవారి తాత్పర్యం. విశేషార్థ వివరణ తదుపరిపేదే చాలా ఉంది.

ఇందు మహేశపదమును విష్ణుపరముగా ప్రయోగించడం విశిష్టాద్వైత పద్ధతిగా గ్రహించాలి.

ఇందలి శ్లోకాలుచాలావరకు పరాశర భట్టర్ "గుణరత్న కోశమును" అనుకరిస్తున్నట్లు రత్నప్రభ సూచిస్తూంది.

ఆస్తికులు సాదరంగా పఠించి మూలభావంతో పాటు రత్నప్రభ వైభవాన్ని హృదయ పీఠాన భద్రపరచుకోదగిన స్తోత్రం. పరమ పవిత్రం.

యామిజాల పద్మనాభస్వామి



"అత్తగారూ జిందాబాద్"లో కళ్యాణచక్రవర్తి

నవంబర్ 5న "అత్తగారూజిందాబాద్"

లాజిక్‌గల హాస్యంతో మ్యూజిక్‌ను మేజిక్ చేసిన టానిక్ కరణీ విక్టర్స్ "అత్తగారూ జిందాబాద్" నవంబర్

సినిమా వార్తలు

5న విడుదలవుతోంది.

డాక్టర్ భానుమతీ రామకృష్ణ, కల్యాణ చక్రవర్తి, రోహిణి, సంగీత, చక్రపాణి, జె. వి. సోమయాజులు, కోట శ్రీనివాసరావు, పద్మనాభం, ఏలేశ్వరం రంగా, వై. జి. మహేంద్రన్, రత్నకుమార్, విజయకుమార్, వినోద్, మోదుమూరి సత్యం, కృష్ణవేణి, నిరాశ, సరోజ, సూర్యకళ దివ్య పాల్గొన్నారు.

కథ, తెరకథ, సంగీతం : డాక్టర్ భానుమతీ రామకృష్ణ, మాటలు : తమిడిపాటి రాధాకృష్ణ, పాటలు : నీరాజామనోజ్ఞ, డాలాది, ఛాయ : జె. సత్యనారాయణ, కూర్పు, సహకార దర్శకత్వం : వి. హరినారాయణ, దర్శకత్వం : పి. చంద్రశేఖరరెడ్డి.

— శ్రీనివాస్

నిజాం చక్కరఫ్యాక్టరీ అమ్మకానికి వర్కర్స్ సాలిడారిటీ వ్యతిరేకత

కింగనమల, నవంబరు 2: దేశంలోని అత్యంత వెనుకబడ్డ ప్రాంతంగాను, ఇథియోపియా తర్వాత ప్రపంచంలోనే అత్యల్ప వర్షపాతం గలదిగా గుర్తింపబడిన అనంతపురంజిల్లా అన్నిరంగాల లోనూ నాటి నుండి నేటిదాకా పాలకుల నిర్లక్ష్యానికి గురిఅవుతూనేవుందని, పారిశ్రామికరంగంకూడా అత్యంత వెనుకబడిన ప్రాంతంగావున్న యీ జిల్లా యందు కొద్దిపాటి పరిశ్రమలున్న హిందూపురంలో సుమారు 11సంవత్సరాల క్రితం ప్రభుత్వరంగంలో స్థాపించబడిన నిజాం షుగర్ ఫ్యాక్టరీ కర్మాగారం చెరకు పంట లేనందువల్ల, గత మూడు సంవత్సరాలుగా సరిగా నడవటంలేదని, అందువల్ల అనవసరంగా కార్మికులకు జీతాలు చెల్లించాల్సి వస్తుందనే పాలకులతో కోల్డాటి ఊపాయం ప్రకారమనంతో నిర్మించబడిన యీ ఫ్యాక్టరీని ప్రయివేటు వ్యక్తులకు అమ్మాలనీ, లేదా యితర ప్రాంతాలకు తరలించాలనే తంపు ప్రభుత్వానికున్నట్లు ఇటీవల "ప్రజా నాయకుల" ప్రకటనల ద్వారా తెలుస్తున్నదని, ప్రభుత్వానికి యిలాంటి తంపురావటం దురదృష్టకరమని వర్కర్స్ సాలిడారిటీ అనంతపురం జిల్లా కార్యదర్శి శ్రీ గోవిందరాజులు, కార్యదర్శి శ్రీ నాగరాజు ఒక సంయుక్త ప్రకటనలో విమర్శించారు.

గోడచుట్టుపై రోకటి పోటన్నట్లు పారిశ్రామికంగా ఎంతో యభివృద్ధిచేయటం మాని, వున్న ఏకైక ప్రభుత్వరంగ పరిశ్రమనుకూడా ప్రయివేటు వ్యక్తులకు అమ్మాలని లేదా యితర ప్రాంతాలకు తరలించాలని ప్రభుత్వం సంకల్పించటం అనంతపురంజిల్లా ప్రజలను తీవ్రఆందోళనకు గురిచేయటమేనని వారు అన్నారు.

ఇతర ప్రాంతాలనుండివచ్చిన ప్రయివేటు యాజమాన్యం యీ ప్రాంతంలో నిర్మించిన ఫ్యాక్టరీలు సజావుగా నడుస్తుండగా, ప్రభుత్వరంగంలోనున్న ఒకే ఒక చక్కరఫ్యాక్టరీ పక్రమంగా నడవకపోవటంచూస్తే, పారిశ్రామికీకరణపట్ల ప్రభుత్వానికున్న "శ్రద్ధ" ఏపాటిదో తేట తెల్లమవుతుందని వారు వాపోయినారు. ఈఫ్యాక్టరీకి కావలసినంత చెరకును పండించగల శక్తివున్న రైతాంగం నీటివసతి తగ్గిపోవటంవల్ల, ప్రభుత్వ నిరాదరణ వల్ల, చెరకు పండించలేని స్థితికి నెట్టబడ్డారని వారు ప్రకటనలో తెలియజేశారు.

"కేంద్ర భూగర్భజలవనరులోధనసంస్థ" యీ ప్రాంతాన్ని సర్వేచేసి, మూడు వందల అడుగులలో నీరు సమృద్ధిగా వున్నట్లు తేల్చిందని, యీ భూగర్భ జల సంపదను వెలికితీసే ప్రయత్నంచేయక ఫ్యాక్టరీని యితర ప్రాంతాలకు తరలించడమే, లేక, ప్రయివేటువారికి అమ్మాలనే ప్రభుత్వంపట్ల వర్కర్స్ సాలిడారిటీ జిల్లా కార్యదర్శి శ్రీ నాగరాజు ఒక సంయుక్త ప్రకటనలో విమర్శించారు.

కాంగ్రెస్‌పట్ల ప్రజావ్యతిరేకత అసరాగా గైకొని, శుష్కవాగ్దానంతో "గ్లిజరిన్" కన్నీళ్ళతో గద్దెకెక్కిన శ్రీ యస్టీ రామారావు తెలుగుదేశంపాలన కూడా కాంగ్రెస్ కంటె భిన్నంగా లేదని, ముఖ్యంగా రాయలసీమలోని "అనంతపురం"జిల్లాను అన్నిరంగాలలో అభివృద్ధి పరుస్తానంటూ, హిందూపురం నియోజక వర్గంనుండి ఎన్నికైన శ్రీ రామారావు, యీ ప్రాంతానికి వచ్చినప్పుడల్లా తుంగభద్రజలాన్ని తరలిస్తానంటూ వాగ్దానం చేస్తూ మరిపించటంద్వారా యీ ప్రాంత ప్రజలను మభ్యపెట్టగలంతప్ప, అచరణలోపెట్టిన దేదీ లేదని వారు తెలిపారు.

తుంగభద్రనుండి ప్రస్తుత మున్న ఎగువకాల్వకు సమాంతరంగా మరోకాల్వ త్రవ్వటంద్వారా కరువుజిల్లాలోని కళ్యాణదుర్గం, కంబదూరు, మడకశిర, పెనుకొండ, హిందూపురం, కదిరి, అలాగే చిత్తూరు జిల్లాకుకూడా నీరందించేందుకు అవకాశమందని యీ ప్రాంతవాసులు ఎన్నో వినతులద్వారా, ఆందోళనలద్వారా ప్రభుత్వానికి తెల్పినప్పటికీ, ప్రభుత్వం చలించకపోవడం పాలకవర్గాల నిర్లక్ష్యానికి నిదర్శనమని తెలియజేస్తున్నదని పారిశ్రామిక జిల్లా అధ్యక్షులు శ్రీ గోవిందరాజులు, కార్యదర్శి శ్రీ నాగరాజు సంయుక్త ప్రకటనలో విమర్శించారు.

నిజాం చక్కరఫ్యాక్టరీపట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం మార్చుకొని కేంద్ర భూగర్భ జలవనరుల శాఖ ద్వారా సగం ధరకు క్రిమి సంహారిణి మందులు సరఫరా చేస్తున్నదని తెలిపారు. మండలంలోని దాదాపు అన్నీ వరిపైర్లకు దోమపోటు తెగులు సోకినందున సగం ధరపై ఇచ్చే మందులను అదనంగా సరఫరాచేసి రైతులనుఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ మండలానికి దెబ్బలు ఎకరాలకు సరిపడ క్రిమి సంహారక మందులు వచ్చినట్లు శ్రీ దేవరావు తెలిపారు. (కం)

వరి పైరుకు దోమపోటు

నిర్మల్, నవంబరు 2 : నిర్మల్ నియోజక వర్గంలోని లక్ష్మణచాందా మండలంలో వరి పైరుకు అనూహ్యంగా దోమతెగులు సోకడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. దోమ తెగులు ఒక పొలంనుండి మరో పొలంకు త్వరితగతిన ప్రాకుతూ మండలంలోని అన్ని వరిపైర్లకు విస్తరించింది. వరికి దోమపోటు రావడం ప్రమాదకరమని ఇది సోకితే దిగుబడి 80 శాతం తగ్గిపోతుందని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. అసలే కరువులో ఉన్న ఈ ప్రాంతంలో ఈ దోమ తెగులుతో రైతులు ఆందోళన పడుతున్నారు.

ఈ దోమ తెగులు నివారణకు వ్యవసాయాధికారిలక్ష్మణచాందా మండల ఇన్‌చార్జ్ మండలాభివృద్ధి అధికారి శ్రీ దేవరావు కొన్ని నివారణోపాయాలు తెలిపారు. దోమ పోటు తగ్గిన వెంటనే దెమ్రాన్‌ను ఎకరానికి 150 మి.మి, 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకలెనని లేదా మోనుక్రోటోఫాస్ ఎకరానికి 400 మి.లీ. ను 200లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని లేదా నూవాన్ మందును ఎకరానికి 100మి.లీ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారిచేయాలని శ్రీ దేవరావు తెలిపారు.

దోమపోటు నివారణకు ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా సగం ధరకు క్రిమి సంహారిణి మందులు సరఫరా చేస్తున్నదని తెలిపారు. మండలంలోని దాదాపు అన్నీ వరిపైర్లకు దోమపోటు తెగులు సోకినందున సగం ధరపై ఇచ్చే మందులను అదనంగా సరఫరాచేసి రైతులనుఆదుకోవాలనిరైతులు కోరుతున్నారు. ఈ మండలానికి దెబ్బలు ఎకరాలకు సరిపడ క్రిమి సంహారక మందులు వచ్చినట్లు శ్రీ దేవరావు తెలిపారు. (కం)

బ్యాంకు ఖాతాదారుల సమావేశం

పిఠంగిపురం, నవంబరు 2 : పిఠంగిపురంలోని ఆంధ్రాబ్యాంకు ఖాతాదారుల సమావేశానికి ద్రాంచి మేనేజరు శ్రీ పి. ఆర్. మోహన్ అధ్యక్షత వహించాడు. ఖాతాదార్లు ఈసమావేశంలో డిమాండ్ డ్రాఫ్ట్‌లకమిషన్ అన్ని బ్యాంకులో ఒకేవిధంగా ఉండాలని, రైతులకు ఋణాలివ్వడంలో త్వరగా సహకరించాలని, కొద్దిపాటి వడ్డీకి ఋణాలు మంజూరు చేయాలని సూచించారు. (కం)

మండల సమావేశాలకు అధికారుల గైర్ హాజరు

ఆదోని, నవంబరు 2 : సమావేశం వుందని ముందుగా తెలిపినా అధికారులు సర్వసభ్య సమావేశాన్కి హాజరుకాకపోతే చూగోడు, మా సమస్యలు ఎవరికి విన్నవించు కోవాలని బైచిగేరి, బనరకోడు, వంతే కూడ్లూరు, తదితర సర్పంచులు అడిగారు. ఆదోని మండల సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ డి. దానప్ప అధ్యక్షతన జరిగింది. సమావేశంకారీకులు వివిధ అధికారులకు ముందుగా తెలిపిన సమావేశాంకు గైర్హాజరు కావటంతో సర్పంచులు ఆగ్రహం వెలిబుచ్చారు. విద్యుద్ధక్తి, రేషను కార్డులు, పట్టాలు, వ్యవసాయానికి సంబంధించిన ఎవరికి చెప్పుకోవాలని సర్పంచులు అడిగారు.

మండలాల్లో అభివృద్ధి పనులకు ప్రభుత్వం ఎలాంటి నిధులు సమకూర్చకపోతే సర్పంచులు సమావేశానికి రావలసిన అగత్యమేమంటుందని అడిగారు. ఆదోని మండలంలో శేవరం సామూహిక వ్యవసాయదావులకు మాత్రం నిధులు మంజూరు అయినట్లు, అవి మాత్రం సాగిస్తూన్నట్లు అధికారులు తెలిపారు. 1984-85లో 15;85-86లో 51. 1987-88లో 6 సామూహిక బావులు మంజూరు అయినట్లు, అవి పనులు సాగుతూన్నట్లు; 40 పైన గ్రాంటు క్రింద రోడ్డు పనులకు కొంత మొత్తం వున్నట్లు తెలిపారు.

ఇటీవల జరిగిన వరదలీల వలన టీవర్లు ఇంకా చేరలేదని దాని పరిశీలన కొన్ని ప్రాథమికపాఠశాలలుమూతపడ్డ ప్రమాదముందని సర్పంచులు ఆందోళన వెలిబుచ్చారు, జి.హోసళ్ళలో ఒక స్పెషల్ అసిస్టెంటు, పెద్ద పెండేకల్లు, సుల్తానపురంలో స్పెషల్ అసిస్టెంట్లు, దొడ్డనకేరిలో ఇద్దరు,బైచిగేరిలో 2 ఉపాధ్యాయులు చేరవలసివుందని, పెద్దతుంబళంలో ఉర్దూ టీచరును నియమించలేదని సర్పంచులు అన్నారు. బైచిగేరిసర్పంచు శ్రీ హనుమంతరెడ్డి మాట్లాడుతూ, టీచర్లు డిప్యూటేషను మీద పంపానిలేకున్నా స్కూళ్ళు మూతపడతాయని, పోలీస్టులు తర్క్తి చేయాలని జిల్లాపరిషత్ చైర్మెను కోరాలని ఆయన సూచించారు.

నాగలాపురం గ్రామంలో ఎన్నో మోరీలు పడిపోయాయని వాటి మరమ్మతు చేయుటకు గ్రామపంచాయితీలో డబ్బు లేదని, వాటిని మండల ప్రజాపరిషత్తు రిపేరుచేయాలని కవటి సర్పంచు కోరినపుడు నిధులులేవని అధికారులు తెలిపారు. హరిజనుల కింతవరకు మిగులు భూమి పంపకం జరుగలేదని బనరకోడు సర్పంచు ఆరోపించారు. తమగ్రామంలో వెటర్నరీ హాస్పిటల్ కొరత వుందని, దానిని ఏర్పాటుచేయాల్సినదిగా పాండవగల్లు సర్పంచి కోరారు. కొత్తవి ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ అనుమతి లేదని డా. లక్ష్మీరెడ్డి తెలిపారు.

ఆరిమంచి గ్రామంలో సుమారు 20 సామూహిక బావులకు ఇంతవరకు విద్యుచ్ఛక్తి సరఫరా కాలేదని గ్రామసర్పంచ్ శ్రీ తిక్కన్న చెప్పారు. అలనంద గుత్తి గ్రామంలో స్తంభాలు పాతినా హరిజనవాడకు కరెంట్ సప్లయి కాలేదని బనరకోడు సర్పంచు అన్నారు. మధ్యాహ్నం భోజన పథకం క్రింద పంపిణీ చేసిన పాత్ర సామాన్లు బాపను ఇవ్వాలని బల్లేకల్లు, గోనేహాళ, గోనబావి, హనవాళు, కడితోట, పెద్దహరివాణం, సుల్తానపురం, విరుపాపురం, మదిరె, యిడబల్లి సర్పంచులకు అధికారులు కోరారు. జి. హోసళ్ళి గ్రామంలో బోరు రిపేరుచేయాలని, రోడ్లు మరమ్మతులు పూనుకోవాలని గ్రామసర్పంచు శ్రీ వీరన్న కోరారు.ఆరిమంచి, పాండవ గల్లు,కవటి,బిసాపురం, తదితర గ్రామాలలోని స్కూలు భవనాలు కాడుతూన్నాయని వాటిని మరమ్మతు చేయాలని సర్పంచులు కోరారు. రోడ్లు, స్కూలు బిల్డింగుల మరమ్మతు కోసం వెంటనే చేయడం జరుగుతుందని పంచాయితీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు శ్రీ కె. గోవిందరెడ్డి హామీ ఇచ్చారు.

పెద్దతుంబళం గ్రామంలో ఉచితంగా స్థలం ఇవ్వడం జరిగిందని, వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించికి నివాస గృహాలు కట్టుటకు చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ శ్రీ టి. జి. తిమ్మయ్య కోరారు. (కం)



ఫున్.సి. యాక్షన్‌ప్లాన్ క్రింద జమ్మలమడుగు సిండికేట్‌బ్యాంక్ ఋణాలు మంజూరుచేసిన మహిళలకు బ్రెడ్‌పంపిణీ పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె. పుల్లారెడ్డి పంపిణీ చేస్తున్న దృశ్యం

మహిళలకు బ్రెడ్‌పంపిణీ

జమ్మలమడుగు, నవంబరు 2: 1987-88వ సంవత్సరపు హరిజన కార్యావరణ పథకం క్రింద జమ్మలమడుగు సిండికేట్‌బ్యాంక్ స్థానిక హరిజన కాలనీలోని 77మందికి ముద్రా బ్రెడ్ పథకం కొనుగోలుకు ఆర్థిక సహాయం అందజేసింది. మహిళలకు ప్రాధాన్యత యిచ్చి 67 మందికి ఋణాలు మంజూరు చేసినట్లు సిండికేట్ బ్యాంక్ మేనేజరు శ్రీ ఎ. రాజచంద్రారెడ్డి తెలియజేశారు. సుమారు ఒక లక్ష 30 వేల రూపాయలు విలువచేసే హర్యానా రాష్ట్రం నుండి తెప్పించిన మేలురకం దూడలు అక్టోబరు 24 వ తేదీ జమ్మలమడుగు పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె. పుల్లారెడ్డి లబ్ధిదారులకు పంచిపెట్టారు. దూడలకు దాణా పంపిణీ వాటి ఆరోగ్యపరిరక్షణ పశుశాఖ పర్యవేక్షిస్తుందని అయన తెలియజేశారు.

బ్రెడ్ పంపిణీ సభకు మండల డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ జె. సి. బసప్ప, యువకవి సాహిత్య సమన్వయ కార్యదర్శి శ్రీ యస్. కమాల్‌సాహెబ్, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు డాక్టర్ వి. శ్రీనివాసులు, రాయలసీమ గ్రామీణబ్యాంక్ బ్రాంచ్ మేనేజరు శ్రీ గౌస్‌మియా, వెటర్నరీ అసిస్టెంట్ శ్రీ నాగేశ్వరరెడ్డి తదితర అధికారులు హాజరయ్యారు.

గంటల పంచాంగం

శ్రీప్రభవనామ సం. కార్తీకమాస శు. త్రయోదశి మంగళవారం.

1987వ సం. నవంబరు 3 : మంగళవారం శు. త్రయోదశి : రా. 12.20ఉ. భా : వ. 1-5, వర్జ్యం: రా. 12.44 మొదలు 2.17వరకు.

1987వ సం. నవంబరు 4 : బుధవారం శు. చతుర్దశి: రా. 11-7 దేవతి వ. : 12.23 వర్జ్యం: లేదు.

3-11-1987 మంగళవారం శకసం.1909- కార్తీకం- 12

మేషం: అభిమానులున్నారు. క్రితానికన్నా ఆరోగ్యం బాగుంటుంది. నూతన వ్యాపార ప్రయత్నాలు సానుకూల మవుతాయి. రాజకీయ వాదులకు అనుకూల దినం. గ్రహించాలి.

వృషభం: శుభ కార్యానుకూలత గల దినం. అనేక రీతుల మేలైన దినం. అదాయ మున్నది. కొందరకు కళాచరంగానుభవం లాభించే సమయం. వ్యాపారాను కూలత గలదు.

మిథునం: వృత్తియందు అనుకూలం. ధనధాన్యవసతికి అనుకూలం.

దినఫలం

వాహన యోగ్యతకు అనుకూలం. లేక పాతదైనా అమ్మి నూతన వాహనం కొంటాడు.

కర్కాటకం: దూరప్రాంతాలకు అవకాశ మున్నది. సుఖశాంతులుంటాయి. కృషియందు లోపం ఉంటుంది. కళారంగానప్రతిభ రాణించగల దినం.

సింహం: శుభం జరిగే అవకాశ మున్నది. అదాయ మున్నది. అప్పులు వసూలంగుటకు అవకాశ మున్నది. మీకు కళలందు ప్రావీణ్య మున్నదా? రాణింపునకు రాగలదు.

కన్య: దూర ప్రాంతాలకు పోగల అవకాశాలున్నాయి. శుభ కార్యాలోచనలుంటాయి, వృత్తిరీత్యా రాణింపునకు అవకాశ మున్నది. విదేశాలకు పోయే అవకాశ మున్నది.

తుల: ఇటీవల రాజకీయ రంగానదినాలని యోచించిన వారికి అస్కారమున్నది. పథ గౌరవం కొందరకు. పత్రికా రంగానకాశాలు కొందరకు.

వృశ్చికం: ఒకానొక వ్యాపార ప్రయత్నం సాగించి, యిటీవల విఫలులయినాడు, ఆకసాగించండి,మేలున్నది. శ్రీ మూలకంగా ధనలబ్ధికి అస్కారమున్నది.

ధనుస్సు: ఆలోచనలు ఫలిస్తాయి. మీ మాటకు తిరుగులేదు. "శనిగ్రహ"? బాధ చేకూరవచ్చు. వయసు మీరినవారు ఆరోగ్యం,కాపాడుకోవాలి. ఏదో అనానుకూలతకు అవకాశం.

మకరం: శుభ ఫలదాయక దినం. వృత్తియందు రాణింపుగల దినం. వ్యాపారం అనందదాయకం. ఉద్యోగరీత్యా చక్కని అవకాశంగల దినం.

కుంభం: శుభానుకూలత గల దినం, వస్తు విక్రేతలకు లాభ మున్నది. నల్లని వస్తువులు విరివిగా విక్రయింపబడతాయి. ఇనుప వ్యాపారులకు లాభించే మార్గమున్నది.

మీనం: శిష్టుల సహవాస మున్నది. విజయప్రదమైన దినం, శుభకార్య సంబంధసంభాషణలుంటాయి.రాజకీయ వాదులకు అనుకూలం. మిత్ర సహాయ మున్నది. గ్రహించండి.

పైవిద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

తెలుగులో 'డాన్స్ రాజా డాన్స్'



'డాన్స్ రాజా డాన్స్' వినోద్ రాజా

"లాయర్ భారతీదేవి" వంటి విజయవంతమైన చిత్రాన్ని అందించిన ప్రముఖనిర్మాత జి.కె. రెడ్డి తమద్వితీయ కానుకగా ఒక సంచలన చిత్రాన్ని అందించనున్నారు. కన్నడ, రాష్ట్రంలో అఖండవిజయవంతమై ఇంకా సంచలనంగా ప్రదర్శింపబడుతున్న ఈ చిత్రాన్ని త్వరలో తెలుగు ప్రేక్షకులు ముందుంచాలని జి.కె. రెడ్డి ప్రయత్నం. బ్రేక్‌డాన్స్ ఆధారంగా తయారయిన ఈ చిత్రంపేరు "డాన్స్ రాజా డాన్స్" శ్రీమతి జానకీదేవి సమర్పణలో శ్రీదేవి కళా అర్ట్స్ నిర్మించే ఈ చిత్రం ప్రసిద్ధ కన్నడనటుడు దర్శకుడు ద్వారకేష్ దర్శకత్వంలో తయారవుతోంది. ఇప్పటికే నిర్మాణదశలో వున్న ఈ చిత్రం నవంబర్‌లో తెలుగు ప్రేక్షకుల ముందుకొస్తుంది.

ఈ చిత్రంలో చెప్పుకోదగ్గ విశేషాలు కోన్నివున్నాయి. ఈ చిత్రంలో హీరో వినోద్‌రాజ్ కన్నడ ప్రముఖ నటి లీలావతి కుమారు

పాక్ ఉగ్రవాదాన్ని నిరోధించటంలేదు

లండన్, నవంబరు 2 : భారత్‌తో వున్న ఒప్పందంక్రింద రెండు దేశాల మధ్య ఉగ్రవాదాన్ని, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించేందుకు కలసికట్టుగా పనిచేయటానికి పాకిస్తాన్ అంగీకరించిందని, కాని పాకిస్తాన్‌నుంచి అటువంటి కృషి ఏదీజరగలేదని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ తెలియజేశారు.

లండన్‌లో "ఇండింగ్ టైర్" అనే పెరిమిన్ కార్యక్రమానికి శనివారంనాడు యిచ్చిన ఇంటర్వ్యూలో, పాకిస్తాన్ ఎప్పటికప్పుడు అవేదనను చేసేందుకు అంగీకరిస్తుందని, కాని ఒప్పందం ముగిసిన అనంతరం అటువంటి చర్యలేవీ కనుకోవడం లేదని శ్రీ గాంధీ పేర్కొన్నారు.

ప్రతి విషయానికి అనుకూలంగానే జవాబు యిస్తుందికాని, అది ఆచరణలో పెట్టేందుకు కృషిజరగటంలేదని ఆయన అన్నారు.

పంజాబ్‌లో ఉగ్రవాద కార్యకలాపాలను గూర్చి ప్రస్తావిస్తూ, ఆయుధాలు, ఆయుధ సామగ్రిలో ఎక్కువ మొత్తం సరిహద్దు దాటివస్తున్నాయన్నవిషయంలో సందేహంలేదని శ్రీగాంధీ పేర్కొన్నారు.

పాకిస్తాన్‌నుంచి ఆయుధాలు, ఆయుధ సామగ్రి వస్తున్న దాడంతు ఉపాపు వచ్చేందుకు మా వద్ద రగిన సాక్ష్యంవుందని శ్రీ గాంధీ తెలియజేశారు.

పంజాబ్‌లో నివసిస్తున్న మెజారిటీ సిక్కులు, దేశంలోని యితర ప్రాంతాల్లో వున్న సిక్కులు ఖలిస్తాన్‌ఏర్పాటును వ్యతిరేకిస్తున్నారని ఒక ప్రశ్నకు సమాధానముగా శ్రీ గాంధీ తెలిపారు.

ఖలిస్తాన్‌కు అనుకూలంగావున్న కొద్దిమంది ప్రజల్లో కయాందోళనలుకలిగించేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రధాని అన్నారు.

పంజాబులోని ప్రజల వ్యవసాయ ఉత్పత్తులను పెంచగలగాలని, అంకా ఉత్సాహంచూపుతున్న విషయంఆర్థిక ఆర్థిక, వ్యవసాయ రంగాల పనితీరు స్పష్టం చేస్తుందని శ్రీ గాంధీ తెలియజేశారు.

ఉగ్రవాదాన్ని నిరుత్సాహపరచటం సైనికులు, పోలీసులు, ఉద్యోగులని, అమాయకులయినట్లయితే ప్రజల్లోనూ పాకిస్తాన్ రాజకీయ పరిష్కారం కోసం పర్యటనలు తీసుకొంటామని ఆయన వివరించారు.

గుర్జా జాతీయ విమోచన ఫ్రంటు (జి. ఎన్. ఎల్. ఎఫ్) డిమాండ్లగురించి, హింసాకాండకు పాల్పడుతున్న యితరవర్గాలగురించి ప్రస్తావిస్తూ హింసాకాండ అంతం చేయబడుతుందని శ్రీ గాంధీ స్పష్టీకరించారు.

అటువంటి అన్ని సమస్యలకు పరిష్కారం రాజ్యాంగపు పరిధిలోనే వుండాలని ఆయన అన్నారు.

రాజకీయాల్లోనే వుండాలని కోరుకుంటున్నారా అని అడిగిన ప్రశ్నకు తాను రాజకీయాల్లోనే వున్నానని, కాని రాజకీయ కుతంత్రాలకు పాల్పడటం లేదని శ్రీ గాంధీ జవాబిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భూసేకరణ ప్రకటన

ఫారం . 5ఎ

ఈక్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు 2–14½ ఎకరాల విస్తీర్ణం గల భూమి ప్రజాహిత కార్యాలు అంటే 2R-1L of 6L DBM 31 నిమిత్తం అవసరమైవుంటే, భూసేకరణ చట్టంలోని 3. 7 విభాగాల క్రింద కలెక్టర్ కార్యక్రమాలను నిర్వర్తించేందుకు ప్రత్యేక ఉప కలెక్టరు శ్రీరాం సాగర్ ప్రాజెక్టు భూసేకరణ విభాగము హన్మకొండను నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వులు జారీచేయవలసినదిగా ఆదేశించదగియుండని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టములో 6వ విభాగము క్రింద అందుమూలముగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టంలోని 17వ విభాగపు (1)(2)వ ఉపవిభాగం క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు, ఆచట్టంలోని 8వ విభాగపు (1)వ ఉప విభాగంలో తెలియచేసిన నోటీసును ప్రచురించిన తేదీనుండి 15 రోజులుముగిసిన మీద/లక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకొనవలసిందని కూడా ఆదేశించియున్నారు. ఆభూమి ప్లానును ప్రత్యేక ఉపకలెక్టరు భూసేకరణ విభాగము, హన్మకొండ కార్యాలయంలో ఉంచదగియుండి. దానిని కార్యాలయ పని వేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : వరంగల్ మండలము : పర్కాల గ్రామము : మడికోట

భూమి యొక్క విస్తీర్ణము మాగాణి మెట్ట తరి ఖుష్కి	సర్వే నంబరు	పట్టాదారు/అనుభవదారు	స్వీకరించు విస్తీర్ణము	సాగుభూమి లేక/బంజరు భూమి
1	2	3	4	5
		పట్టాదారు		
ఖుష్కి	242	గుడిదాల రాజేశ్వరరావు తండ్రి రాజేశు ,, సాంబయ్య s/o రాజేశు ,, రాజేశు చిన్న రాజయ్య s/o రాజేశు	0–28	సాగు భూమి
		అనుభవదార్లు		
		ఉప్పరాజ మోగిలి s/o కనకయ్య దస్సు దేవన టక్కి s/o రామస్వామి గొంద నర్సయ్య కొగిలం చంద్రయ్య దస్సు చక్రపాణి క్యాతం మొగిలయ్య రంగు సమ్మయ్య s/o నర్సయ్య దండు మల్లయ్య		
		పట్టాదార్లు		
ఖుష్కి	241	దాకం పెద్దయ్య s/o గోపయ్య కరికాల రాజేశ్వర్‌రావు గుడిదాల వీరన్న s/o రాజేశు	0–22	సాగు భూమి
		అనుభవదార్లు		
		చిన్న మల్లయ్య		
		పట్టాదార్లు		
ఖుష్కి	229	దాకం కిష్టయ్య రాయిడు ,, కిష్టయ్య s/o దత్తయ్య ,, శంకర్‌రావు s/o కిష్టయ్య	0–16	సాగు భూమి
		అనుభవదార్లు		
		మోర్నాల మానిక్యం పరిశాల దాలయ్య పరిశాల రాజమోగిలి రాధాదాయి రాజేశ్వర్‌రావు		
		పట్టాదార్లు		
,,	230	దుమ్మల రాంరావు s/o సాంబయ్య మోర్నాల మానిక్యం s/o నారన్న	0–08	,,
		అనుభవదార్లు		
		దాలయ్య, రాధాదాయి, మొగిలయ్య		
		పట్టాదార్లు		
,,	180	లాదె శ్రీధర్‌రావు s/o దుర్గంగారావు యేరెడ్డి రాందండర్‌రావు s/o కనకయ్య దొడ్డం సాంబయ్య s/o పెంకయ్య గుమ్మం రామారావు s/o సాంబయ్య రాజేందర్, దొడ్డం రాజేందర్ s/o సాంబయ్య	0–17	,,
		అనుభవదార్లు		
		దుర్కం సాంబయ్య s/o సాంబయ్య రాజేందర్ s/o రామారావు తొక్కం శంకరయ్య		
		పట్టాదార్లు		
,,	252	పాలెడ్డి రాందండర్‌రావు s/o కనకయ్య దుమ్మల వీరన్న s/o వీరన్న	0–03	,,
		అనుభవదార్లు		
		దొమిటి పోచయ్య పాలు మాదం పెద్లి కొమరయ్య s/o కొంరయ్య దిక్క మల్లయ్య s/o యెల్లయ్య కొడ్డయ్య s/o యెల్లయ్య ఉప్పర పరయ్య S/o కొంరయ్య యెల్లయ్య s/o దర్శయ్య మత్తం పాటి చంద్రయ్య s/o అంకుసు		
		పట్టాదార్లు		
,,	251	దెండు రాజన్న రాయి పీరన్న	0.00½	,,
		పిట్ట పెద సాంబయ్య s/o రామయ్య దెండు మల్లయ్య కరికాల రాజేశ్వర్‌రావు దాలయ్య కోల పీరయ్య		
		అనుభవదార్లు		
		తొక్కం సత్యనారాయణ s/o గోపాలు దెండు రాజేశ్వర్‌రావు s/o మల్లయ్య సాంబయ్య, మల్లయ్య, పాపుపెట్టి రామయ్య		
			మొత్తము	2–14½

కార్యదర్శి
భారీ నీటి పారుదల శాఖ
హైదరాబాద్, ఆం. ప్ర.

(సం) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్
(యల్.ఏ.యూనిట్)
ఎస్.ఆర్.ఎస్.పి. హనుమకొండ

తెలుగు నమూనాలు RoNo. 15-58/WRG/Adl/C2/87

'ఖలిస్తాన్ లెఫ్టినెంట్ జనరల్' హతం

చండీగఢ్, నవంబరు 2 : గత రాత్రి పంజాబ్‌లో జరిగినవేరు వేరు సంఘటనలలో ప్రముఖ ఉగ్రవాది రుంధీప్ సింగ్ మఖాల్‌తో సహా నలుగురు మరణించారు. మరణించిన వారిలో ముగ్గురు ఉగ్రవాదులు, ఒక పోలీసు ఉన్నారు.

ఖలిస్తాన్ రిపబ్లిక్ పార్టీకు లెఫ్టినెంట్ జనరల్‌గా ప్రకటించబడిన ప్రముఖ ఉగ్రవాది రుంధీప్ సింగ్ మఖాల్ గత రాత్రి అమృత్‌సర్ జిల్లాలోని సమస్తిపూర్ గ్రామంలో పోలీసు దళంతో జరిగిన కాల్పులలో మరణించాడు. ఇరువైపుల నుండి జరిపిన కాల్పులలో ఇద్దరు పోలీసులు, ఒక పౌరుడు గాయపడ్డారు. ఇరువైపుల నుండి 50 రౌండ్ల బుల్లెట్లు పేల్చినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

ఈ ఘర్షణలో ఇరువురి వద్దనున్న నలుగురు అనుచరులు తప్పించుకున్నారు. ఘర్షణ జరిగిన ప్రదేశంలో ఒక ఎ.12బోర్‌గన్, కొన్ని బాంబులు, పైప్‌లు ఎస్.ఎల్.ఆర్ పైపిల్ ఎకె.47 తూటాలు పోలీసులుస్వాధీనం చేసుకున్నారు.

గురుదాస్‌పూర్ జిల్లాలోని దేరాబాబా నానక్ పోలీసు స్టేషను పరిధిలోని మానే అనే గ్రామంలో శుక్రవారం ఉగ్రవాదులు ఒక ఇంటిలోకి చొచ్చుకొనిపోయి సరిందర్ కౌర్ అనే ఆమెను కాల్చి చేశారు. భగవాన్‌సింగ్ అనే వ్యక్తిని గాయపరచారు. అయితే గ్రామస్థులు రక్షక దళాలు వీరిని వెంటాడి చంపివేశారు. ఘర్షణ జరిగిన ప్రదేశం నుంచి రక్షక దళాలు కొన్ని ఆయుధాలను, తూటాలను స్వాధీనం చేసుకున్నాయి.

పాక్ విదేశాంగ మంత్రి పదవీ త్యాగం

ఇస్లామాబాద్, నవంబరు 2 : పాకిస్తాన్ విదేశాంగ మంత్రి సాహెబ్‌జాదా యాకూబ్‌ఖాన్ వ్యక్తిగతకారణాలపై తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా ఇచ్చారు. అధ్యక్షులు జియా-ఉల్-హక్ ఆయన రాజీనామాను ఆమోదించినట్లు నేటిరాత్రి అధికారికంగా ప్రకటించారు.

రిటైర్డ్ సైనిక జనరల్ అయిన యాకూబ్‌ఖాన్ ఐదున్నరసంవత్సరాలుగా విదేశాంగశాఖ పదవిలోఉన్నారు. అమెరికా, సోవియట్ యూనియన్, ఫ్రాన్స్, జర్మనీలలో ఆయన పాక్ రాయబారిగా పనిచేశారు కూడా. యాకూబ్‌ఖాన్ రాజీనామా వార్తను నేడు పాక్ రేడియో ప్రకటించింది.

గత నెలలో యాకూబ్‌ఖాన్‌యునెస్కో డైరెక్టర్ జనరల్ పదవికి వివలభర్నం చేశారు. శుక్రవారం ఆయన తన అభ్యర్థిత్వాన్ని ఉప సంహరించుకున్నారు.

యాకూబ్‌ఖాన్ రాజీనామాకు సంబంధించి పాక్ ప్రధాన మంత్రి మహమ్మద్ ఖాన్‌జూనేజో గత రాత్రి జనరల్ జియాతో అత్యవసరసమావేశమయినట్లు తెలియవచ్చింది.

యాహ్యాఖాన్ హయాంలో 1969 నుంచీ తూర్పు పాకిస్తాన్‌లో మార్షల్ లా పాలనకనిగా వున్నయాకూబ్‌ఖాన్ 1971 మార్చిలో ఆ పదవికి రాజీనామాఇచ్చారు.

యాకూబ్‌ఖాన్ మొదటినుంచీ ప్రధాన మంత్రి జూనేజోతో మంచి సమన్వయ పెంచుకోలేకపోయారు. 1985 ఎన్నికలో జనరల్ జియాదయతో "పెక్కో క్రాట్"గాలను రిజిస్ట్రు చేయబడిన స్థానం నుంచి ఆయన సెనెట్‌కు ఎన్నికయ్యారు. ఎన్నికయిన ప్రతినిధుడంతే ప్రధాన స్థానాన్వాలని ప్రధాని జూనేజో ఎప్పుడూ ప్రదర్శిస్తూ వచ్చారు. మరో "పెక్కో క్రాట్" అయిన డా॥ మహబూబుల్‌కూడా అదే కారణంపై ప్రధానితో విభేదించారు.

యాకూబ్‌ఖాన్ ప్రముఖ రాజనీతిజ్ఞుడని ప్రధాని జూనేజో అభివర్ణించినట్లు ఎ.ఎ. వార్తా సంస్థ తెలిపింది.

దారుణ్యంపై పోలీసులు ధృవపత్రాలు పొందాలి

మదనపల్లం, నవంబరు 2 : పోలీసు శాఖలోని అన్ని స్థాయిల్లోఉద్యోగులు, అధికారులు 50 సంవత్సరాల వయస్సు దాటినవారందరూ విధి నిర్వహణకు కావల్సిన శరీరదారుఢ్యంకల్గి ఉన్నట్లు వైద్యాధికారి నుండి ధృవ పత్రాలు పొందాల్సిఉంటుందనికృష్ణాజిల్లా ఎస్.పి. శ్రీ గౌతమ్‌కుమార్ నేడిక్కడ అన్నారు.

అంగీకార ప్రతి సంవత్సరంపోలీసు శాఖకు చెందిన వారందరూ వైద్యాధికారి నుండి శరీరక తదితర ఆరోగ్యం గురించి సర్టిఫికెట్లు కూడా తీసుకోవాల్సి ఉందని ఈ విషయంపై అమలు జరుపుతున్నామని జిల్లా రాష్ట్రస్థాయి పోలీసు అధికారుల ప్రత్యేక ఎక్స్‌క్యూటివ్ పంపి అభిప్రాయాలు తెలుసుకున్నారనట్లు ఎస్.పి. శ్రీ గౌతమ్‌కుమార్ చెప్పారు.

జిల్లా పోలీసుక్రీడోత్సవాలు ముగింపు సభలో ఆయన ప్రసంగిస్తూ క్రీడాకారులైనవారే ఎక్కువగా పోలీసుశాఖలోకి వస్తున్నారని, వచ్చాక క్రీడలవిషయం మర్చిపోతున్నారని పోలీసు వ్యవస్థలో నాటికీ నేటికీ స్థాయి తగ్గుతున్నదన్న విమర్శ అంగీకరించదగదప్పని ఆయనఅన్నారు.

బహుమతి ప్రదానోత్సవానికి జిల్లా జడ్జి శ్రీ కె. మోహనరావుఅధ్యక్షతవహిస్తూ వివిధపనుల్లోపనిచేసే పోలీసులకు క్రీడలు చాలా అవసరమని శరీరదారుఢ్యం ఉన్నప్పుడే మానసిక ప్రోత్సాహం ఉంటుందన్నారు.

ఎస్.పి. సతీమణి శ్రీమతి విజయలక్ష్మి విజేతలకు బహుమతులు పంచారు.(నవ)

తిరుపతిలో సినీ అభిమానులపై లాఠీ చార్జీ

తిరుపతి, నవంబరు 2 : "పసివాడి ప్రాణం" చిత్రం శతదినోత్సవం సందర్భంగా ఇక్కడి శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ స్టేడియంలో ప్రేక్షకులను అదుపుచేయడానికి పోలీసులు లాఠీఛార్జి జరిపారు.

ఈ శతదినోత్సవాన్ని తిలకించడానికి 150 మేలుపంది వచ్చారు.

కడప అభిమాన సంఘాల దగ్గరనుంచి చూడాలన్న ఆశాంకతో ప్రేక్షకులు స్టేజ వైపు తోసుకువచ్చడానికి ప్రయత్నించగా పోలీసులు కనీసం మూడుసార్లయినా బలప్రయోగం జరుపవలసివచ్చింది.

ఈ లాఠీఛార్జిలో ఎవరూ తీవ్రంగా గాయపడినట్లు సమాచారం అందలేదు.

ఈ శతదినోత్సవానికి హాజరైన వారిలో ప్రముఖ నటీనటులు శ్రీవిరంజీవి, కుమారి విజయశాంతి (ఈ సినిమా నాయికానాయకులు)కుమారి రాధ, కుమారి భానుప్రియ దర్శకు నిర్మాత శ్రీ దాసరి నారాయణరావు ప్రభృతులు పాల్గొన్నారు.

నేడు టి.వి.లో

ఉ॥ 7–30 వందేమాతరం, సుప్రభాతం
7–35 హిందీ వార్తలు
7–45 విశేషకథ-సీరియల్
8–05 ఆంగ్లపువార్తలు
మ॥ 12–45, 4–00 ఉన్నతవిద్యా కార్యక్రమాలు
సా॥ 6–30 రాగతరంగిణి - వి. శ్యామలాదాల సుబ్రహ్మణ్యం వీణా వాద్యం
6–55 వ్యవసాయదారుల కార్యక్రమం
7–10 లలిత గీతాలు
7–20 వయోజన విద్య
7–30 వార్తలు
7–40 అవినీతినిఅరికట్టడం-సీరియల్
8–05 కెరటాలు-నాటిక

జాతీయ కార్యక్రమాలు

8–40 సమాచార్
9–00 బహదూర్‌షాజఫర్-సీరియల్
9–30 ఆంగ్లపు వార్తలు
9–50 వయోలిన్ కచేరి
10–20 హిమాలయన్ కార్ ర్యాలీ విశేషాలు
10-50 అవార్డ్స్ ప్రోగ్రెస్
11–15 ముఖ్య వార్తలు

సినిమా కబుర్లు

రాజ్యలక్ష్మి ఆర్టు ప్రొడక్షన్ 14వ చిత్రంలో అక్కినేని, రమేష్.

శ్రీరాజ్యలక్ష్మి ఆర్ట్ పిక్చర్సు

ఆయన పోలీసు అధికారి, అక్రమవాడు అల్లరిచిల్లరిగా తిరుగుతూ గొడవలు తెస్తుంటాడు. ఇరువురి మధ్య తరచు ఘర్షణ, చివరలో ఏం జరుగుతుంది? ఇవి సస్పెన్సే అయినా దీన్ని మించిన మరో సస్పెన్స్‌కూడా వున్నది. ఆ యిద్దరూ తాము తండ్రికొడుకులమన్న సంగతి చివరి వరకు తెలియక పోవడమే!

ఈసస్పెన్స్ కథా చిత్రమే శ్రీరాజ్యలక్ష్మి ఆర్టు పిక్చర్స్ వారి 14వదెండి తెరకానుక. అన్నపూర్ణా స్టూడియోస్‌లో అక్టోబరు 25 అదివారం ఎలాంటి అట్టహాసం లేకుండా నిరాడంబరంగా ప్రారంభమయింది. నిర్మాత మిద్దెరామారావు పూజానంతరం దర్శకుడు శరత్ తొలిషాట్‌ను అక్కినేని, రమేష్‌లపై తీశారు.

హీరోయిన్, తతిమ్మా నటీనటులను త్వరలో నిర్ణయిస్తామని నిర్మాత పత్రికా గోష్ఠిలో తెలిపారు. ఈచిత్రం పూర్తిగా హైదరాబాదులోనే పద్మాలయా, అన్నపూర్ణాలో తీయదలిచామన్నారు. ఇక్కడ చిత్రంతీస్తే నాకుగైదు లక్షలు అదిక పుదయం వ్యయం తప్పదని నొక్కివక్కాణించారు.

చిత్రంలో అరు పాటలున్నాయని తీసెందుకు షూటింగు షెడ్యూల్సు ముగుస్తాయని జనవరిలో పాటలు చిత్రీకరిస్తామని ఫిబ్రవరిలో విడుదలయ్యే అవకాశం వుందని అన్నారు.

కథ-సెల్వరాజ్, డైలాగ్సు-సత్యానంద్, సంగీతం-చక్రవర్తి, కెమెరా-సుధాకర రెడ్డి, కళ-కాయికుమార్, కూర్పు- వెంకటరత్నం, దర్శకుడు-శరత్.

తేజస్వి ఫిలింస్ తొలిచిత్రం ప్రారంభం, భానుప్రియ, బాలకృష్ణ.

తేజస్వి ప్రొడక్షన్స్

నాదారంలో తేజస్వి ప్రొడక్షన్సు తొలి చిత్రం టీపాలి నాడు ప్రారంభమయింది. నందమూరి జయకృష్ణ క్లాప్ కొట్టారు. ఎన్. టి. రామారావు కెమేరా స్విచ్ ఆన్ చేశారు. తొలిషాట్ బాలకృష్ణపై తీశారు. చిత్రంలో ఐదు పాటలున్నాయి.

ఇంకా భానుప్రియ, జీవిత, రావు గోపాలరావు, సూతన్ ప్రసాద్, గిరిబాబు, పి. ఎల్. నారాయణ నిర్మల, రాగిణి, వరలక్ష్మి, అనిత నటిస్తున్నారు.

దర్శకుడు - కోదండ రామి రెడ్డి నిర్మాత హరికృష్ణ.

డాక్యుమెంటరీ చిత్రం

శ్రీ సుంకర కనకరావు జీవిత చరిత్రపై "డాక్యుమెంటరీ" చిత్రం త్వరలో నిర్మాణ మవుతుంది. కథ-రెంటాల గోపాలకృష్ణ. సంగీతం-ఎస్. రాజేశ్వరరావు. వాఖ్యాత - జగ్గయ్య. నేపథ్యగానం-ఎమ్. బాలమురళీకృష్ణ. నవంబరు మొదటివారంలో షూటింగ్ ప్రారంభించి ఒకే షెడ్యూలులో పూర్తి చేయడానికి సన్నాహాలు చేస్తున్న ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే, దర్శకత్వం, ఛాయాగ్రహణం-ఎ. రవి చంద్ర ప్రకాష్ నిర్వహిస్తున్నారు.

వంశీ బర్కిలీ ఫిలిం అవార్డ్స్ విజేతలు

ప్రతిష్టాత్మకమైన 9వ వంశీ బర్కిలీ ఫిలిం అవార్డ్సు, వంశీ ఆర్ట్ థియేటర్స్ వారు ప్రకటించారు. ఈ అవార్డ్సులో పాటు గత రిసం.లనుండి ఫిలిం జర్నలిస్టుకు బహూకరిస్తున్న దర్శక రత్న డా. దాసరి నారాయణరావు స్వర్ణ పతకాన్ని ఈ సంవత్సరం ప్రముఖ జర్నలిస్టు రెంటాలకు ప్రకటించారు. సుమారు 15 మేలుమంది ప్రేక్షకులు చూసేందుకు వీలుగాఏర్పాటు చేయబడు తున్నవంశీ బర్కిలీ అవార్డుల ఉత్సవం డిసెంబరు 27 న హైదరాబాదులో జరుగుతుందని వంశీ వ్యవస్థాపకులు వంశీరామరాజు తెలియచేశారు. ఐతే అత్మబంధువులు చిత్రంచూసిన తరవాత వృద్ధం శరణాలయం ఎంతో అవసరమని గుర్తించిన్నారు ఫిలిం అవార్డుద్వారా వచ్చిన ఆదాయంతో వంశీ ఆర్టు థియేటర్స్ ఒక వృద్ధ శరణాలయాన్నిప్రారంభించాలని నిర్ణయించిందని ఆయన అన్నారు.

ఎందరో సినీ ప్రేక్షకులు అభిమాన సంఘాలు 1986 దసరానుంచి 1987 దసరావరకు విడుదలైన చిత్రాలలో 16 చిత్రాల నుంచి విజేతలను ఎన్నుకోవడం జరిగింది.

ఉత్తమ నటుడు- డా. అక్కినేని నాగేశ్వరరావు-ఆత్మ బంధువులు, నటి- జయసుధ-ఆత్మబంధువులు, చిరంజీవి-పసివాడిప్రాణం, హీరోయిన్- విజయశాంతి-స్వయంకృషి, సంధాన నటుడు- వెంకటేష్-త్రిమూర్తులు.

సంధాననటి - భానుప్రియ - దొంగ మొగుడు దర్శకుడు - డా॥ దాసరి నారాయణరావు - మజ్నూ, సంధాన దర్శకుడు -కోడిరామకృష్ణ-తలంబ్రాలు ప్రత్యేక ప్రశంస దర్శకుడు - ముత్యాలసుబ్బయ్య - ఇదాప్రపంచం నూతన దర్శకుడు - శరత్-పంచాలక్షేత్రం ప్రత్యేక ప్రశంసనటుడు - రాజశేఖర్-తలంబ్రాలు- నటి - రజని - మజ్నూ ప్రత్యేక బహుమతి - రావుగోపాలరావు -ఇంటిదొంగ సహాయనటుడు - సూతన్ ప్రసాద్-పూజకుపనికిరానిపువ్వు నటి-ప్రభ-ఆత్మబంధువులు నూతన కథా నాయకుడు - కళ్యాణచక్రవర్తి - తలంబ్రాలు నూతన కథానాయిక- జీవిత తలంబ్రాలు క్యారెక్టర్ యాక్టర్ - గొల్లపూడి - సంసారం ఒక చదరంగం క్యారెక్టర్ యాక్ట్రెస్- పావుకాడాడవాకి- సంసారం ఒక చదరంగం హాస్యనటి- శ్రీలక్ష్మి - లొకేషన్-చక్రవర్తి సంగీత దర్శకుడు - కె.వి.మహదేవన్ - కృతిలయలు హాస్యనటుడు- రావికొండల రావు'లొకేషన్-చక్రవర్తి గాయకుడు - ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం గాయని - పి.సుశీల గేయరచయిత - డా॥ సి. నారాయణరెడ్డి- మువ్వగోపాలుడుపాట రచయిత- హరనాథరావు-కులాలక్షేత్రం బాలనటుడు - పద్మాగజ్రీవివాస్ - కృతిలయలు నిర్మాత- గోపాలరెడ్డి - మువ్వగోపాలుడు పంపిణీదారుడు - ఎ.సాంబశివరావు శ్రీనివాసాపిక్చర్సు కథా చిత్రం- ఇదాప్రపంచం కళాత్మకచిత్రం - విశ్వనాథనాయకుడు సంధాననాత్మక చిత్రం కులాలపదగే: కం. (ఎ.,కె.ఎం.)

(ఆంధ్రప్రతిక ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 2 : సబ్సిడీపై ఉన్నతవిద్యఅందించడంసరియైనవిధానం కాదని రాష్ట్రప్రభుత్వ విద్యాసంస్థల కార్యదర్శి ప్రొ. కె. రామకృష్ణారావు స్పష్టం చేసారు.

ఆరోగ్య శాస్త్రాల విశ్వవిద్యాలయం ప్రథమ వార్షికోత్సవ సభలో అతిథిగా ప్రసంగిస్తూ, అసలు విద్య ఉచితంగా అందివ్వరాదని, అంటే దాని అర్థం పేద వారిని చదువుకోనకుండా నిరోధిస్తుందని కాదని, డబ్బున్న వాళ్ళు డబ్బుతప్పకదారని భేనివాళ్లకు ఉద్యోగం వచ్చాక స్వల్ప వడ్డీలో తిరిగి తిరిచ్చే పద్ధతిపై ప్రభుత్వం ఋణసదుపాయం కల్పించాలని ఆయన అన్నారు.

ఉన్నతవిద్యా వ్యాప్తి అవసరమేనని, అయితే ప్రభుత్వం భరించే స్థితిలోలేనప్పుడు అందువల్ల స్వతంత్రంగా ఆర్థికంగా నిలదొక్కుకోగల విద్యాసంస్థలు ఏర్పడాలని ఆయన అన్నారు.

మన విద్యావిధానంలో లోపాన్ని సవరించుకోవాలని, నిదేశాలకు ఎగుమతి అయ్యేందుకు అనువైన వైద్యంను గాక మన అవసరాలను ముఖ్యంగా గ్రామ ప్రాంతాల్లో అవసరాలను తీర్చ గల వైద్యులను తయారు చేసుకొనవలసి ఉన్నదని ప్రొ॥ రావు పేర్కొన్నారు.

విలువలను, మానవతను పెంపొందించే విద్యా విధానం రావాలని, అంతే గాక బడి లేదిని తాను సంపాదించుకొనేం శ్రమశక్తి విలువను తెలుసుకొనేం విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని మహాత్మాగాంధీ లా విధానాన్ని పాటించాలని ఆయనఅన్నారు.

పూర్తిగా ప్రభుత్వపరంగా వుండే విద్యాసంస్థలుసరిగ్గా నెట్టుబడిదారీసమాజపు విద్యాసంస్థలుగా గాక మధ్యేమార్గంగా సహకార రంగంలో విద్యాసంస్థలు రావాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదని ఆయన చెప్పారు.

స్వయంపోషక విధానంలో స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్, స్కూల్ ఆఫ్ మెడిసిన్, స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ ఏర్పాటుచేసే యోచన ప్రభుత్వానికి ఉన్నదని, బహుశా ఒక ఏడాదిలోనే ఐరాప కావచ్చునని ప్రొ. రావు పేర్కొన్నారు.

ప్రభుత్వం తీసుకున్నాక నిర్దార్థ వైద్య కళాశాల అభివృద్ధి ఆగిపోయిందని అంటూ, ప్రభుత్వం ఒకేన ప్రత్యేక వహించగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేసారు.

వైస్ ఛాన్సెలర్ డా॥ కె.ఎస్.రావు అధ్యక్షత వహించారు. రిజిస్ట్రార్ డా॥ కృష్ణారావు స్వాగత సమర్పించారు. ప్రొ. ఎస్. ఎస్. దాస్ ముఖ్యఅతిథిని పరిచయంచేసారు. శ్రీ ఎం. సి. దాస్ స్వాగతం పలుకగా, డా॥ శ్రీనివాసన్ వందనసమర్పణ చేసారు.

డబ్బు కట్టగలవారికే ఉన్నతవిద్యావకాశాలు

వచ్చేయేడు లంకలో 'సార్క్'శిఖరాగ్ర సభ

ఢాకా, నవంబరు 2 : వచ్చే సంవత్సరం జరుగనున్న సార్క్ సమావేశానికి శ్రీలంక ఆతిథ్యమిస్తుంది. 1989లో జరుగనున్న శిఖరాగ్రసమావేశానికి పాకిస్తాన్ ఆతిథ్యమిస్తుంది.

నేరేక్కడ సార్క్‌దేశాల పర్యటక సమావేశంలో ఈ రెండు దేశాల విజ్ఞప్తులను సూత్రప్రాయంగా ఆమోదించారు. సార్క్ అధ్యక్షపదవినుంచి ఢాకా పదవీకాలం ముగిసింది. రేపుఇక్కడ ప్రారంభమయ్యే సమావేశంలో అధ్యక్షపదవి నేపాల్‌కు వెడుతుంది.

సన్నీ కంటికి నిద్రలేదు

నాగపూర్ నవంబరు 2 "నాగపూర్‌లో ఆట జరగబోయే ముందు రాత్రి నాకంటికి మనుకు రాలేదు. అంతకు ముందు నుండి జ్వరం. తలదొప్పలో బాధపడుతున్నాను. ఒకరకంగా అదిమేలే. ఎందువల్లనంటే నేనున్నన్ని పోలికపోయిన సందర్భంలోనే మెడ్డ స్కోరు చేశాను. రాత్రి జాగరణ నాకు కుర సూచన కావచ్చు. నేను సెంచరీ చేస్తానని భీకింపలేదు. వన్‌డేలో సెంచరీ చేయలంటే ఆరాటపడ్డాను నా కోరిక. ఆ కోరిక తీరినందుకు సంతోషిస్తున్నాను!" అని ఆయన అన్నాడు.

గవాస్కర్ ఎన్నడూ అనుకోనట్లు అనిపిస్తోంది మాస్టర్ సునీల్ గవాస్కర్ నిన్న నాగపూర్‌లో సెంచరీచేసిన అనంతరం చెప్పాడు.

"వన్‌డే తరహా ఆటలో వేగంగా పరుగులుచేసే పద్ధతి నాకు వుండనుకోలేదు. స్టంప్స్‌కు దూరంగా వెళ్ళి షాట్లు కొట్టే ప్రతిభ నాకు లేదు. వన్‌డేలో శ్రీకాంత్, విలియమ్స్‌లిక్స్. కపిల్‌దేవ్ లాంటి ఆటవన్నది నా కోరిక. ఆ కోరిక తీరినందుకు సంతోషిస్తున్నాను!" అని ఆయన అన్నాడు.

"వన్‌డే పోటీలో 5వికెట్లు పడగొట్టాలన్నది నాకున్న మరో కోరిక!" అని ఆయన అన్నాడు.

"నేను క్రికెట్‌లో చాలా సాధించాను. క్రికెట్‌కు స్వస్తిచెప్పేటప్పుడు నేను తీసుకున్న నిర్ణయం నాలుగు మానుకుంటాదారంకలిగించవచ్చు. కానీ ఎవరయినా ఎప్పుడో ఒకప్పుడు విశ్రాంతి తీసుకోవాల్సిందే. ఇప్పుడు చాలా మంది యువక్రికెటర్లు వున్నారు. అందువల్ల నాస్థానం నష్టపోదేనని భావిస్తున్నాను" అని గవాస్కర్ పేర్కొన్నాడు.

సునీల్‌గవాస్కర్ నిన్న నాగపూర్‌లో చేసిన వీరవిహారం చిరస్మరణీయంగా మిగిలిపోయింది. రిలయన్స్‌వరల్డ్‌కప్‌పోటీలో భారత్‌అలగ్నాకెవరూ ఇంతవరకు సెంచరీ చేయలేకపోయారు. న్యూజిలాండ్‌పై విజయం తోపాటు ఆస్ట్రేలియా కంటే వన్‌డేల్లో సెంచరీలు చేసిన జంట దాశ్యరథులు భారత్ జట్టుపై పడ్డాయి. ఈ రెండు దాశ్యరథులను గవాస్కర్, శ్రీకాంత్, అజహరుద్దీన్‌లు ఎవరూ దీటుగా చదివిశారో నిరూపించారు. వన్‌డేలకు గవాస్కర్ పనికిరాడన్న అపకీర్తి నిన్నటితో తొలగిపోయింది. గవాస్కర్ 85 బంతులుఆడి 10బౌండరీలు, 3సిక్సర్లు కొట్టి 103 పరుగులతో అజేయంగా నిలిచాడు.

అణు భీభత్సస్మృతి చిహ్నం హిరోషిమా మ్యూజియం

హిరోషిమా: గంగంసాగే నదీ ప్రవాహం. చుట్టూ కళకళలాడే పచ్చిక బయళ్ళు. రమణీయమైన ఉద్యానవనాలు మ్యూజియంలు. అలయాలు—దేవాలయాలు. అధునికతను పుణికిపుచ్చుకున్న దేశం జపాన్. కేబుల్‌కార్లు, కేబుల్‌కారు ఇవాళ అ నగర శోభ. ఏటా 15 లక్షల మంది దేశ, విదేశీయాత్రికులకు విహారస్థలం అది. 1945 ఆగస్టు 6వతేదీ అమెరికా పడిన బాంబుల్లో సర్వనాశనమై ఏళ్ళ తరబడి ఆ నేలపై పచ్చగడ్డి కూడా మొలవని హిరోషిమా గురించిన వర్ణన ఇది అంటే నమ్మశక్యం కాదు. అణుబాంబు హిరోషిమా పేరు వింటేనే అణువిధ్వంసం ఎంతటి ఘోరమైనవో కళ్ళముందు కదలాడుతుంది. అయితే అలనాడు అణుబాంబు సృష్టించిన విధ్వంసానికి గురుత్తుగా హిరోషిమా నగరంలో వెలసిన శాంతి మ్యూజియం ఒక్కటి గనుక లేకుంటే ఈనాడు రూపురేఖలేమారిపోయిన హిరోషిమాను ఎటువంటి చరిత్ర ఉన్నదీ తలపువసు కూడా రాదు.

పారిశ్రామికంగా సంపన్నమైన దేశాలకు తలమానికంగా విలసిల్లుతున్న హిరోషిమా నగరం ప్రస్తుతం ప్రపంచంలో కెల్లా అందమైన కార్లు తయారు చేస్తోంది. అణువిధ్వంసానికి సాక్ష్యంగా నిలిచిన హిరోషిమా మ్యూజియం పీస్ మెమోరియల్ పార్క్‌లో వెలసిరది. ప్రార్థనా స్థలంగా రూపుదిద్దుకోవలసిన పైకి చూస్తున్నాను, ఇంటర్‌సిటీరింగులో ఇది అతర్వాత మ్యూజియంగా వెలసిరదో తటుక్కున మెరిసింది. లంకే! నేనుంది. అణుధీభత్సంలో ఉత్పన్నమైన స్పృహకోల్పోయాను. ఆ తర్వాత ఉద్ధ తరంగం ప్రభావాన్ని పీడనాన్ని, వెంటగంటలంతకానీ స్పృహరాలేదు. అతి బాంబు పేలుడు తర్వాత కష్టంమీద లేచినిలుచుని చుట్టూచూస్తే సంభవించే రేడియేషన్ ప్రభావాన్ని ఎదుర్కొంది! పాతళాంభవనం కుప్పకూలి కన్నులను కట్టినట్లు చూపే 600భాయ చిత్రాలను తీ మ్యూజియంలో యాత్రికులు తిలకించవచ్చు.

హిరోషిమా బాంబు దాడిలో బతికి బయటపడ్డ ఏకైక వ్యక్తి యోషిటాకా కావామెటో ప్రస్తుతం ఈమ్యూజియం డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. బాంబుదాడి జరిగినప్పుడు ఆయనవయస్సు 13ఏళ్లు.

అణు భీభత్సస్మృతి చిహ్నం హిరోషిమా మ్యూజియం

అప్పటి తన భయంకర స్మృతులను కంఠోస్తూ ఆ నాటి మృత్యుహేలను ఆయన వివరించాడు. "ఉదయం 8.15 రోజూచూదిరే ఏ.బి—29 విమానం ఆకాశంలో తిరగడం మొదలు పెట్టింది. అప్పుడు స్కూల్లో రోటివిద్యార్థులం మధ్య పాఠాలు వింటున్నాను. విమానం తిరుగుతున్న, సైరన్‌వినపడడంలేదని అంతా గుసగుసలాడుతున్నారు. ఇంతలో ఎవరో అదుగో విమానం అన్నారు. అదేదో మాడ్డామని కిటికీదగ్గర పట్టుపట్టినట్టు పైకి చూస్తున్నాను, ఇంతలోనీలిరంగులో ఇది అతర్వాత మ్యూజియంగా వెలసిరదో తటుక్కున మెరిసింది. లంకే! నేనుంది. అణుధీభత్సంలో ఉత్పన్నమైన స్పృహకోల్పోయాను. ఆ తర్వాత ఉద్ధ తరంగం ప్రభావాన్ని పీడనాన్ని, వెంటగంటలంతకానీ స్పృహరాలేదు. అతి బాంబు పేలుడు తర్వాత కష్టంమీద లేచినిలుచుని చుట్టూచూస్తే సంభవించే రేడియేషన్ ప్రభావాన్ని ఎదుర్కొంది! పాతళాంభవనం కుప్పకూలి అరకాస పజీవసమాధి అయ్యాడు. బయటకు ఇంధనటాంకులేలి ఉంటుందనుకున్న అయితే అంతటి భీభత్సంలోనూ నేను ధైర్యం కోల్పోలేదు. ఎందుకంటే అప్పటికే రోటి విద్యార్థులలోపాటుఆర్మీ శిక్షణ పొందిన నాకు ఆ దృశ్యం భయమనిపించలేదు. ఆ రోజుల్లోనే సాటివిద్యార్థులు కొందరు అయుధాలు ఏళ్ళ క్రితం వెలసిన హిరోషిమా మ్యూజియంను ఇంతవరకు మా చుట్టుప్రక్కల మంది సందర్శించారని కావామెటో తెలియజేశాడు. శాంతి విలువ ఎంతో గొప్పదో చాటడానికి తమ మ్యూజియం విదేశీ యాత్రికుల సరరంగను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పాడు. మ్యూజియం ముఖద్వారంలోనే సందర్శకుల గ్యాలరీలో ఒక శిలా శాసనాన్నిబట్టి చూస్తే బాంబుదాడికిముందురోజుల్లోనే అక్కడి శాస్త్రజ్ఞులు అణుబాంబుగురించి పరిశోధనలు జరిపారని తెలుస్తోంది.

అయితే సర్వవిధ్వంసం సృష్టించగల అణుబాంబును ఏ దేశమూ తయారుచెయ్యలేదని నమ్మినవారికి అప్పటికే అమెరికా లో రంగంలో ఎంతో ముందుకు వెళ్ళిందని తెలిపాడు. బాంబుపెట్టుకునవ కాంక్రీట్ గోడలలో కట్టిన పరనాలు మినహా అన్నీ నేలమట్టమైనాయి. బాంబు పడినచోట చుట్టూ రెండు కిలోమీటర్ల పరిధిలో అంతా నష్టపడింది. ఆకాశంనుంచి పడిన 43 సెకన్లకు బాంబుపేలింది అని తర్వాత ఒక సెకనులోని పదివేల వంతు కాలంలో ఏర్పడిన అగ్నిగోళం 3లక్షల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతను పుట్టించిందనీ తెలుస్తోంది. బాంబుసోకిన ప్రాంతం చుట్టు పక్కల మూడు కిలోమీటర్ల పరిధిలో ఉన్న మనుషులు బట్టలకు నిప్పంటుకోవడం, జుట్టు విరిగిపోవడం, జనం లంకెపట్టుమీద అవయవాలు కదిలిందగంగనం వంటి భయంకర అనుభవాలు హిరోషిమా మ్యూజియంలో కానవస్తున్నాయి.

అప్పటి తన భయంకర స్మృతులను కంఠోస్తూ ఆ నాటి మృత్యుహేలను ఆయన వివరించాడు. "ఉదయం 8.15 రోజూచూదిరే ఏ.బి—29 విమానం ఆకాశంలో తిరగడం మొదలు పెట్టింది. అప్పుడు స్కూల్లో రోటివిద్యార్థులం మధ్య పాఠాలు వింటున్నాను. విమానం తిరుగుతున్న, సైరన్‌వినపడడంలేదని అంతా గుసగుసలాడుతున్నారు. ఇంతలో ఎవరో అదుగో విమానం అన్నారు. అదేదో మాడ్డామని కిటికీదగ్గర పట్టుపట్టినట్టు పైకి చూస్తున్నాను, ఇంతలోనీలిరంగులో ఇది అతర్వాత మ్యూజియంగా వెలసిరదో తటుక్కున మెరిసింది. లంకే! నేనుంది. అణుధీభత్సంలో ఉత్పన్నమైన స్పృహకోల్పోయాను. ఆ తర్వాత ఉద్ధ తరంగం ప్రభావాన్ని పీడనాన్ని, వెంటగంటలంతకానీ స్పృహరాలేదు. అతి బాంబు పేలుడు తర్వాత కష్టంమీద లేచినిలుచుని చుట్టూచూస్తే సంభవించే రేడియేషన్ ప్రభావాన్ని ఎదుర్కొంది! పాతళాంభవనం కుప్పకూలి అరకాస పజీవసమాధి అయ్యాడు. బయటకు ఇంధనటాంకులేలి ఉంటుందనుకున్న అయితే అంతటి భీభత్సంలోనూ నేను ధైర్యం కోల్పోలేదు. ఎందుకంటే అప్పటికే రోటి విద్యార్థులలోపాటుఆర్మీ శిక్షణ పొందిన నాకు ఆ దృశ్యం భయమనిపించలేదు. ఆ రోజుల్లోనే సాటివిద్యార్థులు కొందరు అయుధాలు కూడా తయారు చేసేవారు.

ఈ సంఘటన జరిగాక కాబా మొదో తరచురక్తం కక్కుకునేవాడు. ఏదాది పాటు ఒంటి మీద సరిగా స్పృహ ఉండేది కాదు. నెత్తిమీద వెంట్రుకలు లేకుండా అంతామాడిపోయింది. అయితే తాను త్వరగా కోలుకోవడానికి కొండమీద గుడిలో తన తల్లి చేసిన ప్రార్థనలు, కొండమీద మొలిచే మొక్కలు ఆకులతో ఆమె రోజూ పరకు రసి ఇవ్వడం కారణమంటాడాయన. ఇప్పుడాయన తక్కగా ఆరోగ్యంతో ఉండడమే కాదు. ఈ 42 ఏళ్ళలో తనకుతుత్తి చేసింది లేదని చెబుతున్నాడు. ఆయన నెత్తిమీద జుట్టు కూడా మామూలుగా వచ్చింది.

శాంతి స్థాపన ఆశయంతో 40 ఏళ్ళ క్రితం వెలసిన హిరోషిమా మ్యూజియంను ఇంతవరకు మా చుట్టుప్రక్కల మంది సందర్శించారని కావామెటో తెలియజేశాడు. శాంతి విలువ ఎంతో గొప్పదో చాటడానికి తమ మ్యూజియం విదేశీ యాత్రికుల సరరంగను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పాడు. మ్యూజియం ముఖద్వారంలోనే సందర్శకుల గ్యాలరీలో ఒక శిలా శాసనాన్నిబట్టి చూస్తే బాంబుదాడికిముందురోజుల్లోనే అక్కడి శాస్త్రజ్ఞులు అణుబాంబుగురించి పరిశోధనలు జరిపారని తెలుస్తోంది.

అయితే సర్వవిధ్వంసం సృష్టించగల అణుబాంబును ఏ దేశమూ తయారుచెయ్యలేదని నమ్మినవారికి అప్పటికే అమెరికా లో రంగంలో ఎంతో ముందుకు వెళ్ళిందని తెలిపాడు. బాంబుపెట్టుకునవ కాంక్రీట్ గోడలలో కట్టిన పరనాలు మినహా అన్నీ నేలమట్టమైనాయి. బాంబు పడినచోట చుట్టూ రెండు కిలోమీటర్ల పరిధిలో అంతా నష్టపడింది. ఆకాశంనుంచి పడిన 43 సెకన్లకు బాంబుపేలింది అని తర్వాత ఒక సెకనులోని పదివేల వంతు కాలంలో ఏర్పడిన అగ్నిగోళం 3లక్షల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతను పుట్టించిందనీ తెలుస్తోంది. బాంబుసోకిన ప్రాంతం చుట్టు పక్కల మూడు కిలోమీటర్ల పరిధిలో ఉన్న మనుషులు బట్టలకు నిప్పంటుకోవడం, జుట్టు విరిగిపోవడం, జనం లంకెపట్టుమీద అవయవాలు కదిలిందగంగనం వంటి భయంకర అనుభవాలు హిరోషిమా మ్యూజియంలో కానవస్తున్నాయి.

భారతీయ సినిమా ప్లాటినం జూబిలీ స్టాంపులు వేయాలి

న్యూఢిల్లీ, నవంబరు 2: భారతీయ సినిమా75ఏళ్లు పూర్తిచేసుకుంటున్నందున సంవత్సరం వచ్చే ఏడాదిలో స్మారక తపాలా బిళ్ళలు విడుదల చేయాలని చలన చిత్ర పరిశ్రమ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. వచ్చే ఏడాదిలో కనీసం ఐదు సందర్భాలలో స్మారక తపాలా బిళ్ళలు విడుదల చేయాలని భారత ఫిలిం సమాజ్య ప్లాటినంజూబిలీకమిటీ అధ్యక్షుడు శ్రీ జి. వి. సిప్పీ కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ శ్రీ అర్జున్‌సింగ్‌కు వ్రాసిన లేఖలో కోరాడు.

1913 మే 3వతేదీన దాదాసాహెబ్ ఫాల్కే తన తొలిచిత్రం "రాజా హరిశ్చంద్రా"ను ప్రదర్శించవలెనని, ఆ రోజున ఒక తపాలాబిళ్ళ విడుదల చేయాలని శ్రీ సిప్పీ కోరాడు.

వచ్చే జనవరిలో త్రివేంద్రంలో ఏర్పాటుచేసే చలనచిత్రోత్సవంలోనూ, మార్చిలో ప్లాటినం జూబిలీ ఉత్సవాలు మద్రాసులో ప్రారంభమయ్యే సందర్భంలోనూ, 1918లో తొలి చిత్రం "దిండిమంగల్"నిర్మించదలిచిన కళాకర్తలోనూ, 1918 లో "కీచకవధ" నిర్మించబడిన దక్షిణాదిలోనూ స్టాంపులు విడుదలచేయాలని ఆయన కోరాడు.

ప్లాటినం జూబిలీ ఉత్సవాలు మార్చిలో ప్రారంభమై, డిశంబరులో ఢిల్లీలో ముగుస్తాయి.

భారతీయ సినిమా రజతోత్సవాలను జవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభించాడు. స్వర్ణోత్సవాలను శ్రీమతి ఇందిరా గాంధి ప్రారంభించాడు. అందువల్ల ప్లాటినం ఉత్సవాలను ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి ప్రారంభించడమే సమంజసంగా వుంటుందని శ్రీ సిప్పీ అన్నాడు.

విరాట్ హిందూ సమ్మేళనం

సంగారెడ్డి, నవంబరు 2: నవంబర్ 8వ తారీఖున సంగారెడ్డి లో దారి ఎత్తున జరిగే విరాట్ హిందూ సమ్మేళనంను ఏర్పాట్లు జరుగుతున్నాయి ఈ సందర్భంగా బి. హెచ్. ఇ. ఎల్ టౌను షిప్పులోను భారతినగర్ కాలనీలోను అనేక కార్యక్రమములు చేపట్టటం జరుగుతున్నది.

గత 18వ తేదీన బి.హెచ్.ఇ.ఎల్ కాలనీలోని శ్రీవెంకటేశ్వరదేవాలయం నందు "భారతమాత సమారాధన" కార్యక్రమం అనందోత్సవాలతో జరిగింది. వందకుటుంబాలు వాడ పాల్గొన్నాడు. పూజా కార్యక్రమంలో అన్ని పుణ్యతీర్థాలను పుట్టినిల్లు పకల దేవతా విలియము, కర్మభూమి, మాతృ భూమి అయిన భారత మాతకు పూజాదికాలు మనంగా నిర్వహించబడ్డాయి. భారత మాత పూజలంటే అన్ని దేవతలను ఒకే సమయంలో పూజ చేసే అవకాశం అని వక్తలు ఆ సందర్భంగా అన్నారు.

ఎ. పి. ఐ. డి. సి. కి చైర్మన్‌గా డా॥ భానూప్రసాద్

హైదరాబాదు, నవంబరు 2: ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్‌బోర్డ్ ఆఫ్ డిరెక్టర్లను చేర్మన్‌గా స్టేట్ డెవలప్‌మెంట్ బోర్డు సభ్యుడు డా॥ ఎన్. భానుప్రసాద్‌ను రాష్ట్ర ప్రభుత్వం చేర్మన్‌గా నియమించింది.

మనోజ్ 'జానపద నృత్య, సంగీత విభావరి'

ఒక్కొక్క ప్రాంతానికి, దానికు, ప్రజలకు ప్రత్యేకమైన సాహిత్యం, అలవాట్లు, అభిరుచులు, ఆటలు, పాటలు, వంటలు, కళలు ఉంటాయి. తెలుగు జానపదసాహిత్యంలో ఎన్నో అందాలుంటాయి. ఒక్కొక్క గేయం, కళ, సామెత విశదంగా పరిశీలిస్తే, ఒక్కొక్క పరిశోధన వ్యాసానికి తగినంత, సమాధానాన్ని అందిస్తాయి. తెలుగు జీవనపద గేయాలలో పనిపాటలకు ప్రత్యేకస్థానం ఉన్నది. పల్లు దంచేటప్పుడు, విసిరేటప్పుడు, నాట్లు వేస్తూ, 'కోతలుకోస్తూ, రాళ్ళుకొడ్తూ పాడే పాటలన్నీ ప్రసిద్ధ జానపద గేయాలే. ఇటువంటి ఉత్తమసాహిత్యం తగినంతగా ప్రచారంలోకి రాలేదు అని చెప్పటం అతిశయోక్తి కావేరదు. ఈ కృషిలోతో మొన్నే శ్రీ దేవవ్రత నేతృత్వంలో రవీంద్ర భారతిలో జరిగిన జానపద సంగీత నృత్య విభావరి ప్రజలనమీయమైన ప్రదర్శన. ఆదివారం కార్యక్రమం చైతన్య కళా భారతి వరంగల్ వారి సమర్పణ.

ఆదివారం జానపదనృత్య, సంగీత కార్యక్రమం 'దవ్వులాడి' పాత్రతో మొదలయింది. "దవ్వుకొట్టి దడ పెయ్యనా, గజ్జెకట్టి గంతెయ్యనా" అని సారంగపాణి మధురంగా గానంచేశారు. తర్వాత, 'మాదుపట్నం వెళ్తున్నాడు. రంగమ్మ సాగనంపుతూ "మావా! మంగయ్య! పైంగిరో" వీధ్యోగులు చెప్తుంది. తర్వాత మనోజ్‌కుమార్ మిమిక్రీ జనరంజకంచేసి ప్రేక్షకుల ఆదరాభిమానాలకు నోచుకున్నాడు. మొదట్లో 'గన్స్‌ఆఫ్ నెవరోన్'లోని తుపానుదృశ్యం తన గొంతుక ద్వారా ప్రదర్శించాడు. తర్వాత రాజీవ్‌గాంధి, ఇందిరాగాంధి, ఎన్. టి. ఆర్, అక్కినేని, నూరన్‌ప్రసాదు మాటలు, సంధానతలు మనోజ్‌కుమార్ ద్వారా విన్నాము— ఆ తర్వాత అనూరాధ "పల్లు! పల్లు" అనే జానపదనృత్యం ద్వారా గజ్జెల సింగారాన్ని, గాజుల వయ్యారాన్ని వలకబోసింది. అయితే, నృత్య కళాకారిణి ఇంకా ఆకర్షణీయమైన దుస్తులు ధరించి వుండిన బాగుండేది. అయితే సారంగపాణిగారి గాత్రం ఈ అంశమునకు ఎంతో బలాన్నిచ్చింది. సుహాసిని చేసిన "వింగారి; చిన్నారి" అనే నృత్యం అంతగా రక్తి కట్టలేదు. గాత్రంలో వినిపించిన వైవిధ్యం నాట్యంలో కనిపించలేదు. అయితే, తర్వాత రవీంద్ర చేసిన "కోడూరోళ" నృత్యం ప్రశంసనీయ పద్ధతిలో జరిగింది. సారంగపాణి గాత్రం, మనోజ్‌కుమార్ మిమిక్రీ ఈ నృత్యం రక్తికట్టటానికి ఎంతగానో దోహదపడ్డాయి. "నడుస్తున్న చరిత్ర" అనే నృత్య నాటికద్వారా శ్రీ పై సమాజంలో జరుగుతున్న అత్యాచారాలు- సతీ సహగమనం, వరకట్నపిశాచం, అత్తింపోడుతు-స్పష్టంగా చూపబడ్డాయి. దీనికి రచన, దర్శకత్వం వహించ దేవవ్రత్ సమర్థవంతంగా నిర్వహించాడు. దీనికి సారంగపాణి గాత్రం ఎంతో ఉదాత్తగుణగనేసింది. 'రుపాకి రాముడు'గా ప్రవీణ చంద్ర, దేవవ్రత్ గ్రామం నుండి పట్నం వచ్చిన గ్రామీణుడు పడేబాధలను కన్నులకు కట్టినట్లుగా చూపించేడు.

వాద్య సహకారం శ్రీవెంకట్ సమకూర్చగా వ్యాఖ్యానం శ్రీహరనాథ్ రావు సమకూర్చారు. అన్నివిధాలా, ప్రశంసనీయమైన ప్రదర్శన!

నాయక్రి

త్రిపురారం పోలీసు స్టేషన్ ప్రారంభం

మిర్యాలగూడ, నవంబరు 2: నల్గొండ జిల్లాలో పదహారు మండల కేంద్రాల్లో పోలీస్‌స్టేషన్లు ప్రారంభిస్తున్నామని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ ఎ. కె. ఖాన్ అన్నాడు. మిర్యాలగూడ డివిజన్‌లోని త్రిపురారం మండలకేంద్రంలో పోలీస్‌స్టేషన్ ప్రారంభించిన అనంతరం ప్రసంగిస్తూ, మండల కేంద్రాలలో అన్ని కార్యాలయాలున్నాయి. పోలీస్ స్టేషన్ కూడా అవసరమని మొదటి విడత శాంతి భద్రతల పరిస్థితిని అంచనా వేసి అవసరమున్నచోట పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నామని అయన అన్నాడు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కోదాడలో రూరల్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపాడు. ప్రస్తుత పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న సిబ్బందినుండే కొత్త స్టేషన్లకు సిబ్బందిని పద్ధతాటు చేస్తున్నామని తెలిపాడు.

ప్రస్తుతం ఒక ఎస్.ఐ. ఒక హెడ్ కానిస్టేబుల్. అడుగుడు కానిస్టేబుల్‌తో నిర్వహించగలమని తెలిపాడు. అదనపు సిబ్బందికోసం ప్రతిపాదనలు పంపామని తెలిపాడు. నిరాడంబరంగా జరిగిన ఉత్సవంలో డి.యస్.పి. శ్రీ ఎ. వి. నర్సింహారావు. తదితరులు పాల్గొన్నారు.

సారా కాంట్రాక్టు తెచ్చినకొట్లాట

సూర్యాపేట, నవంబరు 2: సూర్యాపేట తాలూకా, అత్మకూరు మండలంలోని నెమ్మికల్లు గ్రామంలో సోమవారం 26వతేదీ ఉదయం ఇరు వర్గాల మధ్యన కొట్లాట జరిగింది. కొట్లాటలో శ్రీ వీరబోలు సత్తిరెడ్డికి తల పగిలి మొత్తం 11, కుట్లు పడినవి. శ్రీ వి. సత్తిరెడ్డితో పాటు, శ్రీయుతులు, పందిరి కృష్ణారెడ్డి, బయిర మల్లయ్య, దామల సత్తిరెడ్డి, జిలుంగిచిన మల్లయ్య, వీరబోయిన పాపయ్య, నెల్లూట్ల వెంకన్నలకు దెబ్బలు తగలగా అందరు సూర్యాపేట ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సూర్యాపేట రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

ఈ తగాదా, సారాయి కాంట్రాక్టుకు గ్రామానికి ఇచ్చే రూపాయల గూర్చి వచ్చింది. గత మూడు సంవత్సరాల నుండి సారాయి కాంట్రాక్టర్లు గ్రామానికి, 12, 16, 18వేలరూపాయలు ఇస్తున్నారు. అదే విధంగా ఈ సంవత్సరం కూడ సారాయి రేటు పొందునాటు విషయంలో గత మూడు సంవత్సరాలు నుండి సారాయి కాంటాక్టు నుండి వచ్చిన మొత్తం రూపాయి లెక్కలను గ్రామ సర్పంచ్ శ్రీ వెంకటేశ్వర్లను అడిగారు. అతను సరిగా లెక్కలు చెప్పలేదని ఈ సంవత్సరం దర పొందు బాటు విషయంలో గ్రామస్థులు పాల్గొన్నారు. లెక్కలు అడిగినందుకు. పొందుబాటు విషయంలో గ్రామస్థులు పాల్గొనడం ఇష్టంలేని గ్రామ సర్పంచ్ రెండు మూడు రోజుల నుండి గ్రూపులు చేసాడనే, సోమవారం ఉదయం ఒక ప్లాను ప్రకారం తమపై దాడి జరిపినట్లు, శ్రీ దామల సత్తిరెడ్డి (దెబ్బలుతగుల్తున వ్యక్తి) ఆంధ్రపత్రిక విలేఖరితో అన్నారు. ఈ ఘర్షణ కేవలం సారాయి కాంట్రాక్టరు గ్రామానికి ఇచ్చే రూపాయం గూర్చి వచ్చిందే కాని, రాజకీయ కారణ కావని నెమ్మికలు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ (సూర్యాపేట) తాలూకా నాయకుడు శ్రీ తుంగయుత్తి లక్ష్మీనరసింహారావు తెలియచేశారు.

మిమిక్రి, వెంట్రిలాక్విజమ్ శిక్షణా తరగతులు

హైదరాబాద్, నవంబరు 2: దివిజా సాంస్కృతిక సంస్థ వివిధ రంగస్థల కళలలో ఆసక్తిగలవారికి శిక్షణా తరగతులను నిర్వహించనున్నది. గతంలో మూకాభినయంలో 10 రోజుల శిక్షణా శిబిరాన్ని నిర్వహించిన దివిజ సాంస్కృతిక సంస్థ: మాడపాటి సుకుమార్ బాలవిభాగం సంయుక్త ఆధ్వర్యంలో 1987 నవంబరు మొదటివారంనుండి సుల్తాన్ బజారులోని శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో మిమిక్రి. వెంట్రిలాక్విజమ్‌లో సాంకేతిక పరమైన శిక్షణ ఇవ్వడానికి మూడు నెలలపాటు శిక్షణా తరగతులను నిర్వహించనున్నారు. హైదరాబాదులో రెండు తరగతులు దాన్నగరు శని, ఆదివారాలలో నిర్వహించబడే ఈ తరగతులలో 10 ఏళ్ళ నుండి 20 ఏళ్ళ లోపు వారు శిక్షణ పొందుటకు అర్హులు.

బాలబాలికలలో యువతరం వారిలో సభ్యతకు తనం పెంగొట్టి వాక్చాతుర్యం, సమయస్ఫూర్తి, భాషాపాటవం, గాత్రశుద్ధి పెంపొందించి, అభినయం పట్ల ఆసక్తిని కలిగించే ఈ శిక్షణా తరగతులను కోర్చు డైరెక్టరుగా ప్రముఖ వెంట్రిలాక్విస్ట్ శ్రీమిమిక్రి శ్రీనివాస్ నిర్వహిస్తాడు. ఈ శిక్షణ తరగతులా నవంబరు 14 నుండి ఫిబ్రవరి 14 వరకు నిర్వహించబడును.

పూర్తి వివరాలకు కార్యదర్శి, దివిజ 2-2-1975-22, బాగ్ అంబర్‌పేట హైదరాబాదు-13 చిరునామాకు వ్రాసి గాని, శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలోగాని సంప్రదించవచ్చును.

త్రాగునీటి బోరుతో చీనీతోట పెంపకం

తాడిపత్రి, నవంబరు 2: అనంతపురం జిల్లాలోని అనేక గ్రామాల ప్రజలు మంచినీరు లభ్యంకాక నానాఅవస్థలూ పడుతుండగా ప్రభుత్వం చేసిన త్రాగునీటి బోరుతో చీనీతోట పెంచుతున్న సంఘటన ఇటీవల వెలుగులోకి వచ్చింది.

అనంతపురం జిల్లా తాడిమర్రి మండలంలోని చమకుంట్లగ్రామం సమీపంలో కె.ఎస్.పాలెం వద్ద 1984వ సంవత్సరంలో ప్రభుత్వం ఒక మంచి నీటి బోరు వేసింది. గ్రామం వెలుపల వేసిన ఈబోరు సమీపంలో ఒకే ఒక ఇల్లుఉంది. అక్కడ బస్సులు కూడా ఆగవు. జనసంచారం లేని చోట ఈ బోరు ఎందుకు వేశారో కూడా స్థానికులకు అర్థం కావడం లేదు.

ఇదిఇలా వుండగా బోరు సమీపంలో ఉన్న ఒకే ఒక ఇంట్లో ఉంటున్న కమలమ్మ, ఈ బోరుబావి నీటిని చీనీతోటల పెంపకానికి వినియోగిస్తున్నట్లు తెలిసింది. బోరుకు ఉన్న హెండిల్ తీసివేసి, పైపుమోటారు అమర్చి తమకు ఉన్న రెండెకరాల చీనీతోటకు ఆ నీరు వినియోగిస్తున్నది.

ఈ విషయం తెలిసిన తాడిమర్రి ఎం. ఆర్. వో. యల్లనూరు పోలీసు స్టేషనులో పిర్యాదు చేయగా ఎస్. ఐ. శ్రీకె.చెన్నప్ప కేసు రిజిస్టరు చేసి దర్యాప్తు చేస్తున్నారు. (సం)

హరిజనులకు ముర్రా దూడల పంపిణీ

కడప, నవంబరు 2: కడపలోని పశువుల అనుపత్రి ఆవరణలో జరిగిన సభలో నిద్దివలం మండలానికి చెందిన రాజంపేట గ్రామస్థులైన 57మంది హరిజన లబ్ధిదారులకు ఆర్థిక కార్యక్రమాల మంత్రి శ్రీ వి. రామచంద్రయ్య ముర్రా జాతి ఎద్దుదూడలను పంపిణీ చేశారు.

ఈ దూడలను పవ్వంగా పోషించి, ఆర్థిక ప్రగతిని సాధించాలని లబ్ధిదారులను మంత్రి కోరారు. వి. రాజంపేట గ్రామంలో హరిజనులకు 27 గృహాల సముదాయాన్ని త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. బలహీన వర్గాల గృహ నిర్మాణ పథకంలో నిర్మిస్తున్న ఈ కాలనీని త్వరగా పూర్తిచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

అన్ని గ్రామాలోను పశువుల పెట్లను నిర్మిస్తామని పశు సంవర్థక శాఖ జాయింట్ డైరెక్టరు శ్రీ సి. జనార్థనసింగ్ తెలిపాడు.

హరిజన సేవాపథకంలో జిల్లాలో పంపిణీ చేయడానికి ఏడువేల ముర్రా జాతి గేదె దూడలను సేకరించామని జిల్లా హరిజన అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు ప్రకటించాడు. డాక్టరు రెడ్డప్ప ధన్యవాదాలుతెలిపారు.

జమ్ము ఉగ్రవాదులకు పాక్ అండదండలు

జమ్ము, నవంబరు 2: సరిహద్దు భద్రతా దళం చేతిలో చిక్కిన వీడుగురు ఉగ్రవాదులు తమకు అంతర్జాతీయ ఉగ్రవాద, స్మగ్లర్ల ముఠాలతో సంబంధంవుందని, వారు తమకు ఆయుధాలను అందించే వారని అంగీకరించారు.

వీరితో కలిసి పని చేస్తున్న మరో యిద్దరు ఉగ్ర వాదులు జమ్ము జిల్లాలోని రణబీర్ సింగ్ పురాకు చెందిన వారిని తెలుస్తోంది. వీరందరూ ఆయుధాలు కొనడానికి విదేశాలలోని కొందరు ఉగ్రవాద నాయకులు ఆర్థిక సహాయం చేస్తున్నారని పెల్లడైంది.

ఈ అయిదుగురూ డి. 11, 42, 444లు విలువైన రాలర్లు' కెక్కించుకొని పాకిస్తాన్‌కు వెళ్ళడానికి ప్రయత్నిస్తుండగా సరిహద్దు భద్రతా దళం చేతికి చిక్కారు.

వీరుగతకొద్ది సంవత్సరాలుగాపంజాబు జమ్ము సరిహద్దుల గుండా పాకిస్తాన్‌కు తరుచు వెడుతూ వుండేవారని, వారు పాకిస

వ్యవసాయ కార్మికులకు బీమా

(1 వ పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి చెప్పారు.

వ్యవసాయ కార్మికుడు పనిచేసే చెయ్యి రూపాయలు బీమా పథకం క్రింద లభించగలదని, ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చెరిసగం చెల్లిస్తాయని శ్రీ రామారావు చెప్పారు.

రాష్ట్రంలో 5 లక్షల వ్యవసాయ కార్మికులకు కుటుంబాలు ఫున్నట్లు అంచనా వేశారు. ఈ పథకం క్రింద సాలీనా రూ 33 లక్షలు ప్రీమియం కింద ఖర్చు చేస్తుందనీ, పోలీసుల గ్రూప్ బీమా పథకానికి రూ 17 లక్షలు ఖర్చు చేస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు.

కృష్ణాజిల్లాలో దాళ్వాకు నీరు

కృష్ణాజిల్లాలో దాళ్వాపంట (రెండవ పంట)కు మూడురోజుల ఎకరాలకు నీటి సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.

రెవెన్యూమంత్రిని పట్టించుకోని మంత్రులు

సచివాలయంలో జరిగిన కరువు సహాయ కార్యక్రమాల సమీక్ష సమావేశానికి రెవెన్యూ మంత్రి శ్రీ శ్రీనివాసులురెడ్డి హాజరుకాగా, ఆయనను ఇతర మంత్రులు పట్టించుకోనట్లు తెలిసింది. మంత్రి వర్గంలో నెంబర్ టూ మంత్రిగా ప్రకటించుకున్న శ్రీ శ్రీనివాసులురెడ్డి సమావేశానికి రాగానే అప్పటికే అక్కడకు వచ్చిన అనేక మంది మంత్రులు శ్రీ రెడ్డిని చూసీచూడనట్లు నటించి, కొందరు పైపు చూసుకోవడం, మరికొందరు మరోవైపు తిరిగి అధికారులతో మాట్లాడడం జరిగింది. ఒక్క ఆర్థిక శాఖ మంత్రి శ్రీ వి. మహేంద్రనాథ్ మాత్రం శ్రీ రెడ్డికి నమస్కరించినట్లు తెలిసింది.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించేందుకు రాగానే శ్రీ శ్రీనివాసులు రెడ్డి ముఖ్యమంత్రికి నమస్కారం పెట్టగా, ఆయన శ్రీ రెడ్డిని ఒకసారి చూసి ఊరుకున్నారు.

అనంతరం శ్రీ రామారావు, రెవెన్యూ మంత్రి శ్రీరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రావీణ్‌కుమార్ సహాయ కమీషనర్ శ్రీ ఎస్. పంతానం వేదికపై ఆసీనులైన తర్వాత సమావేశం జరిగింది.

మామిడి కాల్వపై వంతెన మంజూరు

ఇలా ఉండగా నెల్లూరు జిల్లాలో ఊటుగుంట పాలెం–రుద్రవరం మధ్య మామిడి కాల్వపై రు. 39 లక్షలు వ్యయం కాగల వంతెనను రోడ్లు భవనాల శాఖ మంజూరు చేసినట్లు శ్రీ రెడ్డి తెలిపారు.

96వ రోజు



దర్శన్‌సింగ్ కలచెదిరింది

చండీఘర్, నవంబర్ 2:

రాజకీయరంగంలో ఒకవ్యక్తి హఠాత్తుగా మెరుపులా మెరిసి అంతలోనే కనుమరుగైపోవటం సహజం. పదవులూ "క్షణక్షణమల్" అన్నట్లుగా మారిపోతూంటాయి.

నిక్కు రాజకీయాలలో యిటీవల అకల్‌తక్త్‌ను అధిరోహించిన శ్రీదర్శన్ సింగ్ కథకూడా యింతే. సిక్కుల అధ్యాత్మిక, సర్వోచ్చపీఠంఅకల్‌తక్త్.

ఇప్పుడు అటువంటి అధ్యాత్మిక పీఠానికి పోలీసులు గాలిస్తున్న ఉగ్రవాది నేరస్తుడు, మత చాందసవాది గురుబచన్ సింగ్ మనోచహల్ అధ్యక్షుడు. అదివరకే!

1986 రిపబ్లిక్ దినోత్సవంనాడు పంజాబ్ ఉగ్రవాదులేమితవాది అయిన ప్రొఫెసర్ దర్శన్‌సింగ్‌ను అకల్‌తక్త్ పీఠాన్ని ఎక్కించారు. ఆనాడు స్వర్ణాలయ ప్రాంగణంలో 'ఖలిస్తాన్' నినాదాలు మిన్నుముట్టాయి. అయితే తర్వాత కాలంలో ఆయన ఉగ్రవాదులతో చేతులు కలిపి పనిచేస్తున్న అకాలీ నాయకుల వలలో పడిపోయారు.

ప్రొ॥ దర్శన్‌సింగ్‌ను ఎన్నుకోవటంలో నిక్కునాయకులు జి.ఎస్.టోహ్రా సుఖ్‌జిందర్‌సింగ్‌లపాత్రనామమాత్రమే, దర్శన్‌సింగ్ తమ చెప్పుచేతలలోవుంటారనే ఉద్దేశంతో ఉగ్రవాద యువకులు యీవని చేశారు. స్వతహాగా ఉగ్రవాదులతో ఏకీభవించకపోయినా దర్శన్ సింగ్ యీ పదవిని స్వీకరించారు.

సిక్కులలో ఎవరికైనా అత్యున్నతమైన అకల్‌తక్త్‌ను అధిరోహించటం ఒక స్వర్ణ స్వప్నం. అవాంచ దర్శన్ సింగ్‌ను యీ పదవికి ఒప్పుకునేలా చేసింది. అయితే పదవి స్వీకరించిన నాటి నుండి స్వర్ణాలయంలోని సిక్కు ఉగ్రవాదులతో వ్యవహరించటంలో దర్శన్‌సింగ్ అనేక సమస్యలు సృష్టించారు.

వారిలో అనేకమంది యువకులు. ఏ కోశానా ఖలిస్తాన్ డిమాండ్ నుండి అంగుళమైనా వెనుకకగని జాతి అది. అటువంటి కడుదుగ్గోన చాందసవాదులతో వ్యవహరించటం దర్శన్‌సింగ్‌కు తమాషా కాదు.

కేంద్రం పట్ల దర్శన్‌సింగ్ అనుసరిస్తున్న మెతకవైఖరిని విడనాడాలని ఆయనపై వారు ఒత్తిడి పెంచారు. తమతో కలసి పనిచేయకపోతే పరిస్థితులు విషమిస్తాయని కూడా ఆయనను వారు హెచ్చరించారు.

చివరకు దర్శనింగ్ అమృత్‌సర్ వదలి చండీఘర్ సమీపంలోని తన స్వగ్రామం జీరక్‌పూర్‌కువెళ్లిపోయారు. అకల్‌తక్త్‌నాయకత్వం కన్నా ఆయనకు ప్రాణాలే తీపి అని అనిపించి వుంటాయని కొన్ని సిక్కు వర్గాల వారు అన్నారు.

అయితే పంజాబ్ ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆలోచించకొని వీలయితే నేడుగా కేంద్రంతో చర్చించే ఆలోచన కోసం ఉగ్రవాదులకు కాపలా నినంత 'వ్యవధి' యివ్వటానికే జాను యిలా వచ్చేశానని దర్శన్ సింగ్ అన్నారు. "రగిన సమయం"లో తాను తిరిగి స్వర్ణాలయానికి వెడతానని ఆయన చెప్పినా ఆ 'సమయం' రాకుండానే ఆయన స్థానంలో మరోకడు నియమితుడైనాడు.

స్వర్ణాలయంలో దీపావళి నాడు 'సర్బత్‌ఖాల్సా' నిర్వహణకు ఉగ్రవాదులు ఏర్పాట్లుచేశారు. దానిని విఫలం చేయటంలో పంజాబ్ ప్రభుత్వం సఫలమైంది. అయితే ఉగ్రవాదులు 'సర్బత్‌ఖాల్సా'లో ఆమోదించిన తీర్మానాలు అంటూ చేతివ్రాతలోవున్న తీర్మానాలను అమృత్‌సర్ విలేఖరులకు అందించారు.

అసలు సర్బత్‌ఖాల్సాజరుగకపోయినా రహస్యంగా కొందరు ఆమోదించిన తీర్మానాలే అయినా విలేఖరులు వాటిని తమ పత్రికలకు పంపారు. అవి ప్రభుత్వపైపై అకల్‌తక్త్-ఉగ్రవాద రాజకీయ పరిణామాలను సర్వులకూ తెలియపరిచాయి.

ఆ తీర్మానాలలో వారు దర్శన్ సింగ్‌ను "సిక్కుసంఘద్రోహి" అని దుయ్యబట్టారు. ఆయన స్థానంలో పోలీసులు గాలిస్తున్న ఉగ్రవాది గురుబచన్ సింగ్ మనోహల్‌ను నియమించారు.

దీనితో దర్శన్‌సింగ్ రాజకీయ జీవితం ముగిసిపోయిందని పరిశీలకులభావన. సిక్కు మతగీతాలను గురుబాణిని అత్యంత మధురంగా పాడగలిగిన యీ గాయకుడు ఆ గానంలోనే ధనికుడైనాడు. ప్రస్తుత పరిణామాలను నిష్పక్షపాతంగా పరిశీలిస్తే దర్శన్ సింగ్‌కు రాజకీయంగా సిక్కు రాజకీయాలలో స్థానం లేకుండా పోయింది. పంజాబ్ రాజకీయ రంగంలో ప్రొఫెసర్ దర్శన్‌సింగ్ అధ్యాయం ముగిసినట్లే.

తూడు కోసం, గుడ్డ కోసం, నీడ కోసం ఎంత, కాలం [illegible] ఎదురు తన్నులు

కోస్తా ఆంధ్రకు వెనుగాలులు, భారీవర్షాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, నవంబర్ 2:

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం నెల్లూరుకు ఆగ్నేయంగా 200 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైనట్లు హైదరాబాద్ వాతావరణ కార్యాలయం తెలిపింది. ఈ వాయుగుండం ఈరోజు సాయంత్రానికి నెల్లూరు మద్రాసు మధ్య తీరాన్ని దాటగలదని భావిస్తున్నారు.

దీని ప్రభావం వల్ల నెల్లూరు ప్రకాశం, గుంటూరు, కృష్ణ, తూర్పు గోదావరి పశ్చిమ గోదావరి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, గుంటూరు, కృష్ణాజిల్లాలలో ఈరోజు మధ్యాహ్నం నుంచి వచ్చే 36 గంటలలో భారీ వర్షం పడగలదని వాతావరణ కార్యాలయం తెలిపింది.

సోమవారం ఉదయం నుంచి తీర ప్రాంతాలలో గంటకు 80 నుంచి 100కి.లో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచవచ్చునని ఈ కేంద్రం అధికారులు తెలిపారు.

ఏడవ నెంబర్ ప్రమాద సూచికను వాడ పట్నం, కృష్ణ పట్నం రేవుల వద్దను అరవ నెంబర్ ప్రమాద సూచికను మచిలీపట్నం భీమునిపట్నం కళింగపట్నం రేవుల వద్ద ఎగుర వేశారు.

ఈ తీర ప్రాంతాలలో అన్ని జిల్లాలలో సహాయ కార్యక్రమాలు వెంటనే చేపట్టడానికి జిల్లా పాలనా యంత్రాంగాలు సర్వసన్నద్ధమైనట్లు ఇక్కడ అధికారులు తెలిపారు.

రాజీనామాకు ద్రోణంరాజు డిమాండ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 2:

ఆడుకోట్ల అంధ్రుల ఆత్మాభిమానం అంటూ ప్రసంగాలు చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు తనపై దాఖలు చేసిన రిట్‌పిటీషన్లను హైకోర్టు అనుమతించినందున అంధ్రుల ఆత్మాభిమానాన్ని పరిరక్షించడానికి నైతిక బాధ్యత స్వీకరించి తన పదవికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు రాజీనామా చేయాలని సిసిని (బ) కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ డిమాండ్ చేశారు.

సోమవారం ఆయన పత్రికాపరిషదు సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి అధికార దుర్వినియోగం అవినీతి ఆరోపణలకు సంబంధించిన తాను హైకోర్టులో రిట్ పిటిషన్లను దాఖలు చేసానని వాటిని హైకోర్టు అనుమతించి నందున ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు రాజీనామా చేయటం న్యాయ వ్యవస్థ పట్ల గౌరవం వ్యక్తం చేయడం అవుతుందని అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీఎన్టీరామారావుకు వ్యతిరేకంగా దాఖలు చేసిన నాలుగు రిట్‌పిటీషన్లలో రెండింటిని హైకోర్టు అనుమతించిందని వీటిని అనుమతించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని శ్రీ ద్రోణంరాజు అన్నారు.

హైకోర్టు ఈ రిట్‌పిటీషన్లను అనుమతించడం ముఖ్యమంత్రికి తెలిసే ఉంటుందని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి తనపై ఏ విధమైన తీర్పు ఇచ్చినా అది ఆడుకోట్ల ప్రజలపై తీర్పు ఇచ్చినట్లే అని న్యాయవ్యవస్థను విమర్శించడం ఈ రోజు పత్రికలలో వెలువడిందని ఈ విమర్శ న్యాయ వ్యవస్థకు హెచ్చరిక అని శ్రీద్రోణంరాజు అంటూ ఈవిషయాన్ని తన న్యాయవాది ద్వారా హైకోర్టు దృష్టికి తీసుకు వస్తానని అన్నారు.

హైకోర్టు తిరస్కరించిన రెండురిట్ పిటిషన్లను అనుమతించవలసిందిగా సుప్రీం కోర్టులో స్పెషల్‌లీవ్ పిటిషన్లను దాఖలు చేయనున్నట్లు శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ తెలిపారు.

జంటనగరాలలో వస్త్ర దుకాణాలు బంద్

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 2:

రాష్ట్రప్రభుత్వం విధించిన ప్రవేశపన్నుకు నిరసనగా జంటనగరాల వస్త్ర వ్యాపారుల సంఘం పిలుపుమేరకు సోమవారం జంటనగరాలలో అన్ని వస్త్ర దుకాణాలను మూసివేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా వస్త్ర వ్యాపారులు విజయవాడలో నిర్వహిస్తున్న రాస్తారోకో, రైల్ రోకో ఆందోళన కార్యక్రమంలో పాల్గొనడానికి జంటనగరాలనుంచి వందలాదిమంది వస్త్ర వ్యాపారులు విజయవాడ బయలుదేరి వెళ్ళారు.

గంగాధరానికి ద్వారాలు బంద్

(1 వ పేజీ తరువాయి)

ఆయన చెప్పారు. శ్రీ గంగాధరంను పార్టీలో తిరిగి చేర్చుకోవలసిందిగా రెవెన్యూమంత్రి శ్రీ శ్రీనివాసులురెడ్డి మిమ్మల్ని కోరారా అని అడగ్గా" అది. మీరెందుకు ఇలాంటి విషయాలన్నిటికి నేమ సమాధానం ఇవ్వను అని శ్రీ రామారావు నిష్కర్షగా చెప్పారు.

మాజీ కాంగ్రెస్ వాదులకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని తిరస్కరించిన మీడు శ్రీ సక్కుత్తి రామయ్యకు పార్టీ సభ్యత్వం ఎలా ఇచ్చారని అడగ్గా ఆయన గతంలో ఏ పార్టీకి చెందిన వారు కాదనీ జిల్లా పరిషత్ అధ్యక్షుడిగా ఆయన ఇండిపెండెంటుగానే ఉన్నారని శ్రీ రామారావు చెప్పారు.

గుంటూరు జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్ష స్థానానికి ఎన్నికలు జరగనున్న దృష్ట్యా శ్రీ రామయ్యకు పార్టీ సభ్యత్వం ఇచ్చారా అని ప్రశ్నించగా పార్టీ బలంతో వ్యక్తి గెలవాలిగానీ, ఒక వ్యక్తి బలంతో పార్టీ నిలబడాలన్నది తమ ఉద్దేశ్యం గాదని ఆయన చెప్పారు.

శ్రీగంగాధరంతో బాటు మరో 24 మందిని పార్టీలో చేర్చుకోకూడదని ఎన్నికల సంఘం నిర్ణయించినట్లు ఆయన చెప్పి వారి పేర్లను పత్రికలకు విడుదల చేశారు.

7న సోషలిస్టు ఫోరం చర్చాగోష్ఠి

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 2:

రాష్ట్ర కాంగ్రెస్ సోషలిస్టు ఫోరం ఈనెల 7వ తేదీన నగరంలో ప్రణాళిక, ఆర్థికవృద్ధి ప్రస్తుత ఆర్థిక పరిస్థితి అనే అంశంపై ఒక చర్చాగోష్ఠిని ఏర్పాటు చేస్తున్నదని ఈ చర్చాగోష్ఠికి ప్రొఫెసరు భార్గవ, శ్రీ గి.వి.ఆర్. విఠల్, ప్రొఫెసర్ యాదవరెడ్డి, కె. రమణారెడ్డి (మాజీ కేంద్రమంత్రి) తదితర మేధావులు పాల్గొంటారని, 8వ తేదీన రాష్ట్ర సోషలిస్టు ఫోరం సదస్సు నగరంలో ప్రకాశం హాలులో నిర్వహిస్తున్నట్లు సోషలిస్టు ఫోరం సన్నాహక కమిటీ సభ్యుడు శ్రీ వి. సర్వారెడ్డి తెలిపారు.

మద్రాసు, నవంబరు 2:

తమిళనాడు గవర్నర్ శ్రీ ఎస్. ఎల్. ఖురానా నేటి ఉదయం ప్రమాదవశాత్తు కింద పడటంలో గాయపడ్డారు.

ఆయన ఎడమభుజం ఎముక విరిగి వుండవచ్చని వైద్యులు అనుమానిస్తున్నారు.

రాజకీయాలు వేరు బంధుత్వాలు వేరు

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 2:

రాజకీయాలలో బంధుత్వాలను ఎందుకు ముడిపెట్టారని కాంగ్రెస్ శాసన సభ్యుడు శ్రీ జె.వి. దివాకర రెడ్డి న్యాయశాఖామంత్రిని నిగ్గదీసి ప్రశ్నించారు.

రెవెన్యూ మంత్రి శ్రీ శ్రీనివాసులు రెడ్డికి తన తమ్ముడు శ్రీ ప్రభాకర రెడ్డి రెండవ అల్లుడనీ, రెవెన్యూ మంత్రి అందదండలతోనే తాము ఇటీవల హిందూపూర్‌లో ముఖ్యమంత్రిని విమర్శించగలిగామని న్యాయశాఖామంత్రి శ్రీ హెచ్.వి. నర్సింగౌడ చేసిన ప్రకటన పట్ల అనంతపురం జిల్లా శాసన సభ్యుడు శ్రీ దివాకరరెడ్డితీవ్ర అభ్యంతరం తెలిపారు.

శ్రీ శ్రీనివాసులురెడ్డిఅందదండలతోనే గానీ, బయాదర్శాలతో గానీ రాజకీయాలలో బ్రతికే బర్త తమ కుటుంబానికి లేదనీ, తన కుటుంబానికి సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉన్నదని శ్రీ దివాకర రెడ్డి అదివారం పత్రికా ప్రతినిధుల సమావేశంలో స్పష్టం చేశారు.

"స్వతహాగా యోగ్యతలేని శ్రీ నర్సింగౌడ ముఖ్యమంత్రి కాళ్లు పట్టుకొని పైకి రావడానికి మాకుటుంబ బంధుత్వాలను ఎందుకు ఉపయోగించుకోవాలని శ్రీరెడ్డి ప్రశ్నించారు.

శ్రీ నర్సింగౌడ ఆత్మాభిమానం, ఆత్మగౌరవం లేకుండా ఉన్నారనీ, ముఖ్యమంత్రి కాళ్లు పట్టుకొని పైకి రావడానికి మాకుటుంబ బంధుత్వాలను ఎందుకు ఉపయోగించుకోవాలని శ్రీరెడ్డి ప్రశ్నించారు.

శ్రీ నర్సింగౌడ ఆత్మాభిమానం, ఆత్మగౌరవం లేకుండా ఉన్నారనీ, ముఖ్యమంత్రి శ్రీ శ్రీనివాసులురెడ్డి గూడా ఆత్మగౌరవం వదిలిపెట్టి బ్రతుకుతున్నారని శ్రీ దివాకర్‌రెడ్డి విమర్శించారు.

1983లోను, 1985లోను శ్రీ నర్సింగౌడకు కాంగ్రెస్ టిక్కెట్టు రానందున, ఎన్. టి. ఆర్. కాళ్ళు పట్టుకొని ఆయన పేరుతో [illegible] పదవికి ఎన్నికయ్యారని అటువంటి వ్యక్తి తమ కుటుంబాన్ని గూర్చి మాట్లాడతారా అని శ్రీ రెడ్డి ప్రశ్నించారు.

తన తండ్రి శ్రీ నాగిరెడ్డి రెండు సార్లు పార్లమెంటు సభ్యుడుగా ఒకసారి శాసనమండలి సభ్యుడుగా, ఉన్నారనీ, ఆయన అనంతపురంజిల్లా వరిసర్ మొదటి అధ్యక్షుడనీ, తమకుటుంబానికి సుదీర్ఘ రాజకీయ చరిత్రఉండగా, అయిదేళ్ళ క్రితం బంధుత్వం కలిసిన శ్రీ శ్రీనివాసులురెడ్డి పేరు చెప్పుకొని రాజకీయాలలో బ్రతికే అవసరం తమ కుటుంబానికి లేదని ఆయన స్పష్టం చేశారు.

ఎవడబ్బసొమ్ము ?

సహకార సంఘాల ఎన్నికలు పార్టీ ప్రాతిపదికపై జరక్కపోయినా అవి ఎలా జరిగాయో జగద్విదితమని శ్రీ రెడ్డి అన్నారు. అధికార పార్టీకి వ్యతిరేకంగా ఓటుచేసిన సహకార సంఘాల ద్వారా రుణాలు ఇవ్వడంలేదని శ్రీ దివాకర్‌రెడ్డి ఆరోపించారు.

తాడిపత్రి నియోజకవర్గంలోని చల్లా వారిపల్లి సహకార సంఘంలో 40 శాతం బకాయిలు ఉన్నప్పటికీ,అక్కడ రుణాలు ఇస్తున్నారనీ, చెర్లోపల్లి సహకార సంఘంలో 14శాతమే బకాయిలు ఉన్నప్పటికీ అక్కడ రుణాలు ఇవ్వడంలేదని శ్రీ రెడ్డి తెలిపారు. ఈవిషయాన్నిజిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఆయన నిస్సహాయతను వ్యక్తం చేశారన్నారు.

"నాబార్డు" ఇచ్చిన నిధులనే సహకార బాంకుల ద్వారా తిరిగిపంపిణీ చేస్తున్నారనిఅయన చెబుతూ, ఎవడబ్బ సొమ్మని కొన్ని సహకార సంఘాల సభ్యులకు రుణాలు ఇవ్వడంలేదని అడిగారు.

కులీకుతుబ్‌షా పేరిట పాతబస్తీ స్టేడియం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 2:

హైదరాబాద్ పాతనగంలో 75లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన మినీ స్టేడియంకు కులీకుతుబ్‌షా స్టేడియంగా నామకరణం చేస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ప్రకటించారు.

హైదరాబాద్ నగర స్థాపకుడైన కులీకుతుబ్‌షా హిందూ ముస్లిం సఖ్యతకు పాటుపడ్డారని స్టేడియంకు ఆదివారం సాయంత్రం ప్రారంభోత్సవం చేస్తూ ఆయన అన్నారు.

పాతనగరం సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని, ఇరుకుగాఉన్న అనేక రోడ్లు వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టిందని ఆయన చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం పేదప్రజల సంక్షేమానికి అంకితమయి పనిచేస్తున్నదని తెలిపారు. ప్రతి ఒక్కరికి తిండి, బట్ట, ఇల్లు వంటి సౌకర్యాలు కల్పించి తీరాలని దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 40సంవత్సరాలైనా పేదరికం ఉండటం శోచనీయమని చెప్పారు.

పురపాలక శాఖ మంత్రి శ్రీ వి. వి. మోహనరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రెండు సంవత్సరాల కింద ఈ స్టేడియంకు శంకుస్థాపనజరిపారని రికార్డు టైంలో పూర్తయిందని తెలిపారు. కులీకుతుబ్‌షా అభివృద్ధి సంస్థ పాతనగరంకోసం ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టిందని ముఖ్యమంత్రి అధ్యక్షతన ఇప్పటి వరకు 15 కోట్ల 50 లక్షల రూపాయలు ఖర్చు చేసిందని వివరించారు.

ఉర్దూమీడియం రెసిడెన్షియల్ పాఠశాలను, స్విమ్మింగ్ హాల్‌ను కూడా నెలకొల్పుతున్నట్లు ఆయన చెప్పారు. నగరమేయర్ శ్రీ ఎం. కె. మోచిన్ మాట్లాడుతూ జంటనగరాల అభివృద్ధిని సమస్యల పరిష్కారాన్ని ప్రభుత్వం విస్మర్యం చేయరాదని చెప్పాడు.

నామ కరణం గందర గోళం

ఈ స్టేడియంకు కులీకుతుబ్‌షా పేరు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించగా మజ్లిస్ పార్టీ వారు అభ్యంతరం తెలుపడంతో సభలో కొద్ది సేపు గందరగోళం ఏర్పడింది.

తమ పార్టీ స్థాపకుడైన బహదూర్ యార్ జంగ్ పేరును పెట్టాలని మజ్లిస్ కౌన్సిలర్లుచేసిన తీర్మానాన్ని మేయర్ మోచిన్, ముఖ్యమంత్రికి అందించగా హైదరాబాద్ నగర స్థాపకుడైన కులీకుతుబ్‌షా పేరునే పెడతామని ఆయన ప్రకటించారు. దీనికి మజ్లిస్ కౌన్సిలర్లు, సుద్దగుడాల్లు అభ్యంతరం తెలుపుతూ వినాదాలు చేయడంతో వారికి పోటీగా తెలుగుదేశం సుద్దగుడాలు వినాదాలు చేశారు. అయితే పోలీసు అధికారులు, ఇతర ప్రముఖులు పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు కృషిచేశారు. సభ ముగిసిన తర్వాత మజ్లిస్ పార్టీ కార్యకర్తలు ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా వినాదాలు చేస్తూ స్టేడియంబయట కొద్ది సేపు ఊరేగింపు జరిపారు.

టి.వి.లో కొత్త హిందీ సీరియల్ శక్తి

న్యూఢిల్లీ, నవంబరు 2: నవంబరు 28నుండి దూరదర్శన్‌లో రాత్రి 9 గంటలకు "శక్తి" హిందీ సీరియల్ ప్రసారమవుతుంది.

ప్రఖ్యాత తమిళదర్శకుడు జయకాంతన్ వ్రాసిన 13కథానికలను దర్శకుడు ఎస్. కృష్ణస్వామి టి.వి. కథాచిత్రాలుగా మలిచారు.

దాక్యుమెంటరీ చిత్రాలుతీసి శ్రీకృష్ణస్వామి ఇదివరకే నాలుగు జాతీయ అవార్డులు అందుకున్నారు. సింధు నాగరికత నుండి ఇందిరాగాంధీ వరకు అనే చారిత్రకచిత్రం అయినకెంకోకీర్తితెచ్చింది.

శక్తి సీరియల్‌లోని పలుకథాంశాలలో గిరీష్‌కర్నాడ్, లక్ష్మీ, నసీరుద్దీన్, మూన్‌మూన్‌సేన్, రావురావు, పురాణం విశ్వనాథన్, ప్రభాంతి, సుష్మాఆహుజా మదుకర్, చిత్రశర్మ, కపిల్‌దేవ్, పుష్పవర్మ ప్రభృతులు కనిపిస్తారు.

రాయిపడి కూలీ మృతి

తిరుపతి నవంబరు 2: ఇక్కడ రోడ్డువెడల్పు చేసేపనిలో ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన 21 సంవత్సరాల కూలీపై ఒకరాయి పడటంతో తీవ్రంగా గాయపడి ఎస్.వి.ఆర్.ఆర్.-ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించాడు.

రెండవ టి.టి.డి. సత్రంరోడ్డును వెడల్పు చేయడానికిగాను స్వాధీనపరచుకున్న ఒక ప్రయివేట్ భవనాన్ని చదిపోయిన వేణు, మరో 6గురు కూలీలు పడగొడ తుండగా ఈ సంఘటన జరిగింది.

చనిపోయిన కూలీకుటుంబానికి రూ. 5వేలఎక్స్‌గ్రేషియాగా ప్రకటించారు.

తలనొప్పి జలుబు
జ్వరము పంటినొప్పి
ఒళ్లునొప్పులకు
పేన్‌జాన్ ®
PANJON
TAKE PANJON FOR QUICK RELIEF

నవంబర్ 5 విడుదల
అత్తగారు జిందాబాద్
భగతీపిక్చర్స్
ఆనందతరంగ సంగీతం
కథ-మాటలు-పాటలు-సంగీతం భానుమతి రామకృష్ణ
నృత్యం భగతి
పి.పంచుశేఖరరెడ్డి

సంధ్య 35ఎంఎం 11-15 2.15 6-00 9-00
మంజు ఏ/సి (సికింద్రాబాద్) (10-30 AM ఉ. ఆటలు)
వెంకటాద్రి (దిల్‌సుఖ్‌నగర్) 11-45 3-00 6-45 9-45
అమరావతి (లకిడికాపూల్) 11-00 2.00 6-00 9-00
శేష్‌మహల్ (అమీర్‌పేట) 12-00 3-00 6-45 9-45
సరంగ్ (ఆందాగ్) 11-45 3-00 6-45 9-45
రామచంద్రా (పల్కాజిగిరి) 11-00 2-00 6-00 9-00
సీతారామ (వరంగల్) (ఉ. ఆటలు)
సునీల్ (వరంగల్)
విజయా (హనుమకొండ)
– రిలీజ్ శ్రీ రాజ్యలక్ష్మి పిక్చర్స్

యువర్ అటెన్షన్ ప్లీజ్!!
మద్రాసు సినీనగరంలో అపూర్వ హీరోసమ్మేళనం!!
నవ చలన చిత్ర వారపత్రిక
సినిమా రంజని
రాబోయే సంచికలో ముచ్చటగొలిపే, మనోజ్ఞమైన ముఖ చిత్రంలో చూడండి!!
★ మాధవి కళ్ళు అందానికి నకళ్ళు అంటారు! ఎందువల్ల?
★ రొట్టి ముక్క కోసం క్యూలో నిలుచున్న శృంగార తార ఎవరో తెలుసా?
★ కృష్ణంరాజు, గౌతమి జాగింగ్ ఎందుకు చేస్తున్నారు? ఏమిటా కథ?
★ ఎన్. టి. ఆర్., కృష్ణ ఇద్దరూ మాస్ హీరోలే!! ఈ మాట చెప్పిన మహారథుడి గురించి ప్రత్యేక వ్యాసం!
★ విశాఖ తీరంలో రస "రమ్య" కేళి రహస్యం!!
★ సలింగ సంపర్కంపై విడియో చిత్రం! విడియో రంజని శీర్షికలో చదవండి!!
ప్రతి పేజీ ఒక ప్రత్యేకం!!
సినిమా రంజని * ఆంధ్రపత్రిక సంస్థ నుంచి
మరో అణిముత్యం!!
24 పేజీలు * వెల – రెండు రూపాయిలు
మీ కాపీని ముందుగానే రిజర్వు చేసుకోండి!!